ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం, 16 జూన్ 2024 సంపుటి: 17 సంచిక: 43 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:48 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

వందేభారత్‌లో ఇక బెర్తులు

త్వరలోనే అందుబాటులోకి తెస్తాం
కేంద్రమంత్రి వైష్ణవీ అశ్విన్ వెల్లడి

న్యూఢిల్లీ,జూన్15: ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే వందేభారత్ ఏసీ చైర్‌కార్ రైళ్లు అందుబాటులోకి రాగా.. తాజాగా వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లను మిగతా 2లో..

సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదు

ఎన్డీఏ సర్కార్ ఏ క్షణంలోనైనా కూలిపోవచ్చు
కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గే జోస్యం

న్యూఢిల్లీ,జూన్15: ప్రధాని మోదీ సారథ్యంలో సంకీర్ణ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గే జోస్యం చెప్పారు మిగతా 2లో..

చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

తెలంగాణలో నిరంతర విద్యుత్‌కోసం కృషి

ఈఆర్‌సి నిబంధనలు కాదని కమిషన్ వేయడం చట్టవిరుద్ధం

మా ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటకట్టే ప్రయత్నాలు సరికాదు

కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన పనిలేదు

వీలైతే మీరు రాజీనామా చేసి వెళ్లిపోండి

జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ

విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు.

హైదరాబాద్,జూన్15: 'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొందిమందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం మిగతా స్టేట్ రౌండప్ లో

మాకేం సంబంధం లేదు

అంతా సిఎం కేసీఆర్ చెప్పినట్టే చేశాం..

మేడిగడ్డ వద్ద బ్యారేజ్‌ను కేసీఆరే సూచించారు

తమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్‌ను సూచించాం

జస్టిస్ ఘోష్ ముందు రిటైర్డ్ ఇంజనీర్ల వాదన

రిటైర్డ్ ఇంజనీర్లతో జస్టిస్ పినాకి చంద్రఘోష్ సమావేశం

పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజినీర్ల నివేదిక

కాళేశ్వరంపై విచారణ వేగవంతం చేసిన కమిషన్

పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనన్న ఘోష్

హైదరాబాద్,జూన్15: కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నాటి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కర్త, కర్మ, క్రియ అని రిటైర్డ్ ఇంజనీర్లు తెలిపారు. మేడిగడ్డ వద్ద బ్యారేజ్‌ను కేసీఆర్ సూచించారని.. తమ్మిడిహట్టి వద్ద ప్రపోజ్ చేసినా దాన్ని పక్కకు పడేశారని ఇంజనీర్లు వాపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 2015లో వేసిన అనంతరాములు కమిటీలోని రిటైర్డ్ ఇంజనీర్లతో జస్టిస్ పినాకి చంద్రఘోష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఇంజనీర్లు కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి కీలకమైన సమాచారాన్ని అందించారు. అనంతరాములు కమిటీ రిపోర్టును మిగతా 12లో..

విద్యార్థుల జీవితంతో చెలగాటమా?

అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం భరోసా
అనుమానాలు లేకుండా కౌన్సెలింగ్ లో పాల్గొనాలి
నీట్ అవకతవకలపై కేంద్ర విద్యాశాఖమంత్రి విమర్శలు

న్యూఢిల్లీ,జూన్15(: వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ 2024 ఎంట్రన్స్ టెస్ట్ రిజల్ట్స్ పై లీకేజీ ఆరోపణలు, అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పరీక్ష రాసి.. అర్హత సాధించిన విద్యార్థులు కౌన్సెలింగ్ లో పాల్గొనాలో లేదోనన్న అయోమయంలో పడ్డారు. నీట్ కౌన్సెలింగ్ ను ఆపివేయాలని దాఖలైన పిటిషన్ పై ఇటీవలే సుప్రీంకోర్టు స్టే విధించింది. తాజాగా నీట్ 2024పై వస్తున్న ఆరోపణలపై మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. నీట్ 2024పై వస్తున్న ఆరోపణలన్నింటినీ ఆయన కొట్టిపారేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. అభ్యర్థులకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులు ఎలాంటి అనుమానాలు లేకుండా కౌన్సెలింగ్ లో పాల్గొనాలని కోరారు. నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం మిగతా 12లో..

నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు
రాష్ట్ర వ్యాప్తంగా బృందాలు నిరంతరం ఆహార తనిఖీ
మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా ఆహార పదార్థాల టెస్టులు
తయారుదారులు లైసెన్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి
ఫుడ్ సేఫ్టీలో తెలంగాణ ఆదర్శంగా నిలవాలి
వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
ఫుడ్ సేఫ్టీపై ఉన్నత స్థాయి సమీక్ష

హైదరాబాద్,జూన్15: ఫుడ్ సేఫ్టీపై ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ పై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా సుమారు 180 నుంచి 200 ఫుడ్ శాంపిల్స్ లను టెస్టులు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్స్, ప్రైవేటు బోర్డింగ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లు, బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తయారుదారులు లైసెన్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. మిగతా 2లో..

పోలీస్ అకాడమిలో అరుదైన దృశ్యం

ఐఎఎస్‌గా వచ్చిన కూతురికి తండ్రి సెల్యూట్

హైదరాబాద్,జూన్15: ఐఏఎస్ అధికారిణిగా పోలీస్ అకాడమికి వచ్చిన కుమార్తెకు ఆ పోలీస్ అకాడమిలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఐపీఎస్ తండ్రి సెల్యూట్ చేశాడు. హైదరాబాద్ చిల్కూరు ఏరియాలో గల 'రాజ్‌బహదూర్ వేంకట రంగారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమిలో శనివారం మధ్యాహ్నం ఈ అత్యంత అరుదైన ఘటన జరిగింది. శనివారం ఏడుగురు ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసం అకాడమికి వచ్చారు. వారికి పోలీస్ అకాడమి డైరెక్టర్ అభిలాష బిష్ట్‌కు బదులుగా.. జాయింట్ డైరెక్టర్ డీ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వేంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం అకాడమి మరో మిగతా 2లో..

531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ

హైదరాబాద్,జూన్15: వైద్య ఆరోగ్య శాఖలో వివిధ పోస్టుల భర్తీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే వీటితో పాటుగా193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనుంది ప్రభుత్వం. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

మిగతా 2లో..

తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

హైదరాబాద్,జూన్15: తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా

మిగతా 2లో..

ప్రజలకు కర్నాటక కాంగ్రెస్ షాక్

పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచిన ప్రభుత్వం
లీటర్ పెట్రోల్‌పై 3కు పైగా పెరుగుదల..వెంటనే అమల్లోకి ఆదేశాలు

బెంగళూరు,జూన్15: వాహనదారులకు కర్నాటకలో కాంగ్రెస్ సర్కారు షాకిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచినట్టు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు శనివారం మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాహనదారులకు గట్టి మిగతా 12లో..

ఘనంగా బోనాల జాతర నిర్వహణ

ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రులు

హైదరాబాద్,జూన్15: వచ్చే నెల జూలైలో జరగబోయే బోనాల జాతరను ఘనంగా జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. జూబ్లీహిల్స్ ఎంసీహెచ్ఆర్ డిలో బోనాల పండుగ ఏర్పాట్లపై రివ్యూ మీటింగ్ జరిగింది. ఆషాఢ మాసం బోనాలు పండుగ ఘనంగా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలతో మీటింగ్ జరిగింది. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఆషాఢ మాసం బోనాల జాతర ను విజయవంతం చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలు , శాంతి భద్రతలు ,దేవాలయాల వద్ద భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లు తదితర అంశాల పై సమీక్షా సమావేశంలో చర్చించారు.

ప్రతీకార రాజకీయాలకు మేమెప్పుడూ దూరమే

అలాంటి అలవాటు కేవలం బిజెపికి మాత్రమే ఉంది
ఎడ్యూరప్పపై పోక్సో కేసులో సిఎం సిద్ధరామయ్య స్పష్టీకరణ
పోక్సో కేసులో సిఐడి ఎదుట 17న హాజరు
మాజీ సిఎం యెడ్యూరప్ప వెల్లడి

బెంగళూరు,జూన్15 : తాను కాని, తన ప్రభుత్వం కాని ప్రతీకార రాజకీయాలకు పాల్పడలేదని, భవిష్యత్తులో కూడా పాల్పడబోమని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. అటువంటి రాజకీయాలు చేసేది బిజెపి మాత్రమేనని ఆయన ఆరోపించారు.పోక్సో కేసులో మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్పపై అరెస్టు వారెంట్ జారీకావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు

18న వారణాసిలో మోడీ పర్యటన

కిసాన్ సమ్మాన్ నిధులు అదేరోజు విడుదల
కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడి

న్యూఢిల్లీ,జూన్15: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 18న వారణాసిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద మిగతా 12లో..

విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

పూలు, పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం

సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటుపైనా ఆరా

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,జూన్15: విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలని, పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం రాబట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ,ఇతరశాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించాలో, ఆ లక్ష్యాలు నేరవేర్చేవిధంగా ఉపయోగంలోకి తీసుకువ్చి, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తిక్షేత్రాలలో విత్తనోత్పత్తి, ప్రభుత్వ నర్సరీలలో పూలు,పండ్ల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలను, మొక్కలను సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెటింగ్, గిడ్డంగుల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షిస్తూ, గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పె అవకాశాలపై సంస్థల వారిగా ప్రగతిని మిగతా 2లో..

ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

ఒక భద్రతా సిబ్బంది సహా 8మంది నక్సల్స్ హతం

రాయపూర్,జూన్15: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్‌లో మరోమారు ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో 8 మంది నక్సలైట్లు, ఒక భద్రతా సిబ్బంది మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. అబుజ్‌మాడ్ అడవుల్లో ఇవాళ ఉదయం ఎన్‌కౌంటర్ మొదలైంది. నారాయణపుర్, కంకేర్, దంతేవాడ, కొండగావ్ జిల్లాలకు చెందిన భద్రతా దళాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సమయంలో ఎదురుకాల్పులు జరిగినట్లు రాయ్‌పూర్ సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఇంకా అక్కడ ÷రిరగ్ నడుస్తున్నట్లు చెప్పారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, 53 బెటాలియన్ ఐటీబీపీకి చెందిన దళాలు జూన్ 12వ తేదీన కూంబింగ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. ఎన్‌కౌంటర్‌కు చెందిన మరిన్ని వివరాలు అందాల్సి ఉన్నది.

సంపాదకీయం

బెడిసి కొట్టిన కాంగ్రెస్ ముక్త భారత్ !

కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ చేసిన ప్రకటన..బూమరాంగ్ అయ్యింది. తొలుత ఈ నినాదంతో కొందరు ఆనందించారు. నిజమే ...వారసత్వ రాజకీయం ఎందుకులే అని ప్రజలు అనుకున్నారు. కానీ మోడీ పిలుపునకు అనుగుణంగా పాలన చేయలేకపోయారు.ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ..ముందుకు సాగివుంటే కాంగ్రెస్ ముక్త భారత పనిచేసివుండేది. కానీ మోడీ కేవలం కాంగ్రెస్‌ను బూచిగా చూపి, సమస్యల పరిష్కారం లో పూర్తిగా విఫలం అయ్యారు. అంతేగాకుండా గతంకన్నా దుర్లభంగా జనం బతుకులు మార్చారు. గతరెండు పర్యాయాలు గెలిచేసరికి ఇక తనకు తిరుగులేదని భావించారు. ఆర్ఎస్ఎస్‌ను కూడా దూరం పెట్టారు. పార్టీలో సీనియర్లను ముందే తొక్కిపెట్టారు. రాహులన్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. కేసులు పెట్టించి నానా ఇక్కట్లకు గురి చేశారు. విపక్ష సిఎంలను అరెస్ట్ చేయించారు. విపక్ష పార్టీల నేతలనే టార్గెట్ చేసి ఇడి, ఐటి కేసులతో వేధించారు. వెరసి మొన్నటి ఎన్నికల్లో మోడీ ఓ రకంగా చెప్పాలంటే ఓటమి పాలయ్యారు. ఇప్పుడు బలపరుస్తున్న ఎన్‌డిఎ నేతలు ప్లేట్ ఫిరాయిస్తే కచ్చింతంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. వారణాసిలో మా చెల్లి ప్రియాంకను నిలిపివుంటే..మోడీ ఓడిపోయేవారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు అక్షరాల నిజం. అక్కడ ప్రియాంక నిలిచివుంటే పరిస్థితి మరోలా ఉండేది. రాహుల్ ఎక్కడా విజయం సాధించలేరని సాక్షాత్తు మోడీయే ప్రచారం చేసినప్పటికీ రాహుల్ గాంధీయే ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఇప్పుడు మోడీకి దీటుగా నిలబడ్డారు. గత పదేళ్ల కాలంలో ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన ఎన్‌డిఎ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల గొంతు వినిపించకుండా, చర్చకు అవకాశం ఇవ్వకుండా కర్రపెత్తనంతో వ్యవహరించి బుల్‌డోజ్‌లా దూసుకుపోయింది. ఈ నేపథ్యంలో గత లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకపక్షంగా పాస్ చేయించుకున్నారు. ఎన్‌డిఎ మందబలంతో ఆమోదం పొందగలిగాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు భయంతో మద్దతు ఇచ్చాయి. ఇదంతా విపక్షాల గొంతు వినిపించకుండా చేసినవే నన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అలాంటి దూకుడు పని చేయదని మోడీ గుర్తించాలి. తన వైఫల్యాలే కాంగ్రెస్‌కు ఊపరి పోశాయని గుర్తించాలి. అవతలి పక్షం ఇప్పుడు బలంగా ఉంది. ఎన్‌డిఎ పసక్షాల ఎంపి లంతా తలచుకుంటే మోడీ ఖేల్ ఖతమని గుర్తించాలి. పార్లమెంట్ అంటేనే ప్రజల సమస్యలపై చర్చించడం అన్న విధానానికి తూట్లు పొడిచారు. వాజ్‌పేయ్, అద్వానీల హయాంలో పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చలు సాగేవి. బిల్లులపై చర్చించేవారు. ఎందుకు బిల్లుల అవసరముందో చెప్పే వారు. కానీ మోడీ పదేళ్ల ప ఆలనలో ఒక్క బిల్లుపైనా చర్చించలేదు. వచ్చేనెల పార్లమెంట్ సమావేశాల్లో ఇక మోడీ ద్వయం హుందాగా వ్యవహరించి, విపక్షాలకు చర్చ చేసే అవకాశం ఇవ్వాలి. తమ పాతపద్ధతులను, వాసనలు వదులుకుని పార్లమెంట్‌కు రావాల్సి ఉంటుంది. సభలో ఏకాభిప్రాయంతో ఆచితూచి ముందుకెళ్లక తప్పదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలు, రైతుల సమస్యలు సవాలుగా ఉంటున్నాయి. వీటిని పరిష్కరించవలసి ఉంటుంది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలను పీడిస్తున్న వ్యవసాయ సంక్షోభం కేంద్రం పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. వ్యవసాయ రంగంలో అనుభవం సంపాదించిన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధిశాఖల మంత్రిగా కేంద్రం నియమించి మంచి పనిచేశారు చౌహాన్ మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించగలిగారు. కేంద్రం కీలకమైన శాఖలను తన పాత మంత్రులకే అప్పగించి సంకీర్ణంలో భాగస్వాములైన మిత్ర పక్షాలకు మొక్కుబడి శాఖలిచ్చి బుజ్జగించింది. మిత్ర పక్షాలు కూడా దీనికి కట్టుబడక తప్పడం లేదు.

ప్రాధాన్యమైన శాఖల కోసం మిత్రపక్షాలు డిమాండ్ చేసే అర్హత ఉన్నప్పటికీ, తమ మీద ఉన్న ఒత్తిళ్ల కారణంగా ఈ పార్టీలన్నీ కేంద్రసాయం కోసం ఆధారపడక తప్పడం లేదు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రను ఆర్థిక అవసరాలు తీవ్రంగా ఉన్న దశలో స్వీకరిస్తున్నారు. రాజధాని నిర్మాణానికి, పథకాల అమలుకు కేంద్రం ఆర్థిక చేయూత తప్పనిసరి ఇక బీహార్ సిఎం నితీశ్ కుమార్ పరిస్థితి కూడా ఇంతే. బీహార్ రాష్ట్రం కూడా అనేక పథకాలకు ఆర్థిక సాయం కోసం కేంద్రం వైపు చూస్తోంది. మోడీ కూడా ఈ అవకాశాలను కాదనలేరు. కొత్త ప్రభుత్వం మనుగడ సాగించడానికి ఎప్పటి కప్పుడు ఏకాభిప్రాయ సాధనే అత్యవసరమవుతుంది. నోట్ల రద్దు, వ్యవసాయ బిల్లుల అమలు కోసం అప్పుడు పార్లమెంట్‌లో అంతగా చర్చ సాగలేదు. యూనిఫారం సివిల్ కోడ్, లేదా వన్ నేషన్, వన్ ఎలక్షన్ వంటి వివాదాస్పద అంశాలు సులభంగా చర్చకు రాలేదు. ఇప్పుడు విపక్షాల బలం గట్టిగానే ఉంది. ప్రధాని మోడీ పార్లమెంట్‌లో ఏ బిల్లుపైనా ఆమోదం సాధించాలంటే చర్చించి ఏకాభిప్రాయం సాధించడం కానీ లేదా స్థాయీ సంఘానికి పరిశీలనకు పంపించడం కానీ చేయక తప్పదు. అలాగే ఎన్‌డిఎ పక్షాలను కాదని అడుగు వేసే పరిస్థితి లేదు. అందువల్ల ఆచితూచి అడుగేయాలి. అలాగే ఇప్పుడంతా రాజీ రాజకీయాలు నడుస్తు న్నాయి. నేతలు తమ రాజకీయ వ్యూహాలకు పదను పెడుతున్నారు. ఒకప్పుడు ప్రతిపక్ష రాజకీయాలలో కీలక పాత్ర పోషించడంతో పాటు, ఎన్డీఏలో కూడా కీలక భాగస్వామిగా ఉండి, వాజపేయి ఏడేళ్లపాటు ప్రధానిగా ఉన్న సమయంలో ఎన్డీఏ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాజకీయంగా బలపడ్డార నే చెప్పాలి. జాతీయ స్థాయిలో బిజెపి చతికిలపడడంతో చంద్రబాబుకు కలసి పనిచేసే అవకాశం దక్కడం గమనార్హం. దీంతో మోదీ మళ్లీ ప్రధాని కావడంతో ఆయన ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో మళ్లీ అడుగు పెట్టారనే చెప్పాలి. నితీశ్ కుమార్, చంద్రబాబు, చిరాగ్ పాశ్వాన్, అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిందేలు బలంగా ఉన్నారు. ఈ కారణంగా మోదీ దేశహితం కోసం, ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. ఉమ్మడి నిర్ణయాలే అసవరం అవుతాయి. కలసి సాగాల్సిన సమయంలో పార్లమెంటులో ప్రజాస్వామ్యయుతంగా ఉండాల్సిందే. స్థానిక పరిస్థితులను బట్టి కాంగ్రెస్, బీజేపీతో సర్దుబాటు చేసుకోవడం ప్రాంతీయ పార్టీలకు కొత్త కాదు. అయితే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడ్డ టిడిపిని కాంగ్రెస్‌తో జతకట్టేందుకు గతంలో చంద్రబాబు వెనకాడ లేదు. అయితే ఇక్కడ బిజెపి కూడా తన రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ముందుకు కదలని పరిస్థితి స్రభుత్వానికి ఉంది. ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాల అవసరాల కోసం ఎవరితోనైనా జతకడతారు. అందువల్ల మోదీ జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

పోలీస్ అకాడమీలో అరుదైన దృశ్యం

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ డైరెక్టర్ సీ నర్మద ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులకు బ్రీఫ్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌లో ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు తమ ట్రెయినింగ్ అనుభవాలను పంచుకున్నారు. ఆ తర్వాత ట్రెయినీ ఐఏఎస్‌లు పోలీస్ అకాడమీ క్యాంపస్ అంతటా కలియ తిరిగారు. ఈ సందర్భంగా అకాడమీలోని అధికారులు.. పోలీస్ ట్రెయినింగ్‌కు సంబంధించిన పలు అంశాలను క్షుణ్ణంగా వివరించారు. అయితే పోలీస్ అకాడమీకి ప్రాక్టికల్ ట్రెయినింగ్ కోసం వచ్చిన ఏడుగురు 2023 బ్యాచ్ ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారుల్లో ఉమాభారతి ఒకరు. ఆ ఏడుగురు ఐఏఎస్ అధికారులకు సెల్యూట్ చేసి స్వాగతం పలికిన వారిలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ వేంకటేశ్వర్లు ఉన్నారు. ఆయన ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి ఉమా భారతికి కన్నతండ్రి. ఐఏఎస్ అధికారిణిగా వచ్చిన బిడ్డకు ఐపీఎస్ తండ్రి సెల్యూట్ చేసిన ఈ ఘటన అకాడమీలో ఓ ప్రత్యేకతగా నిలిచింది. ప్రస్తుతం ఉమాభారతి వికారాబాద్ జిల్లాలో ట్రెయినీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.

ప్రతీకార రాజకీయాలకు మేమెప్పుడూ దూరమే

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలకు పాల్పడుతోందంటూ బిజెపి, జెడియు చేస్తున్న ఆరోపణలను శుక్రవారం ఆయన ఖండించారు. మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ కుటుంబాన్ని టా÷-గ్గ÷ట్ చేసిన తర్వాత ఇప్పుడు ఎడియూరప్ప కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేసిందంటూ కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామి చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. శుక్రవారం నాడిక్కడ సిద్దరామయ్య విలేకరులతో మాట్లాడుతూ తమపై వారు(బిజెపి) కేసులు నమోదు చేసినపుడు అది టా÷-గ్గ÷ట్ చేయడం కాదా అని ప్రశ్నించారు. తనపైన, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌పైన, తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపైన కేసులు నమోదు చేయడాన్ని ఏమంటారని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని ఏమని అంటారని ముఖ్యమంత్రి బిజెపిని నిలదీశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను జైలుకు పంపించారు. దాన్ని విద్వేష రాజకీయాలు అంటారా? లేక ప్రేమ రాజకీయాలు అంటారా? కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడేది వాళు ్లు. మేమెప్పుడూ అలాంటి రాజకీయాలు చేయము. నేనైతే ఇప్పటి వరకు అలాంటివి చేయలేదు. నేను నిన్న, మొన్న రాజకీయాల్లోకి రాలేదు. అది(కక్షసాధింపు రాజకీయాలు) బిజెపి పని అని సిద్దరామయ్య ధ్వజమెత్తారు. కేంద్ర క్యాబినెట్‌లోకి దక్షిణాది రాష్ట్రాల నుంచి 8 మందిని చేర్చుకోవడం దక్షణాదిలో బిజెపిని విస్తరించే పథకంలో భాగమని భావిస్తున్నారా అన్న ప్రశ్నకు వారేం చేసినా దక్షిణ భారతదేశం బిజెపిని నమ్మదని, ఆర్ఎస్ఎస్ రాజకీయ ముసుగులో బిజెపికావడమే ఇందుకు కారణమని ఆయన చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో ఉత్తర భారతంలో కూడా బిజెపికి ఎదురుదెబ్బ తగిలిందని ఆయన చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్రలో ఆ పార్టీ అపజయాలను చవిచూసిందని సిద్దరామయ్య అన్నారు. బిజెపి అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పారని ఒక ఆర్ఎస్ఎస్ నాయకుడు అన్నారని ఆయన చెప్పారు. కక్షసాధింపు రాజకీయాలు బిజెపికి అలవాటైన విద్యేనని ఆయన విమర్శించారు.ఇడి, సిబిఐ, ఐటి పేరిట బెదిరింపులకు పాల్పడడం బిజెపి మొదటి నుంచి చేస్తోందని, ఇప్పుడు కూడా అదే పని చేస్తోందని, అందుకే ప్రజలు ఆ పార్టీకి ఈసారి మెజారిటీ ఇవ్వలేదని ముఖ్యమంత్రి చెప్పారు. నీట్ పరీక్ష వివాదాన్ని గురించి ప్రశ్నించగా కష్టపడి చదివిని విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. దానిపై దర్యాప్తు జరగాలని, మళ్లీ పరీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. పరీక్షలను ఎన్‌టిఎ సక్రమంగా నిర్వహించలేదని, గ్రేస్ మార్కులు ఇవ్వడం మంచి సంప్రదాయం కాదని, గ్రేస్ మార్కులతో విద్యార్థులను పాస్ చేయడం మంచి పద్ధతి కాదని ఆయన చెప్పారు. జిల్లా, తాలూకా పంచాయతీ ఎన్నికలను సాధ్యమైనంత త్వరలో నిర్వహిస్తామని ఒక ప్రశ్నకు జవాబుగా ఆయన తెలిపారు. తనపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి జూన్ 17న దర్యాప్తు కోసం సిఐడి ఎదుట హాజరవుతానని బిజెపి సీనియర్ నాయకుడు, కర్నాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్ప శనివారం తెలిపారు. శనివారం బెంగళూరు చేరుకున్న ఎడియూరప్ప విలేకరులతో మాట్లాడుతూ తనకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న వారికి ప్రజలు గుణపాఠం నేర్పుతారని అన్నారు. పోక్సో కేసులో ఎడియూరప్ప అరెస్టును నిలుపుదల చేస్తూ కర్నాటక హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. అయితే జూన్ 17న దర్యాప్తు నిమిత్తం సిఐడి ఎదుట హాజరు కావాలని ఎడియూరప్పను హైకోర్టు ఆదేశించింది. ముందుగా నిర్ణయించిన కార్యక్రమం కోసం నేను ఢిల్లీకి వెళ్లాను. జూన్ 17న దర్యాప్తు కోసం హాజరవుతానని ముందుగానే లిఖితపూర్వకంగా సమాచారం అందచేశాను. సిఐడి నన్ను అరెస్టు చేయకుండా హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. సోమవారం సిఐడి ఎదుట హాజరవుతాను. గందరగోళం సృష్టించడానికి కొందరు అనవసరంగా ప్రయత్నించారు. ఎవరినీ నిందించదలచుకోలేదు. అందరికీ వస్తావం ఏమిటో తెలుసు అని ఎడియూరప్ప తెలిపారు. నాకు వ్యతిరేకంగా కుట్రలకు పాల్పడేవారికి ప్రజలు గుణపాఠం చెబుతారు అని కూడా ఆయన హెచ్చరించారు. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్(పోక్సో) చట్టం కింద ఈ ఏడాది మార్చి 14న ఎడియూరప్పపై కేసు నమోదైంది. ఈ నెల 12న (బుధవారం) తమ ఎదుట హాజరుకవాలని సమన్లు జారీచేసినప్పటికీ ఎడియూరప్ప గైర్హాజరు కావడంతో ఆయనపై అరెస్టు వారెంట్ జారీచేయాలని కోరుతూ సిఐడికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఫస్ట్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గురువారం కోర్టు ఎడియూరప్పపై నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీచేసింది. తన 17 ఏళ్ల మైనర్ కుమార్తెపై ఈ ఏడాది ఫిబ్రవరి 2న బెంగళూరులోని డాలర్ల కాలనీ నివాసంలో ఎడియూరప్ప లైంగిక దాడి జరిపినట్లు ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో కేసును నమోదు చేయగా కర్నాటక డిజిపి ఆదేశం మేరకు ఈ కేసును సిఐబికి బదిలీ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించిన ఎడియూరప్ప ఈ కేసును తాను న్యాయపరంగా ఎదుర్కొంటానని తెలిపారు. ముందస్తు జామీనుతోపాటు ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. ఎడియూరప్పపై ఆరోపణలు చేసిన ఆ 53 సంవత్సరాల మహిళ గత నెలలో ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. కాగా..మార్చి 14న కేసు నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఈ కేసులో ఎటువంటి పురోగతి లేదని ఆరోపిస్తూ బాధితురాలి సోదరుడు గత ఆరం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎడియూరప్పను అరెస్టు చేసి ప్రశ్నించడానికి పోలీసులకు ఆదేశాలు జారీచేయాలని ఆయన కోర్టును కోరారు.

తెలంగాణలో భారీగా కలెక్టర్ల బదిలీలు

మొదటిపేజీ తరువాయి..

నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది. బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి: రాహుల్‌శర్మ, కరీంనగర్: అనురాగ్ జయంతి, పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్యప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్ల: సందీప్‌కుమార్ ఝా, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు. ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ ఝాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నంద్‌లాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

మొదటిపేజీ తరువాయి..

ఆరాతీశారు. పహడిషరీఫ్ లో పక్ష్ భూములలో ఏర్పాటుచేసిన తాత్కలిక షెడ్లలో సబ్ మార్కెట్ ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ సంచాలకులను ఆదేశించారు. తుమ్మల నాగేశ్వరరావు శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్ మరియు సంబంధిత కార్పోరేషన్ ల రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత మంత్రికి వివరాలు అందించారు. 61.15 కోట్లు విలువగల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు అందచేసామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలియజేసారు. అదేవిధంగా గతేడాది 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకేట్లు కొనుగోలు చేశారని తెలియజేశారు. గతంలోనే ఆదేశించిన విధంగా ప్రతి విత్తన కంపెనీ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన హామీమేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేసారా, లేదా, ఆ ప్యాకేట్లు అన్ని రైతులకు చేరాయా లేదా కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, జూన్, జులై నెలల అవసరాలమేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డిఎపి, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలుపగా, కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతు రాష్ట్రానికి అవసరమేర ఎరువులు రెండు నెలల ముందుగానే తెప్పించేవిధంగా ప్రణాళిక సిద్దం చేసుకోవాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పంటల నమోదు పక్రియ పారదర్శకంగా ఎటువంటి లోపాలకు తావులేకుండా జరగాలని ఆదేశించారు. ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పాంల కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నిర్దేశిత లక్ష్యాల మేర ఫలితాలు చూపని కంపెనీలకు నోటిసులు ఇచ్చామని తెలియజేసారు. అటువంటి కంపెనీలపై వెంటనే చట్టప్రకారం తగుచర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు. అదేవిధంగా డ్రిప్ మరియు స్పిం÷-రక్లర్స్ సౌకర్యం కేవలం ఆయిల్ పాం పంటకే కాకుండా ఇతర పంటలకు వర్తింపచేసేవిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని, దానికనుగుణంగా ప్రణాళికలు చేసుకోవల్సిందిగా సూచించారు. సమీక్షా సమావేశంలో అగ్రికల్చర్ కార్యదర్శి రఘునందన్ రావు, సత్యశారద , ఆగ్రో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరాములు వేర్‌హౌస్ మేనేజింగ్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఉపేక్షించేది లేదని మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ %-% 2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టాస్క్ ఫోర్స్ , ఫుడ్ సేఫ్టీ అన్ వీల్స్ (ఫుడ్ లాబ్స్), ఆకస్మిక తనిఖీలు, అవగాహన సదస్సులను నిరంతరం నిర్వహించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరు పై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.కాగా.. మనం తీసుకునే ఆహారం నాణ్యత లోపం ఉంటే అనారోగ్య సమస్యలు మన దరికి చేరుతాయి. ఇటీవల కాలంలో ఎక్కువగా భోజనప్రియులు బయటి హోటల్, రెస్టారెంట్లలో భుజించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నటువంటి పరిస్థితి. అయితే భోజనం ప్రియుల ఆదరణకు నోచుకుంటున్న పలు హోటల్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ శభాష్ అనిపించుకుంటూ ఉండగా, మరికొన్ని హోటల్, రెస్టారెంట్ల యాజమాన్యాలు మాత్రం ఫ్రిజ్ లలో ఆహార పదార్థాలను నిల్వ ఉంచుతూ భోజన ప్రియులకు అందిస్తున్న తీరును అరికట్టేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు.

వందేభారత్‌లో ఇక బెర్తులు

మొదటిపేజీ తరువాయి..

రైల్వే శాఖ అందుబాటులోకి తీసుకురానుంది. గత కొంతకాలంగా ఈ పక్రియ కొనసాగుతోంది. తాజాగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లకు సంబంధించి ఓ ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయనుందన్నారు. మరోవైపు వెయిటింగ్ లిస్ట్ సిస్టమ్‌కు పరిష్కారం కోసం రైల్వే శాఖ ప్రయత్నిస్తోందని అన్నారు. రైళ్ల సంఖ్య, బెర్తుల సంఖ్య పెంచడం ద్వారా వెయిటింగ్ లిస్ట్ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. మరో 60 రోజుల్లోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు తీయడానికి సిద్ధంగా ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే ఈ రైళ్ల కోసం రెండు ప్రత్యేక ట్రాక్‌లను సిద్ధం చేశామన్నారు. ఈ రెండు ట్రాక్‌లపై ట్రయల్స్ పూర్‌ఖైన తర్వాత ప్రయాణీకులకు వందే భారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులో రానున్నట్లు తెలిపారు. ప్రయోగ దశలో నాలుగు స్లీపర్ క్లాస్ కోచ్‌లతో రైలును సిద్ధం చేసినట్లు తెలిపారు.రానున్న ఐదేళ్లలో సుమారు 400 వందే భారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు.

సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదు

మొదటిపేజీ తరువాయి..

. మోదీ ప్రభుత్వానికి మెజార్టీ లేదని, ఎన్డీఏ సర్కార్ పొరపాటున ఏర్పడిందని అన్న

హత మార్చిన బాధిత కుటుంబాన్ని పరామర్శ..

ప్రజాజ్యోతి నార్నూర్:
మండలంలోని నాగల్ కొండ గ్రామానికి చెందిన దారుణ హత్యకు గురైన గిరిజన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జాదవ్ గజేందర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ,డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ తో కలిసి శనివారం మండలంలోని నాగల్ కొండ గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం స్థానిక పోలీసులతో ఫోన్ చేసి హత్య జరగడానికి గల కారణాలను తెలుసుకుని,హత్య చేసిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి,శిక్ష నుంచి తప్పించుకోకుండ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు అయ్యేలా చూడాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంతంలో

ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని తెలిపారు.హత్యకు గురైన బాధితుడి ఆస్తులు మొత్తం కుటుంబ సభ్యులకు అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఉప ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్,పార్టీ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే, కోఆప్షన్ మెంబర్ దస్తగిరి, రాథోడ్ ఉత్తం, నర్సింగ్ మోరే, జాకీరుల్లఖాన్,బ్రీజు లాల్, రాథోడ్ శేషరావ్, కొరాల మహేందర్,కరీంఖాన్,నసిర్ తదితరులు ఉన్నారు.

నీట్ ర్యాంకర్ కు సన్మానం

ప్రజా జ్యోతి నార్నూర్
నీట్ పరీక్షల్లో 633 మార్కులు సాధించిన నార్నూర్ మండల కేంద్రానికి చెందిన మన్సూర్ ఖాన్ కుమారుడు ముజమ్మిల్ ఖాన్ ను డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణ సర్పంచుల సంఘం

రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. యువకులు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. మండల అధ్యక్షుడు దేవ్ రావు లోకాండే, కోఆప్షన్ మెంబర్ దస్తగిరి, రాథోడ్ ఉత్తం, నర్సింగ్ మోరే, జాకీరుల్లఖాన్,బ్రీజు లాల్, రాథోడ్ శేష రావ్, కొర్రల మహేందర్,కరీంఖాన్, హుస్సేన్, డిగంబర్, నశీర్, దేవిదాస్, రమేష్, మన్సూర్ ఖాన్, ముక్రం, చిన్నయ, మాణిక్ రావ్, శివాజీ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువులు- విత్తన దుకాణాల తనిఖీ

-రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి
-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య

బోథ్,జూన్,15,) ప్రజా జ్యోతి)
బోథ్ మండల కేంద్రంలోని శనివారం నాడు పలు ఎరువుల విత్తన విక్రయ దుకాణాలైనా కోరమండల్, మల్లికార్జున, శ్రీకాంత్ ఫర్టిలైజర్, షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ఖరీఫ్ సీజన్ మొదలైన తరుణంలో రైతులకు విక్రయించడానికి తీసుకువచ్చిన విత్తనాలను ఎరువులను పరిశీలించి. రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలను అందించాలని. వారు కొన్నవాటికి ఒరిజినల్ రసీదులను విత్తన విక్రయ దుకాణా దారులు ఇవ్వాలని రైతులందరికీ

విత్తనాలను ఎరువులను అందుబాటులో ఉంచాలని. స్టాక్ బోర్డులనురైతులకు అందుబాటులో ఉంచాలని అన్ని నిల్వలకు సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే క్రయ విక్రయాలను జరపాలని. అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని. విత్తన దుకాణాల లైసెన్సను రద్దు చేస్తామనిస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ డివిజనల్ అధికారైన శ్రీధర్ స్వామి మండల వ్యవసాయ అధికారి. భగత్ రమేష్ కుమార్ ఏఈవోలు, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణ, కేశం సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడి సరే మౌలిక సదుపాయాలు

బోథ్,జూన్,15. (ప్రజా జ్యోతి):
బోథ్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని స్కూల్ యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు వివిధ సబ్జెక్టులలో బోధించడానికి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని ఆదర్శ పాఠశాలలో అదనపు తరగతి గదులను నిర్మించే విధంగా చూడాలని.బోథ్ మండల శాఖ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు అయిన మున్సిఫ్ స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి అక్కడి ఆపరేటర్ అయినా రజితకు వినతి పత్రాన్ని అందించారు. ఈయనతో పాటుగా శ్రీకాంత్ ఇతర నాయకులు పాల్గొన్నారు



యువత ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తును ఆవిష్కరించుకోవాలి: పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

మంచిర్యాల (ప్రజా జ్యోతి) జూన్ 15
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల, చెన్నూరు రూరల్ సర్కిల్ కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులకు, ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో "పోలీస్ మీ కోసం" కార్యక్రమం కోటపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసి యువకులకు చెడు అలవాట్లు వలన కలుగు నష్టాలు, విద్య, ఉద్యోగ సాధనకు చేయవల్సిన కృషి, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, తదితరుల విషయాలపై కళా బృందం పాటలతో అవగాహనా కల్పించారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ .మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై యువత భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.....యువత ఒక లక్ష్యంను ఎంచుకొని ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది మీకోసం మీ భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోసం మీతో మమేకమయ్యామని, ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అన్నారు.
గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం పరిస్థితులు సౌకర్యాలు ఎన్నో మెరుగు పడ్డాయని అన్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, యువత చెడు మార్గాల వైపు మరలకుండా వారితో మమేకమై కమ్యూనిటీ పోలీస్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తామన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఒక మంచి లక్ష్యం తో ప్రయత్నం చేసినప్పుడు తప్పక విజయం సాధిస్తాము అన్నారు. అదేవిదంగా యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, స్పోర్ట్స్ కోటా తో కూడా ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెరుగుతుందని, క్రీడల పోటీల నిర్వహణకు పోలీస్ శాఖ తరుపున యువతను ఎల్లవేళలా సహకరించి, ప్రోత్సహిస్తామని అన్నారు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతగా మెలగాలి

యువకులు గంజాయి, మద్యం, జూదం వంటి చెడు వ్యసనాలకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఉద్యోగాలు సంపాదించి,తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి, జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని సీపీ ఆకాంక్షించారు. గ్రామంలో ఒక్కరికి ఉద్యోగం వస్తే గ్రామంలో పది మంది తన వెంట వస్తారని అన్నారు. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని పోలీసులను సంప్రదించాలని సూచించారు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని ,గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మంచిర్యాల డి సి పి అశోక్ కుమార్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎన్ ఐ బి. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్ అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా?

నిర్మల్ జూన్ 15 (ప్రజా జ్యోతి)
మహేశ్ రెడ్డి, చంద్రబాబును చూసి రేవంత్ రెడ్డి నేర్చుకోవడం కాదు రేవంత్ రెడ్డిని చూసి మీ నరేంద్ర మోడీని నేర్చుకోమనండి, మీరు నేర్చుకోండి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ,ఆరోగ్య శ్రీ పథకం లో రూపాయలు 10 లక్షల వరకు ఆసుపత్రులలో ఉచిత చికిత్స మరియు 500 గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాము.35 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది.అలాగే మా కాంగ్రెస్ పార్టీ మరో ముఖ్యమైన హామీ రైతు రుణ మాఫీని రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం 15 ఆగష్టు వరకు రైతులకు 2 లక్షల వరకు రుణ మాఫీ చేయబోతున్నాము.10 సంవత్సరాల క్రితం ఎన్నికల్లో గెలిస్తే విదేశాల్లో నల్ల ధనం తెచ్చి ప్రతి అకౌంట్ లో 15 లక్షలు జమ చేస్తాం అన్న,ఇంటింటికి నల్లాల ద్వార త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామన్న,సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న వృద్ధులందరికి ఆయుష్మాన్ భారత్ పథకం ద్వార ఉచిత మరియు నాణ్యమైన వైద్యసేవలను అందిస్తామన్న,ఈశాన్య రాష్ట్రాలలో శాంతి

భద్రతలు పెంపొందిస్తామన్న, పంటలపై ఎప్పటికప్పుడు ఎం ఎస్ పి ని పెంచుతామని ఇచ్చిన మీ హామీలు ఏమైంది. భారత సరిహద్దులలో పటిష్ట మైన ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామన్న హామీ నెరవేరలేదు. నదుల అనుసంధానం చేస్తాం అని చెప్పి తప్పించుకున్నారు.
ఇలా ఎన్నో ఎన్నికల హామీలు 10 సంవత్సరాల క్రితం ఇచ్చి ప్రజలను నమ్మించి గద్దెనెక్కి ఇచ్చిన హామీలు నెరవేర్చక రాముడి పేరుతో ప్రజల మనోభావాలను రెచ్చగొట్టి ఓట్లు వేయించుకోవాలని అప్కీ భార్ 400 పార్ అని రామజన్మ భూమి అయోధ్యలోనే ఓటమి పాలై నేటికీ హామీలు హామలు చేయని బిజెపి పార్టీ కి గాని,మీకు గాని కాంగ్రెస్ పార్టీని గాని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే హక్కు లేదు.అలాగే బిజెపి హామీల అమలు , కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై మీరు చెప్పిన చోట బహిరంగ చర్చకు మేము సిద్ధం వేదికను మీరు సిద్ధం చేస్తారా, మమ్ములను సిద్ధం చేయమంటార చెప్పండి అని అల్లూరి మల్లా రెడ్డి నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఅన్నారు.

మిషన్ భగీరథపై ఇంటింటి వివరాలు

బోథ్,జూన్15.(ప్రజా జ్యోతి)
ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నదీ జలాలను పూర్తిస్థాయిలో ఇంటింటికి నల్ల నీరు సరఫరా అమలు తీరు తెన్నులపై ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ అధికారులను తప్పించి. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీ ఓ గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఉపాధి

హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఐకెపి సిబ్బందిని భాగస్వామ్యం చేస్తూ ఈ పథకం యొక్క వివరాలను సంబంధిత యాప్ లో . నమోదు చేస్తున్నారు. దీనిలోనే భాగంగా బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామ కార్యదర్శి అయిన శిరీష ఇంటింటికి వెళ్లి ప్రతిరోజు మిషన్ భగీరథ నీళ్ల కలెక్షన్ల వివరాలను సేకరించే క్రమంలో రోజుకు 25 నుండి 30 ఇండ్ల యొక్క వివరాలను నమోదు చేస్తూ మిషన్ భగీరత నీళ్లు వస్తున్నాయా! ప్రతిరోజు వస్తున్నాయా! మొత్తం కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి. లేనివారికి నూతన కలెక్షన్ల గురించి నటువంటి వివరాల ను నాణ్యమైన నీటి సరఫరా జరుగుతుందా. ఎక్కడైనా పైపులైను లీకేజీలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి మరమ్మత్తులు చేయుట అనేది జరుగుతుందని అన్నారు. అక్కడి కుటుంబ పెద్ద యొక్క ఆధార్ కార్డు వివరాలను సంబంధిత యాప్ లో నమోదు చేసి పూర్తి సమాచారాన్ని ఉంచుతున్నామని అన్నారు.

రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు నంది రామయ్యడిమాండ్

నిర్మల్ జూన్ 15 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం వెంటనే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు నంది రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నంది రామయ్య మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంబం అయినందున రైతులు వేసి అన్నీ రకాల పంటలకు సరిపడా పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు, 50 శాతం సబ్సిడీపై, సప్లై చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో రైతు రుణమాఫీ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కొరత లేకుండా సరఫరా చేయాలన్నారు. పంటల బీమా పథకాన్ని, పాడీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా వరి, పసుపు, మొక్క జొన్న, పత్తి, సోయా పంటలు వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని రైతాంగానికి కాలవాల్సిన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. గత ప్రభుత్వం ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయలేదన్నారు. మరోవైపు పంటల భీమా పథకాన్ని అరకొరగా అమలు చేయడంతో ప్రకృతి విలాయతాండంతో వరుసగా మూడు నాలుగు సంవత్సరాలు రైతులు పంటలు నష్టపోయారన్నారు. ఇస్తానన్న నష్ట పరిహారము రైతులకు ప్రభుత్వం అందించలేదని ఆరోపించారు. బ్యాంక్ అప్పులతో నిమిత్తం లేకుండా ప్రతి ఎకరాకు పంటల బీమా పథకానికి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు పెట్టుబడి కింద ఇచ్చే రైతుబంధు వెంటనే ఇవ్వాలన్నారు. కౌలు రైతులను గుర్తించి వారి హక్కులను కాపాడి సబ్సిడీ బ్యాంకు రుణాలతో పాటు, పంటల బీమా పథకాన్ని వీరికి వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ నాయకులు జక్కుల రాజన్న, అడగట్ల శంకర్, కురుమ రాజన్న, మచ్చ శ్రీనివాస్, గోనే లచ్చన్న, పూసం లక్ష్మణ్, సిర్ప సంతోష్, భీంరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ జాధవ్ గజేందర్ కుటుంబానికి న్యాయం చేయాలి

కలెక్టర్ ని కలిసిన బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాధవ్
జాధవ్ గజేందర్ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు మార్చి
నిందితు లను కఠినంగా శిక్షించాలి
కుటుంబ సభ్యుల డిమాండ్

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలానికి చెందిన టీచర్ జా ధవ్ గజేందర్ ను హత్య చేసిన వారిని త్వరగా గుర్తించి కఠినం గా శిక్షించాలని బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశా రు. ఈ

మేరకు శనివారం ఆయ న కుటుంబ సభ్యులతో కలిసి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి ఒక వినతి పత్రం సమ ర్పించారు. జాదవ్ గజేందర్ హ త్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు కు అప్పగించి నిందితులను త్వర గా పట్టుకోవాలని డిమాండ్ చే శారు. ఇలాంటి హత్యలు జరు గుతూ పోతే పోయిన ప్రాణం తిరిగి రాదని, ఇలాంటి హత్య లు పునరావృతం కాకుండా కఠి నంగా వ్యవహరించాలని అన్నా రు. కక్ష పూరితం గా జరిగిన ఈ హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు కు బదిలీ చేసి విచారణ జరిపి తే నిజ నిజాలు అవే బయట పడతాయని ఆయన పేర్కొ న్నారు. ఈ హత్య వెనుక ఎవ రూన్నా సరే వారికి త్వరగా శిక్ష పడేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కలెక్టర్ శిక్ష పడేలా చూ స్తానని హామీ ఇచ్చారని తెలి పారు.

హనుమాన్ భక్తుల పై అక్రమ కేసులు సమాజానికి సిగ్గు చేటు

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15, (ప్రజా జ్యోతి)
ఒక భక్తి మార్గంలో ఉండి దీక్షలో ఉన్న హనుమాన్ భక్తులు ఓ నే త రాముడిని కించపరిచే విధం గా మాట్లాడినందుకు శాంతి యుతంగా నిరసన తెలిపితే హనుమాన్ భక్తులపై పోలీసు లు అక్రమ కేసులు బనాయిం చారని, ఇది సమా జానికి సిగ్గు చేటని ఆదిలాబాద్



పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఆది వాసి గిరిజనులపై వందలాది మంది కర్రలతో, రాడ్లతో దాడు లు చేస్తే ఇంతవరకు పట్టించు కోలేని పోలీసులు హనుమాన్ భక్తులపై అక్రమ కేసులు బనా యించడం ఏమిటని ఆయన ప్ర శ్నించారు. గత బిఆర్ఎస్ ప్ర భు త్వం వ్యవ హరించిన తీరు లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవ హరిస్తుందన్నారు. ఇటు వంటి వారిని ప్రజలు క్ష మించర ని అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయం లో ఏర్పాటు చేసిన మీ డియా సమావేశంలో ముధోల్ ఎమ్మె ల్యే రామారావు పాటేల్, ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల శం కర్ లతో కలిసి అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి కేటీ ఆర్ హిందువుల ఆరాధ్య దైవం అయిన రాముడు పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఎన్నికల సమ యంలో బైంసాలో కేటీఆర్ సమావేశం వద్ద శాంతియుతం గా నిరసన తెలిపితే హనుమా న్ భక్తులను సైతం జైల్లో పెట్టిం దన్నారు. హనుమాన్ భక్తుల మీద పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు.హనుమాన్ భక్తులకు పోలీసులు చాలా ఇ బ్బందులకు గురి చేస్తున్నార న్నారు. హనుమన్ దీక్షలో ఉన్న వారు ఏ విధంగా దాడులు చే స్తారని ప్రశ్నించారు. హనుమాన్ భక్తుల మీద పెట్టిన కేసులన్నీ విత్ డ్రా చేసుకోవాలని భారతీ య జనతా పార్టీ పక్షాన్న ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఎ మ్మెల్యే పాయల శంకర్ మా ట్లాడుతూ హిందువులతో గొ క్కున్న పార్టీలు రాజకీయంగా పుట్ట గతులు లేకుండా పోయా యి అని అన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకప క్షంగా హిందువులపై జరుగుతు న్న దాడులు చూస్తూ ఉ న్నామ ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హ యంలో ఇక జరగవని ఊహిం చామని అయినా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ ఎస్ ప్రభు త్వం తరహా లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హిందువులపై అక్రమ కేసులు బనాయిస్తోంద ని హిందువులం ను కించపరు స్తూ మనోభావాలను దెబ్బతీ స్తోందని విమర్శించారు. ముధో ల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు పట్ల ఆయన ఆ గ్రామ వ్యక్తం చేశారు. హనుమాన్ భక్తులు దీక్షలో ఉంటారని ఒక భక్తి మా ర్గంలో ఉన్నారని వారిని కించప రిచే విధంగా రాళ్లతో, గుడ్లతో దాడులు చేశారని సృష్టించి అక్ర మ కేసులు బనాయించారని పేర్కొన్నారు. హనుమాన్ భక్తు లు దీక్షలో ఉండి గుడ్లు చేతిలో పట్టుకో వడం ఏమిటని ఇది కించపరచడానికేనని ఆయన పేర్కొన్నారు. హిందువులను కించపరుస్తే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హితువు పలికారు. హనుమాన్ భక్తులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎన్ని కేసులు అ యినా అక్రమ కేసులు పెడితే వాటిని ఎదురి స్తామని ఈ సం దర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు లాలా మున్నా, కృష్ణయాదవ్, ఆదినాథ్, జోగు రవి, మహేంద ర్, వేద వ్యాస్, శ్రీనివాస్, రాజు, ప్రమో ద్ తదితరులు ఉన్నారు.

కిషన్ రెడ్డికి డిప్యూటి సిఎం పవన్ బర్త్‌డే శుభాకాంక్షలు

అమరావతి,జూన్15 : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో క్షేత్ర స్థాయి నుంచి నిబద్ధతతో అడుగులు వేస్తూ కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ఎదిగారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిరచుకున్న లక్ష్యాలు అందుకునేందుకు బొగ్గు, గనుల శాఖ ఎంతో కీలకమని తెలిపారు. ఆ బాధ్యతలను కిషన్ రెడ్డి విజయవంతంగా నిర్వర్తించగలరని విశ్వసిస్తున్నానని అన్నారు. ఆయనకు ఆ శక్తిని, ఆరోగ్య, ఆనందాలను అందించాలని భగవంతుడిని కోరుకొంటున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 15 :
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తుల

సందడి నెలకొంది. ఉదయం దేవాలయంలో అర్చకులు,వాల్మీకి పూజారులు అభిషేకాలు, అర్చనలు,మంగళహారతి నిర్వహించారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరఫున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, చంద్రశేఖర రావు,తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా కొత్త కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్15:
నారాయణపేట జిల్లా కొత్త కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ నియమితులయ్యారు.

నారాయణపేట కలెక్టర్‌గా పనిచేసిన కోయ శ్రీహర్ష పెద్దపల్లి కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. జిల్లా ఏర్పాటు తర్వాత రోనాల్డ్ రోజ్,వెంకట్ రావు,దాసరి హరిచందన, కోయ శ్రీ హర్ష వరుసగా పనిచేశారు. 2014 ఐఏఎస్ బ్యాచ్‌గా, సిక్తా పట్నాయక్ మొదట ఆదిలాబాద్, తరువాత హనుమకొండ కలెక్టర్‌గా పనిచేశారు.ప్రస్తుతం నారాయణపేట జిల్లా రెండో మహిళా అధికారిగా సిక్తా పట్నాయక్ బాధ్యతలు స్వీకరించనున్నారు.సిక్తా పట్నాయక్ డ్యూటీలో చాలా నిజాయితీగా ఉన్నట్లు తెలుస్తోంది.

వాడుకలోకి రాని బాలికల మరుగుదొడ్లు

మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణం పట్టించుకోని అధికారులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్15:
నారాయణపేట జిల్లా మద్దూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం కలదు.పాఠశాలలో మొత్తం 826

మంది విద్యార్థులకు గాను 196 మంది బాలికా విద్యార్థినిలు ఉన్నారు.పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న బాలికల మరుగుదొడ్లు,దాదాపు 2 సంవత్సరల నుండి బాలికలు మూత్రశాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది.జిల్లా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్నటువంటి మరుగుదొడ్లను త్వరగా పూర్తి చేసి వాడుకలోకి తేవాలని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మీసేవ సర్వీస్ ల సాంకేతిక సమస్యలపై సమీక్ష

మీసేవ సర్వీస్లపై అధిక రుసుములు వసూలు చేస్తే మీ సేవ నిర్వాహకులపై చర్యలు తప్పవు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్15:
నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం మీసేవ

నిర్వాహకులకు,పల్లె సమగ్ర సేవ నిర్వాహకులకు మీ మీసేవ సర్వీస్ లలో వచ్చే సాంకేతిక సమస్యలపై ఏవో నర్సింగ్ రావ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజరు ఈ డి యమ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ....వచ్చే నెల నుండి క్యూఆర్ స్కాన్ ద్వారా స్కాన్ చేసే పేమెంట్ చేసే విధంగా సర్వీసులు అప్డేట్ అవుతున్నాయని తెలిపారు. అలాగే మీ సేవ సాంకేతిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు.మీసేవ సర్వీస్లపై అధిక రుసుములు వసూలు చేస్తే ఆ మీ సేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో గవర్నమెంట్ ఆఫీసులలో పల్లె సమగ్ర సేవలు మళ్లీ అందుబాటులోకి వస్తాయని చెప్పారు.మీ సేవ కేంద్రాల్లో నిర్వాహకులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు.ధరణి కోఆర్డినేటర్ రాకేష్ మాట్లాడుతూ... భూముల సమస్యలపై ధరణిలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే విషయాన్ని క్లుప్తంగా వివరించారు.అలాగే దరఖాస్తులను ఇప్పుడు తహసిల్దార్, ఆర్ డి వో అప్రూవ్ చేసిన తర్వాత కలెక్టర్ వద్దకు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో – కలెక్టరేట్ , ధరణి కోఆర్డినేటర్ రాకేష్,మీసేవ డి ఎం రామ్మోహన్, మీసేవ నిర్వాహకులు,సమగ్ర సేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి అధికార యంత్రాంగం కృషి అభినందనీయం

జెడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్, ఎంపీపీ పి.బేగం

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 15: ఐదు సంవత్సరాల కాలంలో మండలం అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం ఎంతో కృషి చేశారని జెడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్, ఎంపీపీ పి.బేగం

తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం చివరి సర్వసభ సమావేశం శనివారం ఎంపీపీ పి.బేగం గోకారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్, వైస్ ఎంపిపి అనురాధ, ఎంపీటీసీలు జ్యోతి, రూపాదేవి, రజియా, కో–ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి, ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం అధికారులు మంచిగా పని చేశారని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో విధినిర్వహణలో పాలుపంచుకుంటూ సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి విషయంలో పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు, వీధిలైట్లు ఏర్పాటుచేసి,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సూచించారు. పంచాయతీరాజ్ శాఖ కింద చేపట్టిన అభివృద్ధి పనులు అసంపూర్తిగానే ఉన్నట్లు అధికారుల మాటల్లో తెలుస్తుంది. అధికారులు మాట్లాడే సందర్భంలో పనులు పురోగతిలో ఉన్నాయని చెబుతున్నారు. లింగన్ వాయి గ్రామంలోని ఎస్సీ కాలనీ, పాఠశాల పరిసరాల్లో విద్యుత్ తీగలు కిందకు ఉన్నాయి వాటిని సరిచేయాలని పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ సూచించారు. ప్రజా పాలనలో దరఖాస్తులు ఇచ్చిన కొందరికి ఉచిత విద్యుత్తు అమలు కావడం లేదని సభ్యులు తెలిపారు. ఆయా శాఖల వారీగా మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులు నివేదికలను చదివి వినిపించారు. చివరి సర్వసభ సమావేశం కావడంతో మండల కార్యాలయం తరఫున అధికారులు జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఓ అనిత, డాక్టర్ ప్రసూన, డాక్టర్ శిరీష, ఆర్ఐ కరీం, ఎంఈఓ అశోక్ కుమార్,ఏఈ రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయమ్మ, పిఆర్ఏఈ భరత్ కుమార్ రెడ్డి,ఏపీఓ రాజు, ఎంపీఓ ఎండి ఖాజా, ఏపీఎం ప్రవీణ, లైన్ ఇన్స్పెక్టర్ శాలన్న కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య తోనే మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు : జెడ్పి చైర్ పర్సన్ సరిత

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 15 : గద్వాల పట్టణంలోని 16వ వార్డ్ లోని ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల నందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్

జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యా దినోత్సవం ప్రోగ్రాం లో జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముందుగా సరస్వతి, జయశంకర్ చిత్రపటాన్నికి పూలమాలలు వేసి,పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ మాట్లాడుతూ,మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి,మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని సరితమ్మ పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం విద్య పట్ల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ విద్యకు దూరమౌతున్న సందర్భం తెలంగాణ రాష్ట్రములో ఏర్పడిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదట ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న 10వ తరగతి విద్యార్థులకు 10/10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి సన్మానించి ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత కల్పించిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన,క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన తో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా చదువు,పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు.అనంతరం 2023–24 సంవత్సరం పదవ తరగతిలో 9 పాయింట్లుకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువా, మెమోటో లతో అభినందించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్ రెడ్డి,డిటిడిసి అనిత నర్సింహులు,మహేష్, టి.శ్రీనివాసులు,మహ్మద్ ఇసాక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప,తుమ్మల నర్సింహులు, నాగ శంకర్, భాస్కర్ యాదవ్,బంగీ సుదర్శన్,గోవింద్, కొత్త గణేష్,జమ్మిచేడు రాము, మోహన్ యాదవ్,ఎస్పీ దేవరాజు, షాష,రాము యాదవ్,పరుశ, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకట నర్సయ్య తదితరులు ఉన్నారు.

వైద్యవృత్తిలో నైపుణ్యం సాధించాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు

– వైద్య కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే ఉత్సవాలు

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి)జూన్ 15
వైద్య వృత్తిలో నైపుణ్యం సాధించి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు

తీసుకురావాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం వైద్య కళాశాలలో ఏర్పాటుచేసిన ఫ్రెషర్స్ డే ట్రెడిషనల్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడానికి ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్రంలో బలిదానాల మీదే ఈరోజు రాష్ట్రంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేపట్టిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మల్లు రవి మాట్లాడుతూ తను చదువుకున్న పూర్వ అనుభవాలను వసతులను కొనియాడుతూ, వైద్య వృత్తిలో పట్టుదల కృషితో వృత్తిలో నైపుణ్యం సాధించాలని సూచించారు. రోగ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవితో పాటు ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి కలెక్టరు ఉదయ్ కుమార్ కి కళాశాల బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మొయినుద్దీన్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

– బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు

సోమాజిగూడ,జూన్ 15(ప్రజాజ్యోతి) :
ఔషధం వ్యాధిని మాత్రమే నయం చేస్తుందని, వైద్యులు రోగిని నయం

చేయగలరని, ట్రాఫిక్ నియమాలను పాటించడంతో ఉజ్వలమైన భవిష్యత్తును కాపాడుకోవచ్చని బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు అన్నారు. శనివారం బేగంపేట్ టిటిఐ వారి సిబ్బంధి ఆధ్వర్యంలో పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్ వైద్య విద్యార్థులు, సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు,నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు ఎసిపి శంకర్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు అని సూచించారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ.5000 వరకు జరిమానా 3 నెలల జైలు శిక్షను కూడా విధిస్తారు. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023లో 65,413కేసులు, 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయని వివరించారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారులో ప్రయాణం చేయునప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,

వాహనాలు నిర్లక్ష్యంగా నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం దీర్ఘాయువును పొడిగిస్తుందని, శరీరం మనస్సును పునరుత్పత్తి చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమములో నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ భీరప్ప, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓం సాయి సతీష్, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్స్ శ్రీనివాసులు శ్రీరామదాస్, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ద్రాక్షాయణి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ డాక్టర్ శ్రవణ్ లతో పాటు సుమారు 300 మంది వైద్య విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

చిరుత పులి మృతి కలకలం రేపింది

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి)జూన్ 15
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఏటీఆర్ ఫారెస్ట్ పరిధిలోని ఈగలపెంట సమీపంలో చిరుత పులి మృతి చెందిన సంఘటన శనివారం

కలకలం రేపింది. ఫారెస్ట్ ఉన్నత అధికారుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి. చిరుత పులి వేరే జంతువులతో పొట్లాడి నిస్సాయ స్థితిలో రోడ్డు పక్కన పడి మృతి చెందినట్లు జిల్లా ఫారెస్ట్ ఉన్నత అధికారులు పేర్కొన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహించి అక్కడే ఖననం చేసినట్లు ఫారెస్ట్ అధికారులు వివరించారు

మక్తల్ వాసికి "ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్" ప్రధానోత్సవం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 15 (ప్రజా జ్యోతి):
ప్రతి వ్యక్తిలోని దైవత్మాన్ని మేలు కోలుపుటకు పుట్టపర్తి సాయిబాబా గారు చూపిన మార్గంలో పయనిస్తూ ఆధ్యాత్మిక తత్వమును భోధిస్తూ ప్రతి మనిషిలోను చైతన్యం కల్గిస్తు, ఏన్నోన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు, ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపుతూ సమసమాజ నిర్మాణంలో తనవంతు పాత్ర

పోషిస్తున్న నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త డా. లక్ష్మీనారాయణ (సాయిరాం) గారి సేవలకు గుర్తుగా ప్రఖ్యాత ఉత్తర భారతదేశ స్వచ్ఛంద సంస్థ "మై ఇండియా – మై ప్రైడ్" వారు హైదరాబాద్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును మరియు ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ సి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ భగవాన్ సత్య సాయిబాబా ఆశీస్సులతో నా శాయాశక్తుల ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నానని, ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించానని, ఆ భగవంతుని ఆశీర్వాదంతో ప్రతిభగల ఎందరో విద్యార్థులకు పై చదువులకు కావలసిన చేయూతను అందించానని, ప్రతి వేసవిలో భగవాన్ సత్యసాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, సేవా కార్యక్రమాలు చేశానని ఇలాంటి కార్యక్రమాలన్నీ నాకు ఎంతో శక్తిని, ఉత్సాహాన్ని, ఆనందాన్ని, కలిగిస్తాయని భగవాన్ సత్యసాయి ఆశీస్సులు ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. మక్తల్ పట్టణం నుండి అవార్డు అందుకున్న డాక్టర్ సి.లక్ష్మీనారాయణను బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు అభినందించారు.

సరికొత్త ట్రేండింగ్ హెయిర్ స్టయల్స్ కు కేర్‌అఫ్ అడ్రస్ అమ్జద్ హబీబ్ సెలూన్

హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి) :
రెండు తెలుగు రాష్ట్రాల్లో తన మొట్టమొదటి అమ్జద్ హబీబ్ ప్రీమియం సెలూన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రసిద్ధ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ మరియు అమ్జద్ హబీబ్ సెలూన్స్ వ్యవస్థాపకుడైన అమ్జద్ హబీబ్, సినీనటులు నందితా శ్వేతా మరియు దీపుల్ హాయతి తదితరులతో కలసి ప్రారంభించారు. ఈ

సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అమ్జద్ హబీబ్ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ మరియు వ్యవస్థాపకుడు పదహారు సంవత్సరాల పాటు డా. ఎపిజె అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్ మరియు అనేక బాలీవుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ గా ఉన్నారని అన్నారు. ఈ సెలూన్స్ లో ప్రీమియం క్వాలిటీ ఉత్పత్తులు ఉపయోగించి అసాధారణ హెయిర్ కేర్ సేవలను అందిస్తామన్నారు. కొత్త అందాల ట్రెండ్స్‌లో ముందంజలో ఈ సెలూన్ ఉంటుందన్నారు. నైపుణ్యం కలిగిన హెయిర్ కేర్, గుణాత్మక ఉత్పత్తులు, తాజా అందాల ట్రెండ్స్, మానపవర్ హైరింగ్‌లో నూరు శాతం మద్దతు, ఇరవై సంవత్సరాల ఆపరేషనల్ సీనియారిటీ కలిగిన వారున్నారన్నారు.

ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు

– వేదపండిత దంపతులకు తాంబూలాలు అందజేసిన మల్లు భట్టివిక్రమార్క దంపతులు

సోమాజిగూడ,జూన్15(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క 63 వ జన్మదిన వేడుకలు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో శనివారం ఘనంగా జరిగాయి. తన జన్మదినం సందర్భంగా

మల్లు భట్టివిక్రమార్క తన సతీమణి నందినితో కలసి ప్రజాభవన్ లో ఉన్న శ్రీ నల్ల పొచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రంలోని వివిధ ఆలయాలకు చెందిన 300 మంది వేదపండిత దంపతులకు పట్టు వస్త్రాలు, తాంబూలాలు, సంభవనాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకీయ రంగాలలో తిరుగులేని ప్రజాదరణతో నిండు నూరేళ్ళూ ఆనంద, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరా ఆలయం చైర్మన్ మానేపల్లి మురళీకృష్ణ, ప్రముఖ సంఘసేవకులు సంపత్ కుమార్ మురికి, చాణక్య మాధవరం, కొండా కాసి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు, అనుచరులు మధ్య ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కేక్ కట్ చేశారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు పుష్పగుచ్ఛలందించి భట్టివిక్రమార్క కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ప్రేమ, అభిమానంతో వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మిత్రులు, అభిమానులు, అందరికీ పేరు పేరునా భట్టివిక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్య ఉప కేంద్రం వెనకాలే అంతా

* మద్యం, మత్తు పానీయాలు, గంజాయి సేవిస్తున్నారనే ఆరోపణలు
* పక్కనే గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల

పర్వతగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఎదురురుగా ప్రాథమిక ఉన్నత పాఠశాల. ఈ గల్లీలోనే అసలు విషయాలు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వెనకాల గంజాయి హబ్‌గా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యువత మద్యం తాగడం తో పాటు సిగరెట్లలో గంజాయి సేవిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రం గ్రామ పంచాయతీ నిర్మించిన ఒక రూములో నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగానే శనివారం రోజు చిన్నపిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వడానికి ఏఎన్ఎం లు,ఆశ వర్కర్లు ఉపకేంద్రం వద్దకు వెళ్లి డోర్ ఓపెన్ చేశారు. అప్పుడప్పుడు కురుస్తున్న చిరుజల్లులతో తాగి పడేసిన సిగరెట్ ముక్కలు నాని వాసన వెదజల్లుతుంది. చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయించడానికి వచ్చిన ప్రజలతో వెనకాల ఏదో వాసన వస్తుంది చూడమని అన్నారు. ఇద్దరు ముగ్గురు కలిసి రూము వెనకాలకు వెళ్లి చూడగానే కుప్పలకొద్దీ సిగరెట్ ముక్కలు మందు బాటిల్ దర్శనమిస్తున్నాయి. అది చూసిన ప్రజలు గంజాయి వాసన వస్తుంది అనే అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కూడా సేవించిన కాళీ బాటిల్ ఉన్నాయి అన్నారు. మత్తు పానీయాలు మాదకద్రవ్యాలు సేవించే వారికి ఎక్కడ స్థలం లేనట్టుగా చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేసే రూము వెనకాలే సేవించడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి మద్యం మాదకద్రవ్యాలు సేవించే వ్యక్తులను పట్టుకొని కేసులు నమోదు చేయాలని గ్రామ ప్రజలు వేడుకున్నారు.

మాదక ద్రవ్యాలు అతిపెద్ద సమస్యగా పరిణమించాయి.

మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడంతో ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువత, జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగా నిర్వీర్యమైపోతున్నారు. దుర్వ్యసనాల బారిన పడుతూ యుక్తవయసులోనే అనారోగ్యానికి గురౌతున్నారు. శరీర అంతర్భాగం తూట్లుతూట్లుగా మారిపోవడంతో జీవచ్ఛవాల్లా జీవిస్తున్నారు. తులసి వనం లాంటి అడవుల లో గంజాయి మత్తెక్కిస్తోంది. రోజుల తరబడి మత్తులో మునిగితే ఈ మహమ్మారి యువతను లక్ష్యంగా చేసుకుంటోంది. కళాశాలల్లో చదివే విద్యార్థుల్లో చాలామంది ఈ అలవాటుకు బానిసవుతున్నారు.

గంజాయి గుప్పు....

డ్రగ్ మాఫియాపై ప్రభుత్వాలు, పోలీస్‌శాఖ ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా చైతన్యం కలిగిస్తున్నప్పటికీ మారుమూల ప్రాంతాల్లో గంజాయి భూతం యువతను పట్టిపీడిస్తోంది. విద్యార్థుల జీవితాలను మత్తులో ముంచేస్తోంది. గంజాయి, బిజినెస్ మాఫియాకు కాసులు పండిస్తుంటే, బానిసైన యువత భవిష్యత్తును చిత్తుచేస్తోంది. తమ అక్రమ సంపాదనకోసం మారుమూల ప్రాంతాల్లో ఉన్న పాఠశాల, కళాశాలల విద్యార్థులకు గంజాయిని అలవాటుచేసి కోట్ల రూపాయలను దండుకుంటున్నారు. గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు గంజాయికి అలవాటు పడటంతో లేత వయసులోనే వారి జీవితాలు చిక్కి శల్యమైపోతున్నాయి.

ఇలా బానిసలు అవుతారు....

ప్రస్తుత సమాజంలో చెడు వ్యసనాలను ప్రోత్సహించే వారి సంఖ్య పెరిగిపోతోంది. మొదటగా సాఫ్ట్‌డ్రింక్‌తో ప్రారంభమైన మత్తు, చివరకు మద్యపానీయాలు, గంజాయి, డ్రగ్స్ వరకు ఎగబాకుతున్నాయి. కుటుంబంలో పరిస్థితులు సక్రమంగా లేకపోవటం, తల్లిదండ్రుల మధ్య సఖ్యత లోపించి పిల్లల ముందే పోట్లాడుకోవటం, భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగస్తులయ్యా పిల్లలతో గడిపే సమయంలేక వారి బాగోగుల్ని వాళ్ల ఇష్టానికి వదిలేయటం, చెడు స్నేహాలు, ప్రేమ వైఫల్యాలు.. డ్రగ్స్‌కు బానిసలవటానికి కారణాలుగా ఉండవచ్చు.

నీట్ పేపర్ లీకేజీకి సంబదించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

* సుప్రీమ్ కోర్ట్ జడ్జి తక్షణమే న్యాయ విచారణ జరిపించి నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి
* ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి రాహుల్ డిమాండ్

పర్వతగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి): జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి 720 మార్కులకు గాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి ర్యాంకు రావడంతో పాటు అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఉండటం గమనర్హం. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రాహుల్ మాట్లాడుతూ గత సంవత్సరం ఇద్దరికి అంతకుముందు నలుగురికి మాత్రమే 720 మార్కులు ఆల్ ఇండియా ర్యాంక్ రాగా ఈ సంవత్సరం 67 మందికి మొదటి ర్యాంకు రావడం పై దేశ వ్యాప్తంగా విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నుంచి ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయవిచరణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించలి అన్నారు. వెంటనే నీట్ 2024 పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని సక్రమంగా ఏ పరీక్షలు కూడా నిర్వహించలేదని ఎన్టిఏ ను(NTA)రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్,మహేష్,వెంకటేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ మాసు రాజయ్య జన్మదిన వేడుకలు

చిట్యాల(ప్రజాజ్యోతి) జూన్ 15, చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి జయశంకర్ భూపాలపల్లి జిల్లలోనే ఉత్తమ గ్రామ పంచాయతీ గా అవార్డు తీసుకోని మృతి చెందిన చిట్యాల గ్రామ దివంగత సర్పంచ్, మాజీ విలేకరి క్రీ శే డాక్టర్ మాసు రాజయ్య జన్మదిన వేడుకలను చిట్యాల మండల కేంద్రం లో ఘనముగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాసు రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వహుకులు మాసు రమేష్ మాట్లాడుతూ చిట్యాల మండలం లో 25 సంవత్సరాల పాటు విలేకరిగా పనిచేసి అనంతరం చిట్యాల గ్రామ సర్పంచ్ గా గెలుపొంది అనతి కాలంలోనే చిట్యాల గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి మా నుండి దూరం అయిన కూడా వారు చేసిన సేవలు ఎల్లపుడు చిట్యాల గ్రామ ప్రజల మదిలో ఎల్లపుడు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. శనివారం జన్మదిన ము సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు బెడ్లు పండ్లు పంపిణి చేయడం జరిగింది అన్నారు. మాసు రాజయ్య ఆశయాలను తాను కోరుకున్న చిట్యాల గ్రామ అభివృద్ధి ని నెరవేర్చుటకు మేం ఎల్లపుడు కృషి చేస్తాం అని రమేష్ పేర్కొన్నారు.గతం లో మండల సమస్యల పైన ఎల్లపుడు పోరాడి మృతి చెందిన మాజీ విలేకరులు క్రీ శే కొత్తూరి రాంరెడ్డి, మాసు రాజయ్య ల జ్ఞాపికర్థం మండల కేంద్రం లో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని ఈ సందర్భంగా చిట్యాల ప్రెస్ క్లబ్ మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజన్న కుమారుడు రాకేష్, డాక్టర్ లు పృద్వి సార్,వివేక్ సార్ ,స్టాఫ్ నర్సులు, రాజన్న అభిమానులు పుల్ల సతీష్ కుమార్,గురుకుంట్ల కిరణ్, రాజేందర్, కోడెల. మహేష్, గుండా దినేష్, టేకు సతీష్, మాటూరి లవన్, కట్కూరి సునీల్, గుర్రపు రాజేందర్,అక్బర్ ఆసుపత్రి సిబ్బంది రాజేందర్, జెట్టి రాజన్న, బుచ్చన్న, అల్లకొండ సారయ్య, కుమార్, శశి కుమార్ త దితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం...

* రాంచంద్రపురం గ్రామంలో 4 లక్షలతో బోరు పనులు ప్రారంభించిన ఎంపిపి కళావతి-నరహరి

సంగెం జూన్15(ప్రజాజ్యోతి): ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎంపిపి కందగట్ల కళావతి నరహరి అన్నారు.శనివారం రోజున మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో బోర్ పైప్ లైన్ పనులను ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,ఎంపీటీసీ రజిత రాజు తో కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి మాట్లాడుతూ రామచంద్రపురం గ్రామంలో మంచినీటి పనుల కొరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎస్ డి ఎఫ్ నిధులు 4 లక్షలు మంజూరీ చేయించినారని అట్టి నిధులతో గ్రామంలో బోర్ వేసి పైప్ లైన్ పనులనుచేయించడం జరుగుతుంది అని అన్నారు.ఎమ్మెల్యే మండలంలోని అన్ని గ్రామాలలో మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చొల్లేటి మాధవరెడ్డి,జనగాం రమేష్,అంజన్ రావు, దిలీప్ రావు,ఈక బుచ్చం ,బాబు మాజీ ఎంపీటీసీ,రాజేశ్వర్ రావు రాజయ్య, బుచ్చయ్య,కిరణ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల చర్యలను విఫలం చేసిన పోలీసులు

వెంకటాపురం జూన్ 15 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం దండకారణ్యంలో మందుపాతరలు అమరుస్తుండగా ఒక డిప్యూటీ దళ కమాండర్,ఇద్దరు దళ సభ్యులు,ముగ్గురు మిలిషియా సభ్యులను అరెస్టు చేసిన పోలీసులు.ములుగు జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం వారి అరెస్టును చూపుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ శబరిస్ మాట్లాడుతూ..గురువారం మధ్యాహ్న సమయంలో తెలంగాణ-ఛత్తీస్గడ్ సరిహద్దులో గల వెంకటాపురం మండలం తడపల అటవీ ప్రాంతంలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి చెందిన వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ,దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన సిపిఐ మావోయిస్టులు,మిలిషియా సభ్యులు కలిసి కర్రెగుటలపై వారి గెరిల్లా బేస్ ఏర్పాటు చేయడంలో భాగంగా ప్రజలను,పోలీసులు అటవీ ప్రాతంలోకి రాకుండా వారిని చంపాలనే ఉద్దేశ్యంతో కాలిబాటల వెంబడి మందుపాతరలు అమరుస్తున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ చేస్తుండగా తడపల గ్రామానికి వెళ్లే కాలిబాట దారిలో మందుపాతరలను అమరుస్తుండగా కొంతమంది నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు, మిలిషియా సభ్యులు పోలీసులను చూసి అక్కడి నుంచి పారిపోతుండగా పోలీసులు ఇద్దరు మహిళలు, నలుగురు మగ వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి ఒక డిబిబిఎల్ తుపాకి,నాలుగు కిట్ బ్యాగులు,రెండు వాకి టాకీలు,ప్రేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఇందులో వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ డిప్యూటీ దళ కమాండర్ రీతా తో పాటు ఇద్దరు దళ సభ్యులు,ముగ్గురు మిలిషియా సభ్యులు ఉన్నారు. వారు మందుపాతరలను అమర్చడానికి చేసిన ప్రయత్నాన్ని పోలీసులు విజయవంతంగా అడ్డుకున్నారు.

*** పట్టుబడిన వారి వివరములు:**

1)కారం.భద్రి అలియాస్ రీతా తండ్రి విజ్జాలు,వాజేడు-వెంకటాపురం ఏరియా కమిటీ దళ డిప్యూటీ కమాండర్.30 కేసుల్లో నిందితురాలు.2)సోడి.కోసి ఆలియాస్ మోతే తండ్రి అడమాలు.పామేడు ఏరియా కమిటీ సభ్యురాలు ఆరు కెసుల్లో నిందితురాలు. 3)సోడి.విజయ్ అలియాస్ ఇడుమ తండ్రి జోగ 1వ బెటాలియన్ సభ్యుడు.నాలుగు కేసుల్లో నిందితుడు.4)కుడం.దస్రు,తండ్రి గంగ మిలిషియా సభ్యుడు ఆరు కేసుల్లో నిందితుడు.5)సోడి. ఉర్ర,తండ్రి గంగయ్య మిలిషియా సభ్యుడు ఆరు కేసుల్లో నిందితుడు.6)మడకం. భీమ,తండ్రి కోస,మిలిషియా సభ్యుడు.ఆరు కేసుల్లో నిందితుడు.

*** పోలీసులు స్వాధీన పరుచుకున్న సామగ్రి వివరాలు**

వెపన్,కొరిడెక్స్ వైర్,డేటోనేటర్స్,జెనెటిక్ స్టిక్స్,బ్యాటరీస్, ప్రెజర్ కుక్కర్స్,టిఫిన్ బాక్స్,ఎలక్ట్రిక్ వైర్స్,తదితర సామాగ్రిని స్వాధీనపరుచుకున్నారు.వీరు పలు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలలో పాల్గొన్నారు అని తెలిపారు. ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేయుచున్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవాలని వారికీ ప్రభుత్వం తరపున పునరావాసం కల్పిస్తామని తెలియజేస్తున్నామని అన్నారు.అంతేకాక నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ కి ప్రజలు ఎవరు సహకరించ వద్దని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ బండారి.కుమార్,ఎస్సైలు ఆర్.అశోక్,కే.తిరుపతిరావు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మరిపెడ,జూన్15 (ప్రజా జ్యోతి): విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ, ప్రజలు, జంతువుల ప్రాణాలు రక్షించేందుకు అప్ర మత్తంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రమాదాల నివారణ కోసమే అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ మహబూబాబాద్ టెక్నీకల్ డి ఈ సునీత అన్నారు. శనివారంవిద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రమాద నివారణ వారో త్స వాల్లో భాగంగా మరిపెడ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందికి అలాగే గాలివారిగూడెం గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. తగిన సూచనలు సూచించారు.దగ్గరలో కాని, మీ ఇంట్లోగాని, పొలాల వద్ద గాని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను మరియు తీగలను ముట్టుకోవద్దన్నారు.ముఖ్యంగా బట్టలు ఆరేసే దండెంలకు విద్యుత్ వైర్లు తాకకుండా చూసుకోండి, విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లకు ఎలాంటి అతుకులు లేకుండా చూసుకోండి, ఒక వేళ అలాంటి అతుకులున్న వైర్లను వెంటనే అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ తో సరి చేయించాలన్నారు. ఆరుబయట ఉన్న విద్యుత్ స్తంభాలను తాకావద్దని, పశువులను స్తంబాలకు కట్ట కూడదని,వర్షంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ల దగ్గరికి వెళ్లవడవద్దని, మీ యొక్క స్టార్టర్ డబ్బాలను నీటిలో తడవకుండా పైకి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ ఎడిఈ లోక్ నాద్ రెడ్డి,ఏఈ పావని ,సబ్ ఇంజనీర్ మహమూద్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్, లైన్ ఇన్స్పెక్టర్, విద్యుత్ సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ విద్యాబోధన

* త్వరలో సీఎం ఆధ్వర్యంలో విద్యాకమిషన్ ఏర్పాటు
* పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూరు, జూన్15(ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కార్పోరేట్ స్థాయిలో విద్యాబోధన జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు మండలంలోని హరిపిరాల హైస్కూల్లో ప్రొఫేసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వనిరెడ్డి పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యారంగం సమూల మార్పుకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. అందలో భాగంగా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే విద్యాశాఖ కమిషన్ ఏర్పాటు చేసి విద్యారంగంకు పెద్దపీఠ వేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఫ్రీ యూనిఫామ్స్, బుక్స్ పంపిణీ చేస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. దాతలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతాకొని కృషి చేయాలన్నారు. అనంతరం పదోవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అదే విధంగా తొర్రూరు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో పెద్దవంగర మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, పి ఎస్ సి ఎస్ చైర్మన్ హరి ప్రసాదరావు, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మండల అధ్యక్షుడు సంతోష్, సోమ రాజశేఖర్, ఎంపీడీవో శీలార్ సాహెబ్, ఎంఈఓ రాములు, నోడల్ ఆఫీసర్ బుచ్చయ్య, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు, అనురాధ, ఏ ఏ పీ సి చైర్మన్ మల్లీశ్వరి ,పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర చారి, మధుకర్, చంద్రప్రకాష్, రాజేశ్వర్, సంపత్ కుమార్, శంకర్, మహేందర్, రవీందర్, పార్టీ మండల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామవస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా జలంధర్ రెడ్డి

శాయంపేట జూన్ 15 ప్రజా జ్యోతి: మండలంలోని పత్తిపాక గ్రామంలో శనివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన రెడ్డి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిట్టిరెడ్డి జలంధర్ రెడ్డి ని కార్యవర్గ సభ్యులుగా వైద్యుల వెంకటరాజు రెడ్డి, బండ హంస రెడ్డి, పింగిలి సాంబ రెడ్డి , చిట్టి రెడ్డి విజయ్ రెడ్డి,పోరెడ్డి రాజిరెడ్డి, ముసుకుల నరేష్ రెడ్డి,ముఖ్య సలహాదారులుగా చిట్టి రెడ్డి రాజిరెడ్డి(మాజీ సర్పంచ్)చిట్టిరెడ్డి జంగారెడ్డి, గంటా శ్యాంసుందర్ రెడ్డి చల్లా సమ్మిరెడ్డి, చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి ,చల్లరాజిరెడ్డి, రూపిరెడ్డి రాజిరెడ్డి పెద్దిరెడ్డి ఆదిరెడ్డి ని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీస్ విధులకు ఆటంకం, వ్యక్తి పై కేసు నమోదు

శాయంపేట జూన్ 15 ప్రజాజ్యోతి : మండలంలోని సూర్యనాయక్ తండా గ్రామంలో శనివారం పరకాల ఎక్సైజ్ ప్రొబేషనల్ ఇన్స్పెక్టర్ మరియు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహిస్తుండగా జర్పుల జ్యోతి వారి ఇంటి వద్ద గుడుంబా తయారు చేస్తుంది అనే సమాచారంతో వేల్లగా, ఆ ఇంటి వద్ద ఉన్న ఒక మగ వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తే, సిబ్బంది సాయంతో అతని పట్టుకొని విచారించగా, అతడు వాళ్ళ ఇంట్లో గుడుంబా తయారీకి నిల్వ ఉంచిన షుగర్ పానకం ఉన్నదని చెప్పాడు, దీంతో ఎక్సైజ్ పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని వెళ్లే ప్రయత్నంలో జరుపుల జ్యోతి ఆమె అక్కడికి వచ్చి ఎక్సైజ్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి,అక్కడ విధులు నిర్వహిస్తున్న వరుణ్ రెడ్డి అనే ఎక్సైజ్ కానిస్టేబుల్ ను యూనిఫాం చొక్కా పట్టుకొని లాగి ఆమె కొడుకును అదుపులోకి తీసుకోకుండా పోలీసు వారి విధులకు ఆటంకం కలిగించింది. ఇట్టి విషయంలో పరకాల ఎక్సైజ్ అండ్ ప్రొబషనరి ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు జరుపల జ్యోతిపై కేసు నమోదు చేశామని ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగపురి కిరణ్ కుమార్..

జనగామ జూన్ 15 (ప్రజా జ్యోతి): జనగామ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాకు అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహకారం అందిస్తూ మా ప్రజల యొక్క అభిమానాలు కనుగొన్న నాయకుడు అని ఇంకా మా జిల్లాకు ఇంకా సేవచేసే విధంగా వారు బావుండాలని ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి, ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

కల్తీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నాంపల్లి,జూన్,15(ప్రజాజ్యోతి): కల్తీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ సీపీఎం నాంపల్లి మండలం కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విత్తన ఉత్పత్తి రాష్ట్రంగా పేరొందిన తెలంగాణలో ఏటా నాణ్యతలేని విత్తనాలు ఎరువుల వల్ల వేల ఎకరాల్లో పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని, వ్యవస్థీకృతంగా బలపడిన కల్తీ వ్యాపారం సాగుతుందన్నారు. గత సంవత్సరం కేసులు పెట్టీన క్వింటాళ్ల కొద్దీ కల్తీ విత్తనాలు పట్టుకున్న కేసులు పెట్టిన ఒక్క లైసెన్స్ కూడా రద్దు చేయకుండా పీడీ ఆక్టివ్ వినియోగించ లేదు. రైతులు నష్టపోతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ పట్టించుకోలేదు ఇప్పటికైనా ఈ సంవత్సరమైనా కల్తీ విత్తనాలు ఎరువులు లేకుండా నాణ్యమైన విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని ఎమ్మార్పీ రేట్లకే కొనుగోలు చేయాలని అదనపు డబ్బులు వసూలు చేస్తున్న షాపులను రద్దు చేయాలని వ్యవసాయ ఉన్నత అధికారులు ఫెర్టిలైజర్ షాపులను తనిఖీలు చేయాలని కోకొల్లలుగా వచ్చే ఫెర్టిలైజర్ షాపులను లైసెన్సులను చూడాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల పరిహారాల గణాంకాలు సేకరించి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలనీ,రాష్ట్ర అవసరాల మేరకు పంటలను ఉత్పత్తి చేయడానికి శాస్త్రీయ వ్యవసాయ ప్రణాళికను రూపొందించాలని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతు గిట్టుబాటు చట్టం చేయాలని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, కే ముఖేష్, వెంకటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి 22 వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు.

నియోజక వర్గంలో కొత్త రోడ్లు,పాత రోడ్లకు మరమ్మతులకు నిధులు మంజూరు.

రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమిటి రెడ్డి వెంకట్ రెడ్డి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యానందించాలని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమిటి రెడ్డి వెంకట రెడ్డి అన్నారు.శనివారం నూతనకల్ జెడ్పి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఆచార్య జయ శంకర్ సర్ బడిబాట కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని,ప్రతి పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యానందించ నున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ బలోపేతానికి రూ.22 వేల కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు.పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6 వేల పాఠశాలలు మూసివేయడం జరిగిందని అన్నారు.దశల వారిగా రూ.600 కోట్లతో అన్ని పాఠశాలను మోడల్ స్కూల్స్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.రాష్ట్రంలో అభయ హస్తం లో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికీ అందిస్తామని అలాగే రూ.2 లక్షల రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చెల్లిస్తామని స్పష్టం చేశారు.పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కార్పోరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించి పిల్లలకు బంగారు భవిష్యత్ కల్పించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లను నియోజక వర్గాల వారీగా పేదలైన అర్హులకు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజక వర్గంలో పాత రోడ్లకు రూ.75 కోట్లతో

మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రెండు సంవత్సరాల్లో కొత్త రోడ్ల నిర్మాణం చెప్పట్ట నున్నట్లు మంత్రి తెలిపారు.అదేవిదంగా ఈ ప్రాంతానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లిఫ్టులు చేపట్టి వ్యవసాయ రంగానికి సాగునీరు అందించి ఈ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు.నూతనకల్ పాఠశాలకు 10 కంప్యూటర్లు అదేవిదంగా మరుగుదొడ్లు నిర్మాణానికి రూ.10 లక్షలు అందించనున్నట్లు తెలిపారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అలాగే విద్యకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,విద్యార్థులకు ఇష్టతతో చదివేవిదంగా నాణ్యమైన విద్యానందించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 536 అమ్మ ఆదర్శ పాఠశాలలో 336 గుర్తించిన పనులను పూర్తి చేయడం జరిగిందని అలాగే మిగిలిన పాఠశాలలో పనులు పురోగతిలో ఉన్నాయని అలాగే ప్రభుత్వ లక్ష్య దిశగా పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించామని అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఈ సందర్భంగా అందచేశారు.ముందుగా విద్యార్థులు చేసిన నృత్యాలను ఎం.పి.,జిల్లా కలెక్టర్ తో కలసి తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక,పి.డి. మధుసూదన రాజు,డి.ఈ. ఓ అశోక్,డి.పి.ఓ సురేష్ కుమార్,ఆర్ అండ్ బి ఈ ఈ భాస్కర్ రావు,డి డబ్ల్యు ఓ వెంకట రమణ,ఎంపీపీ కళావతి,జడ్పీటీసీ కె.దామోదర్ రెడ్డి,తహసీల్దార్,ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కోదాడ టౌన్ జూన్ 15 (ప్రజాజ్యోతి) మున్సిపల్ అవుట్ సోర్సింగ్హౌకార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు శనివారం మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల, కమిషనర్ రమాదేవిలనుహౌకలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పురపాలక సంఘం లో గత చాలా సంవత్సరాలుగా చాలీ, చాలని వేతనాలతో పనిచేస్తున్నామనిహౌపెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలుహౌపెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వంహౌకనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.

కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్,కమిషనర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లోహౌఅధ్యక్షులు కొమ్ము. నాగేశ్వరరావు,కార్యదర్శి కుడుముల. గోపి,యలమర్తి. వెంకటేశ్వర్లు,నాగమణి,ధనమ్మ,బ్రహ్మం, మంగమ్మ,నాగరాజు, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు

మిర్యాలగూడ,జూన్ 15,(ప్రజా జ్యోతి): నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.శివాని ఎస్. కె.అలీనా లు ఎంపికైనట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్.విజయకుమారి తెలిపారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే 8వ తరగతి విద్యార్థులకు మాత్రమే ఈ పరీక్ష రాసే అవకాశం ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరము 12,000 రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వము చెల్లిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం కూడా తమ పాఠశాల విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ తో పాటు అనేక పోటీ పరీక్షలకు కూడా ఎంపిక అవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులకు పాఠశాల ఉపాధ్యాయులు

అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజితమ్మ,పార్వతి,నాగలత, ప్రమీల,సుకన్య,తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులను త్వరగా పూర్తి చేయాలి.

మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్

భువనగిరి,జూన్ 15 (ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీలో రైల్వే గేట్ వద్ద జరిగే మోరి,నాలా పనులను మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు రైల్వే అధికారులతో కలిసి పర్య వేక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్,మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి కాలనీ ప్రజలు నాలా మరియు,ఇతర సమస్యలు ఉన్నాయని తెలపడం తోవెంటనే స్పందించి 24 లక్షలు మంజూరు చేసారని అన్నారు. ఇట్టి పనులను త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించినట్టు తెలిపారు. అలాగే మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ మాట్లాడుతూ ఇట్టి

కాలువ అర్బన్ కాలనీలోని మూడు వార్డులకు, సంబదించిన ప్రధాన కాలువ, కావడం తో ఎన్నో ఏళ్ళ నుండి సమస్య అలాగె ఉండడం తో ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయా మని అందుకు వెంటనే పనులు ప్రారంభించి కాలనీ వాళ్ళ అతి పెద్ద సమస్య తీర్చడం తో ఎమ్మెల్యే కు కాలనీ వార్డు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,రాజు,బాలు గౌస్ అభినేయ,సందీప్,నర్సి రెడ్డి మున్సిపల్,ఏ ఈ,కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

నాన్నే ఆదర్శం నాన్నే మార్గదర్శి నాన్న దారే నాకు రహదారి

-ఓర్పుకి మారుపేరు, నీతికి నిదర్శనం భవిష్యత్తు మార్గదర్శకులు, మన ప్రగతికి సోపానం నాన్న

-తనకంటే ఉన్నతంగా ఉండాలని యోచించేవాడే నాన్న

మునగాల,జూన్ 15(ప్రజా జ్యోతి):- తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు... అమ్మ నవమాసాలు మోసి బిడ్డకు ప్రాణం పోస్తే.... ఆ బిడ్డ భవిష్యత్తు భారాన్ని భుజాలకెత్తుకునేది.. నాన్న. చిన్న పాదాలతో తన గుండెలపై తంతే పొంగిపోతాడు. ముద్దు ముద్దుగా మాట్లాడితే మురిసిపోతాడు. కేరింతలు కొడుతూ తప్పటడుగులు వేస్తుంటే తానే ప్రపంచాన్ని జయించానని అనుకుంటాడు. నీ సంతోషం చూసి తాను చిన్న పిల్లాడయిపోతాడు. అనుక్షణం నీ గురించి ఆలోచిస్తూ నీకై పరితపించే వ్యక్తి నాన్న.. అనునిత్యం నిన్ను కళ్ళల్లో పెట్టుకుని కాపు కాసే వ్యక్తి నాన్న. కష్టాలను అనుభవిస్తూ, సవాల్లను అధిగమిస్తూ అనుక్షణం బిడ్డల ఎదుగుదలే తన విజయం గా భావించి మురిసిపోతూ ఉంటాడు. నాన్నంటే ధైర్యం, నాన్నంటే సంతోషం, నాన్నంటే ఒక నమ్మకం, నాన్న అంటే సమాజంలో మనల్ని ముందుకు నడిపించే నేస్తం... ఆయనే మన సమస్తం. బిడ్డల భవిష్యత్తు కోసం పరితపించే నాన్నలకు ఇవాళ ఫాదర్స్ డే శుభాకాంక్షలు. కడుపున మోసి జన్మనివ్వకపోయినా పుట్టిన క్షణం నుంచి నీ బంగారు భవిష్యత్తు గురించి ఆలోచిస్తాడు. ఆకాశంలో నక్షత్రాలను చూపించి కథలు చెప్తాడు. భయం దరి చేరకుండా తన గుండెలపై నిదరపుచ్చుతాడు. ఏది కోరిన చిటికలో తెచ్చిస్తాడు. కుటుంబం కోసం ప్రపంచంతో పోరాడుతాడు. కళల్ని త్యాగం చేసి పిల్లల శ్రేయస్సు కోసం బతుకుతాడు... నాన్నే కదా..! కుటుంబానికి ధైర్యం, భరోసా.. తన త్యాగాల మీద పిల్లల కలల సౌదాలను నిర్మిస్తాడు. ఈనాడు ప్రతిఫలం ఆశించని నిస్వార్థ జీవి. అప్పటివరకు అమ్మతోనే ఉన్నా సాయంత్రం నాన్న ఇంటికి వచ్చాడంటే పిల్లలు ఇక వదలరు. అది.... నాన్న ప్రేమంటే..? ఆయనకు ఎంత పని వచ్చి ఉన్నా పిల్లలు ముద్దు ముద్దు మాటలు చెబుతుంటే పొద్దుగూకే దాకా పడిన కష్టాన్ని ఇట్టే మర్చిపోతాడు. ఎలాంటి ఒత్తిళ్లు పిల్లలపై పడనీయడు. మనసులో ఎన్ని సంఘర్షణలు

ఉన్నా బయటకు కనబడనీయకుండా చిరునవ్వులు చిందిస్తాడు నాన్న. నాన్న సముద్రం లాంటి వ్యక్తి... లోలోన ఎన్ని కల్లోలాలు తెలరేగినా సరే.... నిర్మలంగా ఉంటాడే తప్ప తన కుటుంబాన్ని కల్లోలబరితం కానివ్వరు. తనంటే అందరికీ భయం కావచ్చు తన గంభీర స్వభావంతో నిన్ను నిరంతరం వాదిస్తాడు కావొచ్చు.... కానీ తన ప్రవర్తన చాటున నిన్నో ప్రయోజకున్ని చేయాలన్న ఆరాటం నాన్నది. మనకి ప్రపంచాన్ని పరిచయం చేయడమే కాదు... ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించాలని కాంక్షిస్తాడు. నాన్నే మన రియల్ హీరో. స్కూల్లో ఎవరైనా ఏదైనా అంటే మా డాడీ ఎవరో తెలుసా... అని నీ బెదిరింపు వెనక ఉన్న ధైర్యం, నీ నమ్మకం నాన్న. నీలోని తప్పులను ఎత్తిచూపే ధైర్యం నాన్నకు మాత్రమే ఉంది. నాన్న చెప్పాడంటే ఆ ఆలోచనని మానుకోక తప్పదు. ఆయన అనుభవాలే పూల బాటలు. నీ గురించి నిస్వార్థంగా ఆలోచించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది నాన్నే... తన కష్టం తన ఫలితం తాను అనుభవించకుండా నీకోసం త్యాగం చేసి నువ్వు ఆనందంగా ఉంటే మురిసిపోతాడు.

నువ్వు పుట్టిన క్షణం నుంచి నువ్వే ఆయన జీవితం. నీ ఎదుగుదల నీ విజయం నీ బాధ ఆయనవని భావిస్తూ... నేనున్నానని ధైర్యం చెబుతూ ముందుకు నడిపిస్తాడు. తప్పటడుగులే కాదు తప్పుడు మార్గంలో నడిస్తే దండించి సన్మార్గంలో నడిపిస్తాడు.నాన్న శ్రమజీవి.. కుటుంబం కోసం అలుపెరుగని ప్రయాణం,బాధ్యతల బరువులు మోస్తూ ఎన్నో త్యాగాలు తన ఇష్టాలు కూడా మర్చిపోయి. తన వారి కోసం ఆలోచిస్తూ బతికే నిస్వార్థ వ్యక్తి నాన్న. అయినా ఎందుకో నాన్నకి ఈ సమాజంలో అంత గుర్తింపు లేదనిపిస్తుంది. వెలకట్టలేని నాన్న ప్రేమకు, త్యాగానికి.... హాట్సాఫ్.. మన రియల్ హీరో నాన్నలకు ఫాదర్స్ డే సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.

:-ఓ సీనియర్ జర్నలిస్ట్.

తుంగతుర్తి వారాంతపు సంత వేలం రూ.7,74000 లక్షలు

కాంట్రాక్టర్ల మధ్య హెూరా హెూరిగా పోటీ సంతను కైవసం చేసుకున్న అనంతుల వెంకన్న

తుంగతుర్తి జూన్ 15 (ప్రజాజ్యోతి) తుంగతుర్తి మండల కేంద్రంలోని పశువులు మరియు కూరగాయల సంత బహిరంగ వేలం రికార్డు స్థాయి పలికింది. శనివారం గ్రామ పంచాయతీ ఆవరణంలో

ప్రత్యేక అధికారి చామల రమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి భీమా రెడ్డి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను బహిరంగ వేలం నిర్వహించగా అనంతుల వెంకన్న రూ.7,74000 లక్షలకు వేలం పాడి సంత ను కైవసం చేసుకున్నాడు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం అదనంగా రూ.1,25,000 లక్షలు పోవడం పట్టణ ప్రజలను ఆశ్చర్యపరిచింది. జూన్ 15, 2024 నుండి జూన్ 15 2025 వరకు సంత అగ్రిమెంట్ కొనసాగుతుందని కార్యదర్శి భీమా రెడ్డి తెలిపారు.

అతిధి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

తుంగతుర్తి జూన్ 15 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రం బోధించే అతిధి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భౌతికశాస్త్రం పాఠశాల స్థాయిలో బోధించే అధ్యాపకులకు నెలకు 18 వేల రూపాయలు, కళాశాలలో భౌతిక శాస్త్రం బోధించే అధ్యాపకులకు 23 వేల రూపాయలు వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల గలవారు కాంట్రాక్ట్ నెంబర్ 9866559719 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

నాంపల్లి,జూన్,15(ప్రజాజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పుస్తకాల పైన పాత ముఖ్యమంత్రి, పాత విద్యాశాఖ మంత్రి పేర్లు ఉన్నాయని అన్నారు. పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందని అన్నారు. వచ్చేది కాదన్నారు. పాఠశాలలలో మరుగుదొడ్లు కడిగేందుకు స్కావెంజర్లు లేక దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సర్వ శిక్ష అభియాన్ నిధులు పూర్తిగా వాడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

పాఠశాల విద్యార్థులకు నోట్స్ ల పంపిణీ

కోదాడ టౌన్ జూన్ 15 (ప్రజాజ్యోతి) వాసవి యూత్ క్లబ్, కోదాడ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టినట్టు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత

చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర తెలిపారు స్థానిక టీచర్స్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ ను పెన్నులు పెన్సిళ్లను అందజేశారు అనంతరం ప్రధాన రహదారిపై గల వీధి వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు వాసవి యూత్ క్లబ్ ద్వారా అవసరమైన వారికి సహాయ కార్యక్రమాలను అందజేయడమే తమ లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బెలీదే భరత్ కుమార్ నాగరాజు ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఇంద్రియాలలో బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు

భూదాన్ పోచంపల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి) మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బండి దయాకర్ గౌడ్ 5వ వర్ధంతి సందర్భముగా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో మాజి సర్పంచ్ బండి కృష్ణ జడ్పీహెచ్ఎస్ 2023-24 పదవ తరగతిలో పథమ ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెమోంట్స్ తో పాటు సగదు బహుమతి ప్రధానం చేశారు. అలాగే పాఠశాల విద్యార్థి విద్యార్థులకు మధ్యన భోజనం చేయుటకు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు గురునాథం ఉపాధ్యయులు , గ్రామ పెద్దలు ఎర్ర వెంకటేష్ , పెద్దిరెడ్డి యాదగిరి , బండి రవి ,గడ్డం చంద్రశేఖర్ , బీమాగోని రాజారాం , గడ్డం శెట్టి , బండి గోవర్ధన్ , రెవల్లీ అశోక్ , కుమ్మరి బుచ్చిబాబు , తోట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బోధన్ వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మేఘా హెల్త్ చెకప్ క్యాంప్

బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 15 :- బోధన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మేఘా హెల్త్ చెకప్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ డాన్ టు డాన్స్ సూర్యోదయ ఆస్తమాన కార్యక్రమం బోధన్ వాసవి,వనిత క్లబ్ ల ఆద్వర్యంలో నిర్వహించినట్లు సంస్థ అధినేతలు తెలిపారు.హెల్త్ క్యాంప్ లో సుమారు 5 వేల రూపాయలు విలువ చేసే హెల్త్ చెకప్ ను ఉచితంగా నిర్వహించామని వాసవి క్లబ్ అద్యక్షులు డాక్టర్ మకరంద జాంకర్ తెలిపారు.అనంతరం శ్రీ నగరేశ్వర,శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయాల్లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కొత్త రవీందర్,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మహజన్ రాణి,103 జిల్లా గవర్నర్ గాదె సుదర్శన్ గుప్తా,రీజినల్ ఛైర్ పర్సన్ బెంజుగం సతీష్,జోన్ చైర్మన్ బొంపల్లి రాజు,వాసవి క్లబ్ బోధన్ కార్యదర్శి డాక్టర్ సూర్య రావు, కోశాధికారి డాక్టర్ సురేష్ వనిత క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శాంతిశ్రీ,అంజలి జాంకార్,శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ ప్రధాన కార్యదర్శి కంటాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ మారిన పాలకవర్గ బోర్డులో పేరు మారని వైనం!

- పాలక వర్గ పట్టికలో మాజీ అధ్యక్షుని పేరే!
- పట్టించుకోని అధికారులు
- ఇకనైనా స్పందించి పట్టికలో పేరు మార్చేనా?



నాగిరెడ్డిపేట్ జూన్15 (ప్రజా జ్యోతి) నాగిరెడ్డిపేట్ మండల ప్రజా పరిషత్ కు సంబందించిన వైస్ ఎంపీపీ ఎన్నిక మే 29 న జరిగాయి. గత ఎంపీపీ దివిటి రాజధాస్ పై పెట్టిన అవిశ్వాసా తీర్మానంలో నూతన వైస్ ఎంపీపీగా పోచారం గ్రామ ఎంపీటీసీ సభ్యులు వినీత ఎన్నికయ్యారు.మే 31 నాడు ఇంచార్జి ఎంపీపీగా వినీత భాధ్యతలు స్వీకరించారు. కానీ పాలక వర్గ పట్టికలో మాజీ అధ్యక్షుని పేరే ప్రదర్శించడం పై పలు విమర్శలు వస్తున్నాయి.మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది బోర్డుపై పేర్లను మార్పులు చేర్పులు చేయకపోవడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు అధికారులే ఇంత నిర్లక్ష్యం అని స్థానికులు ఒకరిలో ఒకరు చర్చించుకుంటున్నారు. అలాగే ఇటీవలే జహీరాబాద్ నియోజ కవర్గానికి ఎంపీగా సురేష్ షేట్కార్ గెలుపొందడంతో బోర్డులో మాత్రం మాజీ ఎంపీ బీబీ పాటిల్ పేరే ప్రదర్శించడం పై కూడా విమర్శలు వేల్లువెత్తున్నాయి.

కాల్గీనగర్ ధోబిఘాట్ కాలనీ, పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

- గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 15. కామారెడ్డి పట్టణంలోని శనివారం కాల్గీనగర్ ధోబిఘాట్ కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు, కాలనీ వాసులతో చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ కాల్గీనగర్ ధోబిఘాట్ లో ముఖ్య సమస్యలు, రోడ్ డ్రైనేజ్ నీటి సమస్య వీధి దీపాలు, సమస్యలు కాలనీవాసులు చైర్పర్సన్ కి చూపించడం జరిగింది.వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు తొందరలో ఈ ఒక్క సమస్యను పరిష్కరించాలని చైర్ పర్సన్ తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలోని, 9వవార్డ్ కౌన్సిలర్, సుగుణ, మున్సిపల్ అధికారులు, కాల్గీనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా దోమకొండ గడికోటలో సామూహిక అక్షరాభ్యాసం

కామారెడ్డి జిల్లా దోమకొండ , 15 జూన్ (ప్రజా జ్యోతి) 2024 - 25 విద్యాసంవత్సరానికి గాను దోమకొండ గడికోట ఆవరణలో శనివారం కోట ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహధేవుని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. కోట ఆవరణలోని విలేజ్ క్రాఫ్ట్ నందు శ్రీ సరస్వతి దేవి చిత్రపటం ఉంచి వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు ట్రస్టు ప్రతినిధులు, గ్రామ పెద్దల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన 200 మంది చిన్నారులకు జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, అపోలో సిఎస్ హెడ్ సుధా జి జారీయాలు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ప్రతి యేటా మాదిరి 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను ఎస్ఎస్ సి వార్షిక పరీక్ష ఫలితాలలొ 10 జీపీఏ సాధించిన మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ బాలుర , బాలికల, పలుగడ్డ , అభ్యుదయ పాఠశాలలకు చెందిన ఏడుగురు విద్యార్థులకు కలిపి ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రొషిష్మా, కోట ట్రస్ట్ సీనియర్ ప్రతినిధి జాలాది బాబ్జి, గణేష్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి సూపర్ వైజర్లు, అంగన్ వాడి టీచర్లు, కోట ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ జూన్ 14. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి కామారెడ్డి ఆధ్వర్యంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని శాంతి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో పట్టణానికి చెందిన అన్ని మతాలకు చెందిన మతపెద్దలు, మున్సిపాలిటీ అధికారులు, పోలీస్ సిబ్బంది, ఎస్సై లు పాల్గొన్నారు..పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా మున్సిపాలిటీ నుంచి సానిటేషన్ సక్రమంగా జరిగే విధంగా చూడడం జరుగుతుందని చెప్పడం జరిగింది..ఏ వ్యక్తి కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని, ఏదైనా సమాచారాన్ని ఉంటే తప్పనిసరిగా పోలీసు వారికి తెలియజేసి, తదుపరి విచారణ కొరకై అప్పగించవలసి ఉంటుందని, లేనియెడల చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకునబడతాయని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు

సీజనల్ వ్యాధుల పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రుద్రూర్, జూన్ 15 (ప్రజా జ్యోతి) : మలేరియా మాస ఉత్సవాలలో భాగంగా శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయం, గంగాపుత్ర సంఘంలో మలేరియా, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై మలేరియా నోడల్ ఆఫీసర్ రాజేందర్ అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రవి, సుమతి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు గౌరీ, శిరీష, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రధానోపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

రుద్రూర్, జూన్ 15 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయుడు మనోజ్ కుమార్ ను శనివారం గ్రామానికి చెందిన అత్కూరి మహేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు మంత్రి నర్సయ్య, అత్కూరి పాపయ్య, దస్తగిరి,పాల్గొన్నారు

సీఎంను కలిసిన ఆర్ఎంపీ, పీఎంపీ జిల్లా నాయకులు

సీఎంను సన్మానిస్తున్న దృశ్యం

బోధన్,ప్రజాజ్యోతి,జూన్:- 15:- నిజామాబాద్ జిల్లా ఆర్ఎంపీ,పీఎంపీ జిల్లా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.అనంతరం వారిపై జరుగుతున్న దాడులను సీఎం తో విన్నవించుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు జిల్లా,డివిజన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు కట్ట అశోక్,బోధన్ డివిజన్ అద్యక్షులు రాజగోపాల చారి,రుద్రూర్ మండల అద్యక్షులు శంకర్,ఉపాధ్యక్షులు విద్యాసాగర్,ఆర్ఎంపీ, పీఎంపి లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

సన్మాణిస్తున్న దృశ్యం

బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 15 :- బోధన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్దుర్కిలో పని చేసి గత మే నెలలో పదవి విరమణ పొందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చెల్లా శ్రీనివాస్ రెడ్డికి,బదిలిపై వెళ్లిన ఉపాధ్యాయురాలు సుజాత కు పాఠశాల ఉపాధ్యాయులు,కల్దుర్కి గ్రామ పెద్దలందరూ కలసి శనివారం ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బోధన్ మండల విద్యా శాఖ అధికారి నాగనాథ్,మండల నోడల్ అధికారి నాగయ్య, వివిధ ఉపాధ్యాయ సంగ నాయకులు,గ్రామ పెద్దలు చెల్లా శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులుగా చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నాయకులు అంబెల్లిశంకర్, ధనరాజ్, నెమ్లి సంజీవ్ కుమార్, సాయిలు, శ్రీనివాస్, అబ్బయ్య, సంజీవ్, విశ్రాంత ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి గారు, గ్రామ పెద్దలు శరత్, లక్షి రాజన్న, ప్రకాష్ పటేల్, గంగాధర్, అశోక్ మండల సి ఆర్పిలు విజయ్, బాబు, అరవింద్‌లు పాల్గొన్నారు.

బేస్ బాల్ ఇండియా పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు

సిరికొండ, జూన్ 15 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ ఈ నెల 19 నుంచి 23 వరకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరిగే జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్ బాల్ ఇండియా-2024 కప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య తెలిపారు.గత ఏప్రిల్ మాసంలో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానం హైదరాబాదులో జరిగిన హైదరాబాద్ రీజినల్ ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్ బాల్ (ఎం. యల్. బి) అండర్ 12 ఛాంపియన్ పోటీలలో సత్యశోధక్ పాఠశాల జట్టు విజేతగా నిలిచి, ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోవడంతో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. జాతీయ స్థాయి కి ఎంపికైన పాఠశాల జట్టు విద్యార్థులను శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..... గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి పోటీలకు పాఠశాల జట్టు ఎంపికకావడం అభినందనీయమని,మంచి ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలుచుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు గంగారెడ్డి, పి. ఈ. టీ లు అనిల్ మరియు సంతోష్ లు పాల్గొన్నారు.

రోడ్లపై వెళ్తున్న కేజ్ వీల్లకు పట్టీలు అమర్చాలి

బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 15 :- రైతులు మండలంలోని గ్రామాల్లో బిటి రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్ కేజ్ వీళ్ళకు పట్టీలు అమర్చాలని పంచాయతీ రాజ్ ఏ ఈ సాయిలు రైతులకు సూచించారు.శనివారం బోధన్ మండలంలోని చిన్న మావంది గ్రామంలో రోడ్లపై వెళ్తున్న ట్రాక్టర్ లను నిలిపివేసి కేజ్ వీళ్ళకు పట్టీలు అమర్చి నడిపించాలని సూచించారు. పట్టీలు అమర్చడం వల్ల బిటి రోడ్లు దెబ్బ తినకుండా ఉంటాయని అన్నారు.

ఇసుకకు వేలంపాట నిర్వాణ

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 15 : ఇటీవల అక్రమంగా ఇసుక డంపింగ్ చేసిన నిల్వలను సీజ్ చేసిన వాటికి వేలంపాట నిర్వహించినట్లు తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. శనివారం రెంజల్ మండలం తహసిల్దార్ కార్యాలయంలో సీజ్ చేసిన 50 ట్రాక్టర్ల ఇసుకకు వేలంపాట నిర్వహించగా ఐదుగురు వ్యాపారస్తులు పాల్గొనగా అందులో ఒకరు 61500 రూపాయలకు కందకుర్తికి చెందిన ఇర్షన్ పటేల్ వేలంపాటలో దక్కించుకున్నట్లు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి తరలిస్తే క్రిమినల్ కేసులు

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 15 : గోవులను వాహనాల్లో పరిణితికి మించి తరలించినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై ఈ సాయన్న సూచించారు. శనివారం రెంజల్ మండలంలోని సాతాపూర్ లోని పశువుల సంతలో ఎస్సై తనికి చేపట్టారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవుల విక్రయాలు జరిగే వాటిలో ఆవులను విక్రయించినట్లయితే ఇరువురిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గోవులను వాహనాల్లో తరలించేటప్పుడు పరిమితికి మించి తీసుకువెళ్లినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు.

కామారెడ్డి రక్తదాతలు దేశానికే ఆదర్శం

- ఉత్తమ రక్తదాతలకు అవార్డులను అందజేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియా రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 15 ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్కే డిగ్రీ పీజీ కళాశాల వారి సహకారంతో అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూ ప్రియారెడ్డి మాట్లాడుతూ 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి 17 సంవత్సరాలుగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం, తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది, అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలు నిజమైన సమాజసేవకులని వారి సేవలు వెలకట్టలేనివవి అన్నారు. 2306 యూనిట్ల రక్తాన్ని సంవత్సర కాలంలో సేకరించి ఇండియా బుక్ రికార్డును నమోదు కావడం కామారెడ్డి జిల్లాకే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, జమీల్, డాక్టర్ పుట్ల అనిల్, ఎర్రము చంద్రశేఖర్, వెంకటరమణ, శ్రీకాంత్ రెడ్డి, మోతే రాజిరెడ్డి, అంజల్ రెడ్డి, కౌన్సిలర్ సుగుణమ్మ, రక్తదాతలు పాల్గొనడం జరిగింది.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

* కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు
* జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

మెదక్ ప్రజాజ్యోతి : కేంద్ర మంత్రి వర్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి రథసారథి గంగాపురం కిషన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మెదక్ జిల్లా కేంద్రం లోని హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ ధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో పాటు జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, మెదక్ అసెంబ్లీ ఐటి సెల్ కన్వీనర్ వెంకట్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ నాయిని ప్రసాద్ . రామాయం పేట్ టౌన్ ప్రెసిడెంట్ భానుచందర్, పాపన్నపేట మండల ప్రెసిడెంట్ బి కొండ రాములు, చిన్న శంకరంపేట మండల ప్రెసిడెంట్ రాజు,మెదక్ టౌన్ ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతియుతంగా బక్రీద్ పండగను జరుపుకోవాలి....

* పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్....

పెద్ద శంకరంపేట్ ప్రజాజ్యోతి: శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగను జరుపు కోవాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ సూచించారు.ఈ నేపథ్యంలో శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో హిందూ, ముస్లిం సోదరులతో సమావేశం నిర్వహించారు. పండుగ రోజు గోవధ నిషేధించబడిందని, హైకోర్టు ఆదేశాలను తప్పక పాటించాలని సూచించారు. గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు చట్టాన్ని అతిక్రమించిన, అనుసరించకపోయినా వారిపై చట్టపరమైన చర్యలు విధిస్తామని ఎస్సై తెలిపారు. కనుక పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్, సుభాష్ గౌడ్, వసీం,అలీమ్,అహమద్, బాను గౌడ్, గంగారెడ్డి, రాజేందర్ గౌడ్ ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకే బడిబాట

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రజాజ్యోతి: 15 జూన్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకే బడిబాట కార్యక్రమం చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. శనివారం మెదక్,మక్త భూపతిపూర్ గ్రామాలలో బడిబాట , మిషన్ భగీరథ ఇంటింటా సర్వే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ఒక సామాజిక అవసరమని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి నాగరికతలకు పోటీ ప్రపంచంలో మనుగడ సాధించడానికి విద్య యొక్క ప్రాముఖ్యత చాలా అవసరమని చెప్పారు. అంతకుముందు కలెక్టర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో బడిబాట మిషన్ భగీరథ ఇంటింటా సర్వే కార్యక్రమాలను లను పరిశీలించారు. మక్త భూపతిపూర్ గ్రామంలో మిషన్ భగీరథ సర్వే పనులను కలెక్టర్ పర్యవేక్షించారు.సర్వేకు సంబంధించిన ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ఒక సామాజిక అవసరమని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి నాగరికతలకు పోటీ ప్రపంచంలో మనుగడ సాధించడానికి విద్య యొక్క ప్రాముఖ్యత చాలా అవసరమని చెప్పారు. అంతకుముందు కలెక్టర్బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరా భ్యాసం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివరాలను లబ్ధిదారుల నుంచి సేకరించాలని సర్వే టీం లకు సూచించారు.జిల్లావ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో 1,60,918 ఇండ్లకు గాను 99,206 ఇండ్లలో ఇప్పటికే 61.68% సర్వే పూర్తయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ నిలకంఠం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోవుల అక్రమ రవాణాను మరియు గోవాదను అరికట్టాలి

కొడిపల్లి ప్రజా జ్యోతి జూన్15: గోవుల అక్రమ రవాణాను మరియు గోవధను అరికట్టాలని బిజెవైయం ఆధ్వర్యంలో శనివారం కొడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజేందర్ యువ మోర్చా మండల అధ్యక్షులు హరీష్ గౌడ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా హిందువుల ఆరాధ్య దైవమైనగోవును వదించే అవకాశం ఉంది కాబట్టి పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని ఖాజీపేట రాజేందర్, హరీష్ గౌడ్ లు బిజెవైయం ఆధ్వర్యంలో కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, దళిత మోర్చా అసెంబ్లీ కన్వినర్ రాజు, తునికి బూత్ అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ అయిన జహీరాబాద్ ఈఎస్ఐ డిస్పెన్సరీ

* ఫలించిన సీఐటీయూ ఆందోళనలు
* స్పందించిన అధికారులకు సీఐటీయూ ధన్యవాదాలు
* డిస్పెన్సరీని సందర్శించిన సీఐటీయూ నాయకులు

జహీరాబాద్, జూన్ 15(ప్రజా జ్యోతి న్యూస్) 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ స్వంత భవనంతో నిర్మించాలని సీఐటీయూ డిమాండ్. రెండు నెలలకు పైగా బంద్ ఉన్న ఈఎస్ఐ జహీరాబాద్ డిస్పెన్సరీని శనివారం ఓపెన్ చేయడం జరిగింది. దీని పట్ల సిఐటియు హర్షం వ్యక్తం చేస్తుందని, గత రెండు నెలలకు పైగా కార్మికులకు అనేక ఇబ్బందులకు గురి కావడంతో డిస్పెన్సరీని ఓపెన్ చేయాలని సిఐటియు దశలవారీగా ఆందోళన చేయడం, కార్మికుల విజ్ఞప్తికి అధికారులు స్పందించి ఓపెన్ చేయడం పట్ల అధికారులకు సిఐటియు ధన్యవాదాలు తెలుపుతుందని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిస్పెన్సరీ ఓపెన్ అయిన సందర్భంగా సిఐటియు నాయకులు డిస్పెన్సరీని సందర్శించిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం నుండి సుమారుగా 20 నుంచి 23 లక్షల రూపాయల ప్రతినెల ఈఎస్ఐ కి వెళుతున్నాయని, అయినా కనీసం నెలకు 12,000 రూపాయలు అద్దె భవనానికి చెల్లించకపోవడం సరైన పద్ధతి కాదని, ఇందుకు ప్రత్యామ్నాయంగా తక్షణమే ప్రభుత్వం సొంత భవనం నిర్మించి 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి భవిష్యత్తులో కూడా దశల వారికి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా ట్రాక్టర్స్, మహీంద్రా&మహీంద్రా, సిఐఇ తదితర పరిశ్రమల సీఐటీయూ నాయకులు గణేష్, నరేష్, సందీప్ రెడ్డి, ఇస్మాయిల్, శ్రీధర్, మహేష్, తదితరులు ఉన్నారు.

టేక్మాల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండలం పరిధిలోని మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ (టీ యు డబ్ల్యూ జే ఐజేయు) ఆధ్వర్యంలో పాఠశాలలోని 47 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్లు శనివారం పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా కుసంగి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణి చేయడం చాలా గొప్ప నిర్ణయమని కొనియాడారు. ఇంత గొప్ప మనసుతో మల్కాపూర్ గ్రామంలోని పాఠశాలను మొదటగా ఎంచుకున్న పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహదేవ్, టి యు డబ్ల్యూజే ఐజేయు టేక్మాల్ మండల శాఖ అధ్యక్షుడు బోయిని యాదయ్య, గౌరవ అధ్యక్షుడు ఆనంద్ కుమార్, పాత్రికేయులు కొండ రమేష్, భాగయ్య, టి యు డబ్ల్యూ జె టేక్మాల్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ సభ్యులు పవన్, యాద గౌడ్ వెంకట్, శ్రీనివాస్, రాజు, అశోక్, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు అమీరుద్దీన్, దుర్గయ్య, నరేష్, మల్కాపూర్ పంచాయతి కార్యదర్శి అనిత, అమ్మ ఆదర్శ కమిటీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విశ్వకర్మలను గుర్తించాలి

* చట్టంలో మార్పులు రావాలి
* అక్రమ దొంగ బంగారం కేసుల పేరిట పోలీసులచేత స్వర్ణకారులకు వేధింపులు నిలిపివేయాలి

కొడిపల్లి, ప్రజాజ్యోతిజూన్15 : మెదక్ జిల్లా కొడిపల్లి లో స్వర్ణాకార సంఘం రాష్ట్ర నాయకులు కొండోజు నరసింహ చారి, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు పుట్టుకతో మొద లుకొని మనిషి మరణించే మరణానంతరం వరకు మనం నిత్యం ఉపయోగించే ప్రతి పరికరాలు వస్తువులు విశ్వకర్మలు తయారుచేసినవే,కానీ కొన్ని పెద్ద పెద్ద కార్పొరేట్ మార్వాడి షాపులు వచ్చి అన్ని రంగాలలో రాణిస్తూ మా కులవృత్తులు దెబ్బ తినే విధంగా ప్రతి ఒక్క వస్తువు షాపులలో అమ్మకాలు చేస్తూ మా పొట్ట కొడుతున్నారు, మా పైన ఒక వైపు మార్వాడీల దాడి, మరోవైపు అక్రమ దొంగ బంగారం కేసుల పేరిట పోలీసుల వేధింపులు, కర్రపని చేసుకుని జీవనాధారం సాగించే వడ్రంగి వారికి అటవీ శాఖ అధికారుల చేత కలిగే ఇబ్బందులపై మాట్లాడుతూ ఇట్టి సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ నెల 18 మంగళవారం రోజున హైదరాబాద్లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నరసింహ చారి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు, ఇట్టి రిలే నిరాహార దీక్షకి ప్రతి ఒక్క విశ్వకర్మ సోదరుడు హాజరై విజయవంతం చేయాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కొడిపల్లి మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు బ్రహ్మచారి, రాందాస్ చారి, శ్రీనివాస్ చారి, నాగరాజు చారి, శ్రీనివాస్ చారి, విజయ్ చారి,గోవర్ధన్ చారి,మనుమయ సంఘం అధ్యక్షులు వడ్ల రాములు చారి, దశరథం చారి, శ్యాములు చారి, తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో ముగియని ఎన్నికల కోడ్..??

రాయపోల్ జూన్ 15 (ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా జూన్ 4 తోనే ఎన్నికల కోడ్ ముగిసిందని కేంద్ర ఎన్నికల కమిషన్ స్వయంగా ప్రకటించినప్పటికీ రాయపోల్ మండల కేంద్రంలో మాత్రం ఎన్నికల కోడ్ ముగిసిన విగ్రహాలకు, శిలాఫలకాలకు ముసుగు తొలగించకుండా చోద్యం చూస్తున్న అధికారులు. నిద్రమత్తులో ఉన్నారా ? లేక ఎన్నికల కోడ్ ముగిసిపోలేదని భ్రమలో ఉన్నారా ? అనే ఆశ్చర్యంలో ప్రజలు ఉన్నారు. మరో విచిత్రం ఏంటంటే భారతదేశంలో రాజకీయ నాయకులు, వివిధ పార్టీ నాయకులు, ప్రభుత్వ శిలాఫలకాలు,రాజకీయ పార్టీల జెండాలు, జండా గద్దెలు వీటన్నింటికీ ఎన్నికల కోడ్ గ్రామాల్లోకి రాగానే తెల్ల రంగు వేయడం లేదా ముసుగు వేయడం చేస్తారు. ఎందుకంటే వాటి ద్వారా వివిధ రాజకీయ పార్టీల గుర్తులు రాజకీయ పార్టీలకు ప్రచారం చేసే విధంగా కనిపిస్తాయని ఉద్దేశంతో అలా ముసుగు వేస్తుంటారు. కానీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కానీ జెండాలు కానీ గద్దెలకు కానీ ముసుగు వేయడం, కలర్ వేయడం ఎన్నికల కోడ్ పరిధిలోకి రాదు. అలా చేసిన దాఖలాలు కూడా లేవు. రాయపోల్ మండల కేంద్రంలో మాత్రం గత రాష్ట్ర శాసన సభ ఎన్నికలు, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అంబేద్కర్ విగ్రహం శిలాఫలకానికి ముసుగు వేయడం అలాగే అంబేద్కర్ జయంతికి సుందరంగా ముస్తాబు చేయడానికి యువజన సంఘాలు కట్టిన నీలిరంగు తోరణాలు కూడా ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తాయని అధికారులు తొలగించడం విడ్డూరంగా ఉంది. ఎక్కడ కూడా నేటి వరకు అంబేద్కర్ జయంతి సందర్భంగా ముస్తాబు చేసిన తోరణాలు కానీ జెండాలు కానీ తొలగించలేదు. అంబేద్కర్ విగ్రహానికి కానీ శిలాఫలకానికి కానీ ముసుగు వేయలేదు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానేయుడిని ఏ రాజకీయ పార్టీకి అనుసంధానంగా ఏ రాజకీయ పార్టీ నేతగా చూడరు. కాబట్టే అంబేద్కర్ విగ్రహానికి ఎన్నికల కోడ్ వర్తించదు. కేవలం అంబేద్కర్ విగ్రహాలు జెండాలు మాత్రమే ఎన్నికల పరిధిలోకి రావు. ఆ సంగతి మరిచి రాయపోల్ లో అధికారులు అంబేద్కర్ విగ్రహాలకు కూడా ముసుకు వేయడం వింతగా ఉంది. అంటే వేటికి ఎన్నికల కోడ్ వర్తిస్తుందో కూడా తెలియని పరిస్థితిలో అధికారులు ఉన్నారు. ఏది ఏమైనా ఎన్నికల కోడ్ ముగిసి 12 రోజులు గడిచిన విగ్రహాలు, శిలాఫలకాలకు మాత్రం ముసుగు తొలగించడం లేదని ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

రఘునందన్ రావు బిఆర్ఎస్ నాయకులపై, పార్టీపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

సిద్దిపేట టౌన్, ప్రజాజ్యోతి: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు బిజెపి గెలుపు కోసం పనిచేశారని రఘునందన్ రావు వాక్యానించడం తన మూర్ఖత్వం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓడింది బిజెపి చేతిలోనో, మోడీ చేతిలోనో కాదని శ్రీరామునితో ఓడిపోయిందని తెలిపారు.బిజెపికి ఓట్లు వేస్తే శ్రీరామునికి ఓట్లు వేసినట్లే అని చెప్పి రఘునందన్ రావు గెలిచాడు అన్నారు. దుబ్బాక ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం వల్లే అక్కడ ప్రోటోకాల్ లేకుండా పోయిందని సిద్దిపేట ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రఘు నందన్ రావుకు ఇక్కడ కూడా ప్రోటోకాల్ లేకుండా పోతుందన్నారు..ఒక కలెక్టర్ గా ప్రాజెక్టుల కోసం భూమి సేకరిస్తే అది వెంకట్రాంరెడ్డి తన సొంతానికి తీసుకున్నట్లుగా రఘునందన్ రావు ఆరోపించడం తన అవివేకమన్నారు. రఘునందన్ రావు బి ఆర్ ఎస్ నాయకులపై, పార్టీపై నిరాధార ఆరోపణలు మానుకోవాలని.లేనిపక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు కనకరాజు, మహేష్, నరసింహులు, రమేష్, మధు పలువురు పాల్గొన్నారు.

నిజమైన ఎస్సి లకే ప్రవేశాలలో చోటు కల్పించాలి

జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

మెదక్ ప్రజాజ్యోతి : అవైలెబుల్ పాఠశాలలో ప్రవేశానికి క్రైస్తవులను ఎంపిక చేయొద్దంటు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లకు శనివారం భాజపా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ వినతి పత్రము అందజేశారు. జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారికి బెస్ట్ జరుగుతున్న బెస్ట్ అవైలెబుల్ పాఠశాల ప్రవేశంలో ఎస్సీ లుగా ఉన్న నిజమైన వారికే ప్రవేశాల్లో చోటు కల్పించాలని ని వినతి పత్రంలో పేర్కొన్నారు . ఎస్సీ ల పేరుతో కొంత మంది క్రైస్తవులు కూడా ఎస్సీలకు అన్యాయం చేస్తూ ఎస్సి ల రిజర్వేషన్లను అనుభవిస్తున్నారని ఆరోపించారు.కావున అర్హులైన ఎస్సీ హిందువులకే బెస్ట్ అవైలెబుల్ పాఠశాలలో విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరారు . క్రైస్తవులైన విద్యార్థులకు ఈ పాఠశాలలో చోటు కల్పించవద్దని ఇందులో ప్రవేశం ఉండ కూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఎం ఎల్ ఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, శంకరంపేట్ మండల అధ్యక్షుడు రాజు, పాపన్నపేట మండలం అధ్యక్షుడు బికొండ రాములు, రామయంపేట పట్టణ అధ్యక్షులు భాను, మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండ వీణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, సంగీత, దుర్గాప్రసాద్, విఠలేష్, ఆకుల రాము, భాను తదితరులు ఉన్నారు.

బక్రీద్‌ను ప్రశాంత వాతావారణంలో జరుపుకోవాలి

చేర్యాల (ప్రజాజ్యోతి): బక్రీద్‌ను ప్రశాంత వాతావారణంలో నిర్వహించేందుకు పోలీసులకు అందరూ పూర్తి సహకారాన్ని అందించాలని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్ కోరారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లు, బందోబస్తుకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించడంలో భాగంగా చేర్యాల పోలీసు స్టేషన్ లో మున్సిపల్ సిబ్బంది మరియు ముస్లిం మతపెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎసిపి వాసాల సతీష్ కోరారు ఈ సమావేశంలో సీఐ ఎల్ శ్రీను, ఎస్ ఐ దామోదర్ ,మున్సిపల్ సిబ్బంది, మత పెద్దలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిన్నకోడూర్, జూన్15(ప్రజా జ్యోతి): రామునిపట్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నల్వాల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కట్కూరి మహేందర్, మిట్టపల్లి పరశురాములు,ప్రధాన కార్యదర్శిగా పోతరాజుల ప్రవీణ్, లింగంపల్లి కిషన్ , బెజ్జంకి రాజు, కోశాధికారిగా వెంకటపూరం సురేష్,సంయుక్త కార్యదర్శిగా రడం కనకయ్య, ప్రచార కార్యదర్శిగా పోతరాజుల వంశీకృష్ణ ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం సంఘం అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని చిదిమిన మానవ మృగాన్ని పోక్సో చట్టం ప్రకారం కఠినంగ శిక్షించాలి

* డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

రాయపోల్ జూన్ 15 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల్ కాట్నపల్లి క్రాస్ రొడ్ రైస్ మిల్ వద్ద గురువారం రాత్రి అభంశుభం తెలువని అర్నెళ్ళ బాలికలను అపహరించి అత్యాచారం చేసి అత్యాచేసిన మానవ మృగాన్ని పోక్సో చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని శనివారం నాడు ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ మద్యం, గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటుపడి సమాజానికి ముంపుగా పసిపిల్లల పట్ల యమకింకరుగా మారుతున్నరన్నారు.గద్దలు అకస్మాత్తుగా గాళ్ళానుంచి నెలమిదవాలి కొడిపిల్లలను తన్నుకపొయినట్టుగా కట్నపల్లి రైస్ మిల్ లో పనిచేస్తున్న వలసకూలి పిల్లలు పొత్తిళ్ళలో పడుకున్న అర్నెళ్ళ పసిపిల్లను అదే మిల్ లో పనిచేస్తున్న కిరాతకుడు గొర్రెపిళ్ళను తోడెలు ఎత్తుకపొయినట్టుగా బాలికను అపహరించి పొదళ్ళకు తిసుకెళ్ళి అత్యాచారం చేసి హత్యచేసిన దుర్మార్గుడిని పోక్సో చట్టం ప్రకారం కఠినాతి కఠినంగా శిక్షించాలన్నారు.పెద్దపల్లి జిల్లాలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం భవన నిర్మాణ కార్మికులు 6 000,రైస్ మిల్ లో 2500,ఇటుక బట్టీలో 1500 మంది వలస కార్మికులు 10 వేల మంది పనిచేస్తున్నారన్నారు.విరి పిల్లలకు చదువు ఉండదు, పౌష్టిక అహారం ఉండదు అన్ని వదులుకొని పొట్టకూటి కొసం పనిచేస్తున్న కూలీల పట్ల పక్కల పాము వలె తొటి కార్మికులె కటెస్తున్న సందర్భాలెన్నొ ఉన్నయన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2022 సంవత్సరంలో 29 ,2023 లో 20,2024 లో 01 పోక్స్ చట్టం కింద కేసులవుతున్నయంటే జిల్లా లో ఏ స్థాయిలో అఘాయిత్యాలు జరుగుతున్నాయో అర్థం చేసుకొవచ్చన్నారు. ప్రభుత్వం స్పందించి వలస కార్మికుల పిల్లలకు భరొసా కల్పించాల్సిందిగా కొరుతున్నాం.ఈ కార్యక్రమం లో సినియర్ దళిత నాయకులు మాసాన్ పల్లి మైసయ్య,క్యాసరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవగానే మొక్కలు నాకెందుకు చర్యలు

–అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలి
–ఎంపీడీవో విశ్వప్రసాద్

తాండూర్ జూన్ 15 ప్రజా జ్యోతి :– ప్రస్తుతం వర్షాలు కురువగానే మొక్కలు నాటేందుకు నర్సరీలలో అన్ని రకాల మొక్కలు సిద్ధంగా ఉంచాలని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ కోటబాస్పల్లి పంచాయతీ

కార్యదర్శి లాలప్ప ను ఆదేశించారు. శనివారం రోజు గ్రామములోని ప్రాథమికోన్నత పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులతో పాటు స్థానికంగా ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో వర్షాలు కురవగానే మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. రోడ్లకు ఇరువైపున అవసరమైన మేరకు మొక్కలు నాటడంతో పాటు రైతులకు సైతం పొలాల వద్ద మొక్కలు నాటేందుకు సరఫరా చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సౌకర్యాలతో పాటు ఏ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె శ్రీనివాస్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నర్సోత్తం రెడ్డి, ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి..

చెర్వు ముందలి తండాలో
ఆలయ నిర్మాణానికి 25వేల విరాళం..
కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి..

పరిగి, జూన్ 15 : (ప్రజా జ్యోతి)
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ

వికారాబాద్ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం చెర్వు ముందలి తండాలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా విరాళాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన నాయకులు రవిలాల్, బాల్య, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

జంతువధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి : బండారి భాస్కర్

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి
బీజేపీ శాసనసభ్యులు రాజా సింగ్ గురువారం రోజున తెలంగాణ హైకోర్టుకు జంతువధ చట్టం అమలులో ఉన్న విషయాన్ని గుర్తుకు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ సందర్భంగా హైకోర్టు పోలీస్ శాఖ వారికి గోవుల తరలింపును అడ్డుకోవాలని ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా హయత్ నగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ ఆధ్వర్యంలో హయత్ నగర్ ఓ ఆర్ ఆర్ సమీపంలో లో ఉండడం వలన హయత్ నగర్ శివారులో ప్రత్యేకమైన చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ రామ క్రిష్ణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లిమెంట్ బండారి భాస్కర్ మాట్లాడుతూ హయత్ నగర్ నగర శివారులో ఉండడం వల్ల గతం లో అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకొని పోలీస్ శాఖ వారికి అప్పగించడం జరిగిందని, కావునా బక్రీద్ సందర్భంగా ఎక్కడ కూడా గోవధ జరగకుండా చూడాలని సీఐ విజ్ఞప్తి చేయడం జరిగింది..
ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , బీజేపీ సీనియర్ నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ ,సాయి కిరణ్, అరుణ్, పిట్టల మహేష్ ,కురేష్,అభిలాష్,రాకేష్ గౌడ్, కిరణ్ మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

వైద్య సేవలలో సమర్థవంతంగా పనిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

– రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్

వికారాబాద్ ప్రతినిధి,జూన్ 15(ప్రజా జ్యోతి): వైద్య ఆరోగ్య కార్యక్రమాలలో సమర్థవంతంగా పనిచేసే వికారాబాద్ జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ సంబంధిత

శాఖ జిల్లా అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ జిల్లా లోని చెన్ గోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ హెల్త్ డైరెక్టర్ కి స్వాగతం పలికారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని వివరించారు. పిహెచ్ సి లోని ఫార్మసీ స్టోర్, ల్యాబోరెటరీ, ప్రసూతి వార్డ్ తో పాటు ఇన్ పేషెంట్ వార్డ్ లను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తో పాటు సిబ్బందికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా పరిధిలో అమలు అవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

వికారాబాద్ జిల్లా వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు లో రాష్ట్ర స్థాయిలో 5 స్థానంలో ఉన్నందుకు ప్రశంషిస్తూ... ఇంకా సమర్థవంతంగా పని చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని ఆదేశించారు. డాక్టర్ రవీంద్ర నాయక్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ హోదాలో జిల్లాలో మొదటి సారి పర్యటిస్తున్నందున డి ఎం హెచ్ ఓ డాక్టర్ పల్వన్ కుమార్ హెల్త్ డైరెక్టర్ ని శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జీవరాజ్, డాక్టర్ సాయిబాబా, డాక్టర్ రతన్ లాల్, డాక్టర్ బుచ్చి బాబు,డాక్టర్ నిరోష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బెజిలిల్, స్టాఫ్ నర్స్ స్వప్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అడిగేవారు లేరు.. అడిగినంత ఇవ్వాల్సిందే

ప్రైవేటు బడుల ఫీ "జులుం"
ఇష్టారాజ్యంగా పోకడలు..పది చదివిన వారితో విద్యాభోదన
అడ్మిషన్ నుంచి ఎంతంటే అంత చెల్లించాల్సిందే
సీబీఎస్ఈ, ఐఐటీ పే అదనం
ఎంత 'చదివించినా'.. ఇరుకు గదులు, కనిపించని క్రీడాస్థలం
చోద్యం చూస్తున్న విద్యాశాఖ
అధికారుల అవినీతే..ప్రైవేట్ పాఠశాలలకు సపోర్ట్

సంగారెడ్డి :
జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులుం పర్వం కొనసాగుతోంది. పాఠశాలలు ప్రారంభం కాగానే ఫీజుల మోతతో తల్లిదండ్రుల హైరానా పడుతున్నారు. తమను యేటా అడిగేవారు లేరు.. మేము అడిగినంత ఇవ్వాల్సిందే నంటూ వేలకు వేల ఫీజులను ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు పెంచుకుంటూ పోతున్నాయి. రకరకాల పేర్లతో పుట్టుకొస్తున్న పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అడ్మిషన్ మొదలు టై, బెల్టుల వరకు యాజమాన్యాలు నిర్ణయించిన ధర చెల్లించి అని కొనుగోలు చేయాల్సిందే. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆమోదంతోనే ఫీజులను పెంచాలి. కానీ జిల్లాలో ఎక్కడా కూడా పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నా విద్యార్థులకు ఇరుకు, చీకటి గదుల్లో విద్యాభోదన చేస్తున్నారు. యూకేజీ స్థాయి పిల్లలు కూడా తమ పాఠశాల మెట్లపై గుండా పుస్తకాల మూటలు వేసుకుని మూడంతస్తులు ఎక్కిస్తున్నారు. ప్రతి పాఠశాలలో విశాలమైన ఆట స్థలం ఉండాలి. కానీ ఎక్కడా నిబందనలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. విద్యార్థులకు చదువులు తప్ప ఆటలు ఆడించిన ధాఖలాలు లేవు. పాఠశాలల పోటీ నెలకొనడంతో తమ పాఠశాలలో పిల్లలను చేర్పించాలంటే, తమ పాఠశాలలో చేర్పించాలని గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటికి తిరిగి విద్యార్థులను జాయిన్ చేసుకుంటున్నారు. ఏటికేడు ప్రైవేట్ పాఠశాలల ఫీజులుం ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేక పోవడంతో యాజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని చెప్పుకోవచ్చు. దీనికి తోడు విద్యాశాఖాధికారుల అవినీతి, అలసత్వం వల్ల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతుంది. పాఠశాలల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో పుస్తకాలు, డ్రెస్సుల విక్రయాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రైవేట్ స్కూళ్ల దోపిడిపై అన్ని వర్గాల్లో చర్చ ప్రారంభమైంది.

పేర్లు ఆకర్షణీయం.. ఫీజులు ఆందోళనకరం..
జిల్లాలో కొత్త పాఠశాలలు ఆకర్షనీయమైన పేర్లు, సినిమాటైటిళ్ల మాదిరిగా ట్యాగ్ లైన్లతో పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో సంగారెడ్డి, పటాన్చెరు, రామచంద్రాపురం, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో వందల సంఖ్యలో పాఠశాలలు ఏర్పాటయ్యాయి. గ్లోబల్, ఓపెన్ మైండ్, బ్రిలియంట్, టాలెంట్, టెక్నో పేర్లతో ఏర్పాటవుతున్న పాఠశాలలు కేవలం సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నాయి. ఏ మాత్రం మానవతా చూపకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలను దోచుకుతింటున్నారు. జిల్లాలో సుమారు 300 పైచిలుకు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. యాజమాన్యాలే తమ ఇష్టారీతిగా ఫీజులను పెంచుతూ ఖచ్చితంగా చెల్లించాల్సిందే నంటూ తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి మరీ ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు, ఫీజులు, డ్రెస్సులు, పుస్తకాలు, బూట్లతో కలిపి తడిసిమోపడవుతుంది. సాదారణ ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ ఫీజు రూ.20 వేల నుంచి రూ. 40వేల వరకు, పేరున్న స్కూళ్లలో రూ.46వేలు, ఇంటర్నేషనల్ స్కూళ్లలో రూ.80 వేల నుంచి రూ. రెండు లక్షల వరకు అడ్మిషన్ ఫీజులు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి స్కూళ్లలో స్టాల్ ఏర్పాటు చేసి పుస్తకాలు, బూట్లు, డ్రెస్సులు అమ్మకూడదనే నిబందన ఉన్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. అక్కడే స్టాల్ ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన ధరకు నిర్ణయించి అమ్మకాలు సాగిస్తున్నారు. పుస్తకాలు, బట్టలు, టై, బెల్టులకు రూ.25 వేలు తీసుకుంటున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఫీజులకు అధనంగా పాఠశాలలో సీబీఎస్ఈ, ఐఐటీ అంటూ అధనంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. అదే విధంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం ఫీజు రూ.46 వేలు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు రూ.8500, బస్ ఫీజు రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. ఇది కేవంల 7వ తరగతి విద్యార్థులకు మాత్రమే. ఇక పై తరగతుల ఫీజులు చెప్పనక్కరలేదు.

ఇరుకు గదులు.. కనిపించని ఆట స్థలాలు..
విద్యే వ్యాపారంగా పుట్టుకొస్తున్న పాఠశాలలు
నిబందనలు మాత్రం పట్టించుకోవడం లేదు. చాలా వరకు పాఠశాలలు ఇరుకు గల్లిలోని భవంతిల్లో ఇరుకు గదుల్లో విద్యాభోదన చేస్తున్నారు. చిన్న పిల్లలను కిలోల బరువుండే పుస్తకాల బస్తాలతో రెండు, మూడు అంతస్తులు ఎక్కిస్తున్నారు. అన్ని స్కూళ్లకు ఆట స్థలాలు లేవు. చదువు.. చదువు అంటూ విద్యార్థులను ఆటలు మరిచిపోయేలా చేస్తున్నారు. స్పెషల్ క్లాస్, స్కూలు ముగిసిన తరువాత స్కూల్లోనే ట్యూషన్లు చెబుతున్నారు. ఎక్కడా విద్యార్థులు ఆటలాడిస్తున్న దాఖాలలు లేవు. చదువు చెప్పాలి, ఫీజులు వసూలు చేయాలి. ఇప్పుడు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఇదే తంతు కొనసాగుతుంది. స్కూళ్ల పేరున తోకపేర్లు టాలెంట్, టెక్నోలు తొలగించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికి వాటిని పట్టించుకోవడం లేదు. అనుమతి లేని పాఠశాలలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీనికి కొందరు విద్యాశాఖాధికారుల అండదండలు ఉన్నాయని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. విద్యార్థులకు బీఈడీ పూర్తి చేసిన వారితో పాఠాలు చెప్పించాలి. కానీ వారికి వేతనాలు ఎక్కువగా ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో పదో తరగతి వరకు చదువుకున్న వారితోనే చదువులు చెప్పిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ పాఠశాలల ఫీజులుంకు అడ్డుకట్టవేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సహజ వనరులను సంరక్షించుకోవాలని సామూహిక ప్రతిజ్ఞ

ముఖ్య అతిథిగా పాల్గొన్న గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ స్టేట్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 15 (ప్రజా జ్యోతి) :
గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ కార్యవర్గ సమావేశానికి వెన్ రెడ్డి సంధ్యారాజు సభాధ్యక్షత వహించి

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు విధిగా చేనేత బట్టలు ధరించాలని, ప్రతినిత్యం మొక్కలు నాటి సంరక్షించాలని, వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఓడిసిపట్టాలని, గ్యాస్, వాహనాల, ప్లాస్టిక్, వాడకాలని తగ్గించాలని, కుటీర పరిశ్రమలు ప్రోత్సహించాలని, స్వదేశీ, స్వాలంబన, స్వాభిమానంతో జీవించాలని, సత్యం, అహింస మార్గంలో నడుచుకుంటూ ప్రతి ఒక్కరు సహజ వనరులను సంరక్షించుకుందామని సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ స్టేట్ వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి పాల్గొని వెన్ రెడ్డి సంధ్య రాజు పుట్టినరోజును సర్వమత గురువుల ఆశీర్వచనాలతో, చేనేత శాలువాను కప్పి, గాంధీజీ జ్ఞాపకం అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ మనం ప్రతినిత్యం సహజ వనరులను పెంపొందించుకునే దిశలో జీవన విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ట్రస్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవిబి.కృష్ణారావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య, ప్రతినిధులు యానాల రాధిక, శోభారాణి, నీరజ, రాధిక, జయశ్రీ, శ్రావణి, ఝాన్సీ, రాణి, ఆర్.శ్రీగత శారద, భవాని, రేవతి, స్వప్న, సంధ్య, సువర్ణ లక్ష్మి, మంజు, మమత, పుష్ప, కీర్తన, జయ, రూప పాల్గొన్నారు.

బక్రీద్ పండుగలో ఆవులు లేగ దూడలను కోయరాదు

- పీస్ కమిటీ సమావేశంలో వికారాబాద్ పట్టణ సిఐ నాగరాజు

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 15(ప్రజాజ్యోతి): బక్రీద్ పండుగ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని వికారాబాద్ పట్టణ సిఐ నాగరాజు తెలిపారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం వికారాబాద్ మండలం లోని ముస్లిం మత పెద్దలతో వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ

సమావేశంలో సీఐ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా అందరు పోలీస్ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని, బక్రీద్ పండుగలో ఉపయోగించే జంతువులకు ఖచ్చితంగా ఫిట్ ఫర్ స్లాటరింగ్ సర్టిఫికెట్ కల్గి ఉండాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో ఆవులు, లేగ దూడలను ఉపయోగించవద్దు అని, పోలీస్ అధికారులు తెలిపిన సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని ముస్లిం మత పెద్దలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి బదిలీ

వికారాబాద్ ప్రతినిధి, జూన్15(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులను జారీ చేసింది. 2023వ సంవత్సరం, ఫిబ్రవరి రెండో తేదీన ఆయన వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఆయన

బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లాలో గాడి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టే కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యతనిచ్చారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి తనతోపాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. దీంతో క్రమేనా ప్రజా సమస్యలు తగ్గు ముఖం పట్టాయి. వచ్చిన వెంటనే అటెండెన్స్ యాప్ ను ఏర్పాటుచేసి కలెక్టరేట్ ఉద్యోగులు అందరు సక్రమంగా సకాలంలో విధులకు హాజరయ్యేల చర్యలు తీసుకున్నారు. ఓవైపు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, జిల్లాలో అమలయ్యే ప్రభుత్వ పథకాలు గ్రౌండింగ్ అయ్యేలా మరోవైపు కృషి చేశారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంత నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఏది ఏమైనా సమర్థవంతంగా విధులు నిర్వహించే నారాయణరెడ్డి జిల్లా నుండి బదిలీ కావడం బాధాకరమైన విషయం. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్థానంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈనెల 20వ తేదీ నుంచి అల్బెండజోల్ మాత్రల పంపిణీ

1–19 సంవత్సరాల పిల్లలందరికీ వేయించాలి
జిల్లాలో 4,05,207 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి :
ఈ నెల 20వ తేదీ నుంచి 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగుల కారణంగా ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 1–19 వయస్సు గల చిన్నారులు, విద్యార్థులు 4,05,207 మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్ లలో, గురుకులాలు, కీజీబీవీ వసతి గృహాలలోనూ ,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. 20వ తేదీన మిస్సయిన వారికి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. 01 నుండి 5 సంవత్సరాలు గల పిల్లలు అంగన్వాడీ పరిధిలోకి వస్తారని, వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భాద్యత గా ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికీ వేయించాలని సూచించారు. అనంతరం జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవ గోడప్రతులనుఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, డీఈఓ వెంకటేశ్వర్లు, డీఐఏఓ గోవింద్ రాజ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.శశాంక్, డీసీహెచ్ఓ డా.చక్రపాణి, ఏపీఓ బాలరాజ్, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఆవుల రవీందర్ రెడ్డి...

బాలానగర్, జూన్ 15 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను శనివారం జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కిషోర్, నాయకులు నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మానేపల్లి రాము, స్థానికులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలలో 100శాతం ఫీజు రాయితీ అందించాలి

– జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి వినతిపత్రం అందజేసిన యూనియన్ నాయకులు

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో : విద్యాసంస్థలలో 100శాతం ఫీజు రాయితీ అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత కరోనా కాలం నుండి జర్నలిస్టులకు జీత బత్యాలు లేక ఆర్థికంగా వెనుకబడి అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని తెలిపారు వచ్చిరాని లైన్ అకౌంట్లు , జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే ఈ పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య సమస్యలు మరింత భారమవుతున్నాయన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో 100 శాతం ఫీజు రాయితీ అందించాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జయందర్, చట్ల శంకర్, రాజకుమార్, సతీష్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ యోజన రైతులకు ఓ వరం

18 న వారణాసిలో ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం

జమ్మికుంట కెవికె ప్రోగ్రామ్‌కు కేంద్రమంత్రి సోమన్న

రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనండి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట, జూన్15(ప్రజా జ్యోతి): రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి యోజన ఓ వరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 18న ప్రధాని మోదీ కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం నేపథ్యంలో జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం లో వర్చువల్ గా జరిగే ప్రోగ్రాం ఏర్పాట్లను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న వారణాసిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న కిసాన్ సమ్మేళన్ ప్రోగ్రాం దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్చువల్ గా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర జల, రైల్వే సహాయక మంత్రి వి సోమన్న హాజరవుతారని తెలిపారు. జమ్మికుంటలో జరగబోయే కార్యక్రమాన్ని రైతులందరూ విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా 17వ విడుత కిసాన్ సమ్మన్ నిధి యోజన నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇన్స్టాల్మెంట్ కు సంబంధించిన ఫైల్ పైనే మూడోసారిగా ప్రధానమంత్రి మోడీ సంతకం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు...ప్రస్తుతం ఖరీఫ్ సమయం ప్రారంభం కావడంతో రైతులకు పెట్టుబడికి ఇది బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లు రావు, ప్రభాకర్, అనిల్ ప్రశాంతి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా కిషన్ మోర్చా మాడుగుల సమ్మిరెడ్డి, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, పల్లపు రవి, దొంతల రాజకుమార్, పరిపెల్లి కొండల్ రెడ్డి, కైలాసకోటి గణేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటుకల స్వరూప, భీమిలి కిషన్ రావు, మోడం రాజు, గిరవని విజేందర్, మేక సుధాకర్ రెడ్డి, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుపా రాణి, దేవులపల్లి నవీన్, బచ్చు శివకుమార్,రాపర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు పుస్తకాల మోత.. తల్లిదండ్రులకు ఫీజుల వాత..

● అన్నం ప్రవీణ్ – కాకతీయ యూనివర్సిటీలా విద్యార్థి

జమ్మికుంట, జూన్15(ప్రజా జ్యోతి): ప్రభుత్వ నిబంధనలను జీవోలను పెడచెవిన పెడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులను తల్లిదండ్రులను తీరని నష్టానికి గురి చేస్తున్నాయని జమ్మికుంట మండల విద్యాధికారి కి కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి అన్నం ప్రవీణ్ పిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యా కమిటీ సమక్షంలో ఫీజులను నిర్ణయించాలి తప్ప, లాభార్జనే ధ్యేయంగా, వారి ఇష్టారాజ్యంగా ఫీజులు నిర్ణయించారు అన్నారు.. ఈ ప్రైవేట్ విద్యా సంస్థలు., ప్రభుత్వ అనుమతి లేకుండా సీబీఎస్ఈ, ఐఐటి, మెడికల్, ఫౌండేషన్ కరికులం అంటూ ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేస్తూ వారి పాఠశాలలో చేర్చుకొని కనీస ప్రమాణాలు పాటించకుండా అర్హత లేని సిబ్బందిచే బోధిస్తూ నాణ్యతలేని విద్యను విద్యార్థులకు అందిస్తూ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.. ప్రైవేటు విద్యాసంస్థలు బుక్ స్టాల్ లతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని విద్యార్థులకు నష్టం చేసే ప్రయత్నాన్ని వెంటనే ఆపాలని తెలియజేశారు.. విద్యార్థుల ఫీజు దగ్గ నాణ్యమైన విద్య, అందించే మౌలిక సదుపాయాలు లేవని ప్రశ్నించారు.. కాలం చెల్లిన పాఠశాల వ్యాన్లను ఉపయోగిస్తూ అనుభవం లేని డ్రైవర్లను నియమించి ఆ వ్యాన్లలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు.,విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులకు అందించాల్సినటువంటి ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులు, హెచ్ఐవి, బాధిత వర్గాల విద్యార్థులకు 25% పాఠశాల కోటాలో ఉచిత విద్యను అందించాల్సి ఉన్న ఎందుకు అందించడం లేదని తక్షణమే దానిమీద వివరణ ఇవ్వాలని అడిగారు..ప్రభుత్వ జీవోలను పాటించేలా ప్రభుత్వ నిబంధనలను ఆచరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలల మీద చర్యలు తీసుకోకపోతే తదుపరి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లు అన్నం ప్రవీణ్ తెలిపారు..ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లా విద్యార్థి బిజిగిరి శ్రీకాంత్, గైకోటి రాజు, బుడిగే శ్రీకాంత్, కారింగుల రాజేందర్, పచ్చిమట్ల భాను, దిలీప్, పోతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని కప్ప తల్లి ఆట

● నెల రోజులు గడుస్తున్నా జడలేని వాన

జమ్మికుంట, జూన్15(ప్రజా జ్యోతి): వర్షకాలం మొదలై సుమారు నెలరోజులు గడుస్తున్న ఇప్పటి వరకు వాన జాడలేదు రైతులు పత్తి విత్తనాలు పెట్టి వాన రాక కోసం వెయ్యి కండ్ల తో వాణరుడు కరుణించారని తొలకరి వాన కురవాలని ఆశతో ఎదురుచూస్తున్నారు. జమ్మికుంట మండల అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడారు..ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ పెట్టిన విత్తనాలు మొలకెత్తక రైతులు నష్ట పోతున్నారని, రైతు క్షేమంగా ఉంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.. పూర్వకాలంలో పెద్దలు వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడేవారని అదే తీరున జమ్మికుంట ఫర్టిలైజర్ వీదిలో కప్పతల్లి ఆట ఘనంగా నిర్వహించారు.. ఈ కప్పతల్లి ఆటతోనైనా వర్షాలు విరివిగా కురవాలని ఆకాంక్షిస్తూ వరుణ దేవుని వేడుకున్నారు..ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు వోల్లాల మురళి, యాదగిరి, సంపత్, దొడ్డి రాజు , చిరంజీవి, శ్రీనివాస్, సురేష్, రాజు కుమార్, నరేష్ , రాజు,శ్రీకాంత్, రాజేష్ ,సంతోష్, ఐలయ్య, రాజకుమార్ ,రాజు, కుమారస్వామి , సుమంత్, సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గెలిచిన సంఘాల వైఖరితోనే గుర్తింపు ఆలస్యం

– అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి – సీఐటీయు ప్రధాన కార్యదర్శి నరసింహారావు

గోదావరిఖని , జూన్ 15 (ప్రజాజ్యోతి) సింగరేణి గుర్తింపు ఎన్నికలలో గెలిచిన కార్మిక సంఘాల వైఖరి వాళ్లే సంస్థ గుర్తింపు పత్రం ఇవ్వడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు మంద నరసింహారావు ఆరోపించారు.శనివారం అర్జీ1 జీడికే2అండ్2ఏ ,ఎస్%డ%పిసి పరేడ్,11ఇంక్లైన్ లో కార్మికులను కలిసి వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి నిర్వహించిన ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి కాంగ్రెస్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు నాలుగు సంవత్సరాల గుర్తింపు కాలపరిమితి కోరుతూ లేఖ రాయడం వల్లనే గుర్తింపు పత్రం ఆలస్యం అవుతుందని విమర్శించారు. ఒకవైపు లేబర్ కమిషనర్ రెండు సంవత్సరాల కాల పరిమితి తో ఎన్నికలు నిర్వహించారని, నాలుగు సంవత్సరాలు కావాలని ఎందుకు లేఖ రాయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఎక్కువ కాలపరిమితి గుర్తింపు ఉంటేనే యాజమాన్యానికి అనుకూలంగా ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారం తొందరగా కావాలనే ఉద్దేశంతో తాము రెండు సంవత్సరాలు పరిమితి కావాలని పట్టుబట్టడం వల్ల కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు లేబర్ కమిషనర్లు రెండు సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించారని గుర్తు చేశారు.నాలుగు సంవత్సరాలు కావాలని కోరడం అధికార దాహానికి నిదర్శమన్నారు. అందుకే సిఐటియుగా అన్ని యూనియన్లతో సంతకాల సేకరణ చేసి లేబర్ కమిషనర్లకు,యాజమాన్యానికి కూడా రెండు సంవత్సరాల కాలపరిమిత గుర్తింపు పత్రం ఇవ్వాలని ఇచ్చామన్నారు.టీబీజీకేఎస్ గెలిచినప్పటినుండి అటకెక్కిన స్ట్రక్చర్ సమావేశాలను ఏఐటీయుసీ అయినా కొనసాగిస్తుందనుకుంటే గుర్తింపు పత్రం తీసుకోకుండా గుర్తింపు సంఘం హోదాలో కొనసాగుతూ అన్ని కార్యక్రమాలకు హాజరవుతుందని ఏ దేవ చేశారు.కార్మికుల సమస్యలను అడిగితే గుర్తింపు పత్రం రాలేదని యాజమాన్యం పైకి సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని నరసింహారావు మండిపడ్డారు. సిఐటియుగా అనేక సమస్యలపై ప్రతిసారి వినతి పత్రాలు ఇస్తూ ముందుకు పోతూ యాజమాన్యంపై గెలిచిన సంఘాలపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నామని ,అందులో భాగంగానే నేడు వయసు పెంపు సర్కులర్ వచ్చిందన్నారు. దానితోనైనా విజిలెన్స్ కేసుల వల్ల ఇబ్బంది పడుతున్న వారికి ఉద్యోగ అవకాశం కలిగేలా అధికారులు చూడాలన్నారు.పరీక్షల నిర్వహణలో కూడా మార్పులు చేయాలని తాము మొదటి నుంచి పట్టుబడుతున్నామని, పరీక్ష నిర్వహణ తేదీలను నోటిఫికేషన్ ఇచ్చిన రోజే తెలుపాలని,ప్రశ్నాపత్రం కూడా అభ్యర్థులకు ఇచ్చి కీ పేపర్ విడుదల చేయడం వల్ల పరీక్షలు పారదర్శకంగా నిర్వహించినట్లు ఉంటుందని, యాజమాన్యం అలా చేయకపోవడం వల్ల పరీక్షలు నిర్వహణపై అనుమానం తలెత్తేల చేస్తున్న తీరును యాజమాన్యం మార్చుకోవాలని కోరారు. ఇప్పటికైనా రెండు సంవత్సరాల గుర్తింపు పత్రం తీసుకొని. ఐటి మాఫీ పలు క్యాడర్ స్కీముల మార్పు మారుపేరు వంటి సమస్యల పరిష్కారానికి యాజమాన్యంతో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని,లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్జీ1 బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, కారం సత్తయ్య, సానం రవి, పి శ్రీనివాసరావు, వంగళ రాములు, ఏ .శంకరన్న, పి. సమ్మయ్య, టి. శ్రీనివాస్, కుమార్, పి శ్రీనివాస్, బొంకూరు సురేష్, కొమరయ్య, జంగాపల్లి మల్లేష్, కుమార్, పాల్గొన్నారు.

శ్రీశ్రీ స్ఫూర్తితోనే సామాజిక మార్పు

– ప్రభుత్వ నిర్బంధాలను దీటుగా ఎదుర్కొన్న మహోన్నత కవి

– ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, అరుణోదయ రాష్ట్ర నాయకుడు అబేద్నేగో

గోదావరిఖని , జూన్ 15 (ప్రజాజ్యోతి) విప్లవ కవి శ్రీశ్రీ కవితల స్ఫూర్తితోనే సామాజిక మార్పు సాధ్యమని ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,అరుణోదయ రాష్ట్ర నాయకులు అబేద్నేగో అన్నారు.శనివారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో విప్లవ కవి శ్రీశ్రీ 41 వ స్మారక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కావ్యాలను రాస్తూ, కంచు కంఠంతో గళమెత్తిన శ్రీ శ్రీ వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. శ్రీ శ్రీ కవిత్వం సామాజిక మార్పుకు మార్గాన్ని సుగుమం చేసిందని, శ్రమ, సౌందర్యం గొప్పదనాన్ని కవిత్వం, పాటలతో ప్రపంచానికి తెలిపిన ప్రజా కవి శ్రీశ్రీ అని కొనియాడారు. కుదిరితే పరిగెత్తు. లేకపోతే నడువు, అది కూడా చేతకాకపోతే పాకుతూ పో, ఒకచోట అలా కదలకుండా ఉండిపోకు,ఉద్యోగం రాలేదని వ్యాపారం దెబ్బతిన్నదని స్నేహితులు మోసం చేశారని, ప్రేమించిన వారు వదిలి వెళ్లిపోయారని అలా ఉండిపోతే ఎలా? సృష్టిలో చలనం ఉన్నది ఏది ఆగి పోకూడదు.కనుక మనిషి నిరాశ నిస్పృహలతో ఆగిపోకుండా నిత్యం శ్రమించాలని శ్రీ శ్రీ బోధించారని వారు అన్నారు.కన్నీళ్లు కారిస్తే కాదు. చెమట చుక్కలు చిందిస్తేనే చరిత్ర రాయగలమని తెలుసుకో అనే విషయాన్ని గుర్తు చేశారన్నారు.ఈ పుడమి మీద అనేక రకాల జీవులు జీవిస్తున్నాయని, మనిషి జీవితానికి ఒక సార్థకత ఉందని అందుకే నేటి ప్రపంచంలో మన కర్తవ్యాలను నిర్దేశించు కోవాలని వారు సూచిస్తూ అనేక రచనలు చేశారని యాది చేశారు. మనది ఒక బతుకేనా కుక్కల వలె, నక్కల వలె–మనది ఒక బతుకేనా సందులలో పందులవలె అంటూ సమాజాన్ని అర్థం చేసుకొని ఆలోచించే సామర్థ్యం కలిగిన మనం మంచి చెడులను విశ్లేషించుకొని ముందుకు సాగాలని శ్రీశ్రీ వెన్ను తిట్టాడని వారు తెలిపారు.తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన శ్రీశ్రీ ని నాటి ప్రధాని ఇందిరా గాంధీ నిర్బంధించినప్పటికి ,కవిత్వానికి సంకెళ్లు విధించాలని ప్రయత్నించిన, ఛేదించి, శ్రామిక జన పక్షాన నిలిచిన శ్రీ శ్రీ ప్రజా కవులకు,కళాకారులకు ఆదర్శమని కొనియాడారు .అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని, అవహేళనలను అధిగమించి ప్రజా కవిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.అరుణోదయ జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న అధ్యక్షతన ఈ సభలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ.నరేష్, ఐ ఎఫ్ టీ యు నాయకులు ఎం. దుర్గయ్య,ఎం .కొమరయ్య, ఐ.సాంబయ్య, అరుణోదయ కాసర్ల మల్లేశం, జనగామ రాజన్న, బానేష్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

జాతీయ విద్యలో దివ్యజ్ఞాన, ఆధ్యాత్మిక చైతన్యానికి కృషి చేసిన మహనీయులు శ్రీ అరవిందులు

– కరీంనగర్ పారమిత విద్యాసంస్థల ఛైర్మెన్ ఈ ప్రసాదరావు ఉద్బోధ

– కరీంనగర్‌లో అరబిందో సొసైటీ స్థల సేకరణకు, భవన నిర్మాణానికి కృషి

– శ్రీ అరబిందో సొసైటీల తెలంగాణ ప్రాంతీయ సాధనా శిబిరం ప్రారంభోత్సవం

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: నూతన జాతీయ విద్యావిధానం–2020 అమలులోకి వచ్చిందని, దివ్యజ్ఞాన, ఆధ్యాత్మిక, సృజనాత్మక నైపుణ్యాలతో ఈ విద్యా విధానాన్ని రూపొందించారని, 120 సంవత్సరాల క్రితం మహర్షి, స్వాతంత్ర్య సమర యోధులు అరవిందులు ఇదే విధానాన్ని నాడు సూచించారని కరీంనగర్ పారమిత విద్యాసంస్థల అధినేత, ప్రముఖ విద్యావేత్త ఇనుగంటి ప్రసాదరావు అన్నారు. శనివారం కరీంనగర్ ఫిల్మ్ భవన్ లో రెండు రోజుల పాటు తెలంగాణా రాష్ట్ర స్థాయిలో జరుగుచున్న శ్రీ అరబిందో సొసైటీల తెలంగాణ ప్రాంతీయ సాధనా శిబిర ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శ్రీమాతా, శ్రీ మహర్షి అరవిందుల స్ఫూర్తితో గత 29 సంవత్సరాల క్రితం తాను కరీంనగర్ లో పారమిత విద్యా సంస్థలను ప్రారంభించానని, సృజనాత్మకతతో కూడిన ఆధ్యాత్మిక, సామాజిక విద్యను అందించాలన్న ప్రధాన ధ్యేయంతో ప్రారంభించినట్లుగా పేర్కొన్నారు. విజ్ఞాన, వికాసానికి విద్యావిధానం తొడ్పాటు నందించాలని, విద్యార్థికి సంపూర్ణంగా దోహదం చేసే విద్యను అందించాలన్న ధ్యేయంతో తాము పనిచేస్తున్నట్లు వివరించారు. అభ్యుదయానికి, విధ్వంసానికి తేడా వుందని, చెబుతూ, మహర్షి అరవిందుల జీవితం ఆదర్శ మైనదని, పూర్ణ యోగం, ధ్యానమార్గం విశిష్టమైనదని నొక్కి చెబుతూ, కరీంనగర్ లో శ్రీ అరవింద సొసైటీ కార్యకలాపాల విస్తరణకు తమ వంతుగా సహకరిస్తానని హామి ఇచ్చారు. శ్రీ అరవింద సొసైటీకి తమ సంస్థ సభ్యత్వం తీసుకోవడానికై 25 వేల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ యోగా ప్రాంతీయ సాధన శిబిరంలో కరీంనగర్ పట్టణంలోని అరవింద సొసైటీ సభ్యులే కాకుండా, హైదరాబాదు , హనుమకొండ, , గడ్డిపల్లి, సిద్దిపేట, గడ్కోల్ , వేల్పూర్ కేంద్రములకు చెందిన శ్రీ అరబిందో సొసైటీల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు. దాదాపు 100మందికి పైగా సభ్యులు హాజరయ్యారు. శ్రీ మాత అరవిందుల అపారమైన కృపను పొందడానికి, శ్రీ అరబిందో దర్శణం, పూర్ణ యోగం, ధ్యాన మార్గం మొదలగు విషయాల అవగాహనకు ఇట్టి శిబిరం, ఒక లక్ష్య సాధన కేంద్రంగా ఉపయోగపడుతుందని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల అరవిందో సోసైటీల రథసారథి ములుగు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మహర్షి శ్రీ అరవిందుల తెలుగు వ్యాఖ్యానంతో గ్రాఫిక్స్ పై రూపొందించిన డాక్యుమెంటరీని తొలిసారి కరీంనగర్ వేదికగా ప్రదర్శించారు. కరీంనగర్ లో గత యాభై ఏళ్ళ నుండి శ్రీ అరవిందో సోసైటీ పని చేస్తున్నదని సంస్థ కార్య దర్శి ఉప్పల రామేశం ప్రారంభ సమావేశంలో పేర్కొన్నారు. అఖండ భారత్ నిర్మాణం మహర్షి అరవిందుల ప్రధాన ధ్యే యమని, స్వాంతంత్ర్య సముపార్జనలో పోరాడారని, భారతీయ వేదాలు, ఉపనిషత్తులు చదివి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని వారు వడబోసి పలు రచనలు చేశారని, శ్రీమాత సహకారంతో ఆరవిందాశ్రమాన్ని స్థాపించి, ఆధ్యాత్మిక, జ్ఞాన , ధ్యాన యోగాల్ని ఆ సోసైటీల ద్వారా విశ్వ సమాజానికి అందించబడుతోందని శ్రీ అరవింద దివ్యజ్ఞాన ప్రధాన ఉపన్యాసకులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త వరంగల్ కు చెందిన వరిగొండ కాంతారావు అన్నారు. బ్రిటిష్ వారి బెంగాల్ విభజనను శ్రీ అరవిందులు వ్యతిరేకించారని అన్నారు. ప్రారంభోత్సవ సమావేశానికి ప్రముఖ ఇంజినీర్, కరీంనగర్ అరవింద సోసైటీ అధ్యక్షులు కోల అన్నారెడ్డి అధ్యక్షత వహించారు. నగరంలో సోసైటీ భవన నిర్మాణానికి, స్థల సేకరణకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా చెప్పారు. ఈ సమావేశంలో అరవిందో సోసైటీ బాధ్యులు ఉప్పుల రామేశం, సబ్బని లక్ష్మీనారాయణ, సావిత్రి నవల పరిశోధకులు డా.కైరిక దేవారావు, డా.కాసం నీలిమ, కోల పవిత్ర, బొజ్జ రాజు, డా. జె. ఉమామహేశ్వరి, కోల లావణ్య, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహనరెడ్డి, సాహితీ వేత్తలు డా. సంకేపల్లినాగేంద్ర శర్మ, వేములవాడ ఆర్యవైశ్య సత్ర అధ్యక్షులు భుస్సా శ్రీనివాస్, పెద్దపల్లి అరోబిందో పాఠశాల నిర్వాహకులు రమణా రావు, విహెచ్పి నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోం శాఖ కార్యాలయంను సందర్శించిన బీజేపీ అధ్యక్షులు

– ప్రజలకు రుణపడి ఉండాలని సూచించిన బండి సంజయ్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బీజేపీ పార్టీ అధ్యక్షులు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయంను సందర్శించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కు పూల బొకే ఇచ్చి,శాలువాతో సన్మానం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన తర్వాత అత్యున్నత భాధ్యతాయుతమైన శాఖ ను కేటాయించడం పై కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మండల అధ్యక్షులు సంజయ్ తో పేర్కొన్నారు. ఇలాంటి గౌరవాన్ని కల్పించిన పార్టీ జాతీయ నాయకత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా,తదితర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంజయ్ ను కలిసిన వారిలో సైదాపూర్, తిమ్మాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ పట్టణం, మానకొండూర్, చిగురుమామిడి, కమలాపూర్ మండలాల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, సుగుర్తి జగదీశ్వరాచారి, జీడీ మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, గంగిశెట్టి రాజు రాపాక ప్రవీణ్, పైడిపల్లి శ్రీనివాస్, కట్కూరి అశోక్ రెడ్డి లతో పాటుగా ఎగ్గెటి హరీష్,కోట శ్రవణ్ రెడ్డి, మల్లారెడ్డి, అక్కతి వాసు ఉన్నారు.

బెల్ట్ క్లీనింగ్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

మణుగూరు, జూన్ 15, ప్రజాజ్యోతి

సింగరేణి వ్యాప్తంగా కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని ఐఎఫ్టియు నాయకులు ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) 2024 మార్చి 31 వరకు జమ వివరాల లెక్కలు చూపాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

ఆధ్వర్యంలో సింగరేణి సివిల్ జిఎం టి సూర్యనారాయణ కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో పనిచేస్తున్న బెల్ట్ క్లీనింగ్ ప్రక్రియ నైపుణ్యతతో కూడినదని యాజమాన్యం సానుకూలంగా స్పందించి బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన 2024 మార్చి 31 వరకు సీఎం పిఎఫ్ లెక్కలను చూపాలని కోరారు. ప్రమాదవశాత్తు ఎవరైనా కాంట్రాక్ట్ కార్మికులు గాయాల పాలైతే వారికి మెరుగైన వైద్యంతో పాటు వారు కోలుకుని తిరిగి విధులకు హాజరయ్యేంతవరకు వారిని కంపెనీ ఆదుకోవాలని ప్రతి నెల 7వ తేదీ కల్లా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు యాజమాన్యమే నేరుగా చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆ వినతి పత్రంలో యాజమాన్యాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గది కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా, బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

జాబ్ మేళా కు విశేష స్పందన

కొత్తగూడెం, జూన్ 15, ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆధ్వర్యంలో శనివారం జరిగిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. అపోలో ఫార్మసీ, సాయి అంజనా మోటార్స్ కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. మొత్తం (220) మంది అభ్యర్థులు

పాల్గొనగా వారిలో (102) మంది అభ్యర్థులు సెలెక్ట్ కాగా (92) మంది అపోలో ఫార్మసీ కి , (10) మంది సాయి అంజనా మోటార్స్ కి సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామక పత్రాలు అందించారు. అభ్యర్థులు హాజరు కావడం , ఎక్కువ మంది ఉద్యోగాలు పొందడం సంతోషం గా ఉందని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి వేల్పుల విజేత తెలిపారు. ఎన్నికల కోడ్ సందర్భం గా చాలా విరామం తర్వాత జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అభ్యర్థులు చాలా మంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషం గా ఉందన్నారు. ప్రతి నెల జాబ్ మేళా ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తామని, తక్కువ టైమ్ లో జాబ్ మేళా ను ఏర్పాటు చేసినా విశేషం గా వార్తను ప్రచురించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మదీనానగర్ లో సింగరేణి ఉచిత వైద్య శిభిరం

మణుగూరు రూరల్, జూన్ 15, ప్రజాజ్యోతి

సింగరేణి సేవ సమితి, సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండలంముత్యాలమ్మ నగర్ పంచాయితీ పరిధిలోని మదీనా నగర్, ఎస్సి కాలనీ బస్తీలలో శనివారం సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.

సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా మదీనా నగర్ బస్తీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి మొత్తం 72 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించటం జరిగింది. ఈ వైద్య శిభీరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరిగిందని డిజిఎం పర్సనల్ ఎస్ రమేశ్ తెలియచేసారు. ఈ వైద్య శిబరంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులు రవి కుమార్ పేషెంట్ లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎంతగానో ప్రబలుతున్నాయి. వాటి నుంచి కాపాడుకోవడానికి గాను ప్రజలందరు ఇంటా బయట పరిశుభ్రతను పాటించాలన్నారు. ఏదైనా ఆహారం తీసుకున్న ప్రతి సారి తప్పనిసరిగా చేతులను శుభ్రపర్చుకోవాలి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటివిషజ్వరాల దోమల వల్ల సోకుతాయి కాబట్టి ఇంటి పరిసరాల్లో పూల కుండీల్లో, మురికి కాలువల్లో నీరునిలువ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. కాచి వడబోసిన నీటిని తాగాలి, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది బి రూపశ్రీ, నాగసాయి, పవన్ రాజ్ మదీనా నగర్, ఎస్సీ కాలనీ, బస్తి పెద్దలు మహమూద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు

ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరం

ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ ..

జూలూరుపాడు ,జూన్ 15, ప్రజాజ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200 రోజులు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. విద్యాశాఖ మంత్రిని కేటా ఇస్తే కొంతవరకైనా సమస్యలు తగ్గుతాయని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యా శాఖ మంత్రిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం జూలూరుపాడు మండలం వ్యాప్తంగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలలను సందర్శించారు. సర్సాపురం లో ఉన్నా పాఠశాలలో జరుగుచున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన మన బడిలో నాలుగు గదులు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న రాములు నాయక్ 2021లో పాఠశాల పనులను ప్రారంభించి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందుబాటులోకి రాని పరిస్థితి అని,స్కూల్ విద్యార్థులు అనేక అవస్థలు పడుతుంటే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించటం చాలా బాధాకరమైన విషయం అని అయన అన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలకు నిలయంగా మారిన, ప్రభుత్వ అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు అని అన్నారు.అలాగే పనులు కూడా నత్త నడకన సాగుతూ ఎప్పుడు పూర్తవుతయో కూడా తెలియని పరిస్థతుల్లో ఉండటం బాధాకరం అని అన్నారు.అదే విధంగా అనేక విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు అయిన త్రాగు నీరు, విద్యుత్ సదుపాయం గానీ మరియు విద్యార్థులకు సరిపడా బత్రూమ్స్ కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకునే నాథుడే లేరని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థలను సందర్శించి ,సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు ఆధీనంలో ఉండే జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధుల నుంచి పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాలాజీ ,వినయ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా మెడికల్ బోర్డు నిర్వహిస్తాం

అనారోగ్య సమస్యలు ఉంటేనే అన్ ఫిట్

అన్ ఫిట్ చేయిస్తామని చెప్పే దళారులను నమ్మొద్దు

కార్మికులను మోసగించే వారిని జైలుకు పంపుతాం

సింగరేణి సి అండ్ ఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 15, ప్రజాజ్యోతి

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగస్తులు అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం చేయలేకపోతున్న కార్మికుల కోసం ప్రతినెల నిర్వహించే మెడికల్ బోర్డును అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరాం స్పష్టం చేశారు. తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి కార్మికుడిని

తప్పనిసరిగా అన్ ఫిట్ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో ఏ ఇతరుల ప్రమేయం ఉండదని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు పైరవీ కారులు, దళారులు కార్మికుల వద్దకు వెళ్లి మెడికల్ బోర్డులో ఎలాగైనా అన్ ఫిట్ చేయిస్తామని, వారసులకు ఉద్యోగాలు పెట్టిస్తామని ప్రలోభపెడుతున్నట్లు తెలుస్తోందనీ, ఇటువంటి మోసకారులను ఎవరూ నమ్మవద్దని హెచ్చరించారు. సింగరేణి మెడికల్ బోర్డును పారదర్శకంగా నిర్వహించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అక్రమార్కులు ఎవరైనా సరే ఉక్కు పాదం మోపాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. అలాగే సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి మేరకు రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), నేర దర్యాప్తు సంస్థ (సీఐడీ)లు కూడా సింగరేణి మెడికల్ బోర్డు పై ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియలో అవినీతికి ఎక్కడా ఆస్కారమే ఉండదని.. మాయ మాటలతో మోసగిస్తున్న వారు ఎదురైతే వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ అధికారులకు 9491144104 నెంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారానైనా తెలియజేయొచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంటాయన్నారు. నిజంగా అనారోగ్య సమస్యలు ఉన్న కార్మికులను మెడికల్ బోర్డు తప్పని సరిగా అన్ ఫిట్ చేస్తుందని తెలిపారు. మెడికల్ బోర్డు నిర్వహణతో పాటు సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా కొత్త ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ ప్రారంభించిందనీ, ఈ విషయంలో కూడా ఎవరైనా మోసకారులు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మభ్యపెడుతున్నట్లయితే వారిపై సింగరేణి విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అత్యంత పారదర్శకంగా సింగరేణిలో ఉద్యోగ నియామక ప్రక్రియ ఉంటుందని, ఎటువంటి రికమండేషన్ లకు, ప్రలోభాలకు అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులను వంచించే వారిపై కఠిన వైఖరి అవలంబించడం జరుగుతుందని, ఏసీబీ, సీఐడీ విచారణ ద్వారా జైలుకు పంపడం జరుగుతుందన్నారు. గతంలో ఈ విధంగా చేసిన కొందరి పై విచారణ జరుగుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

కారేపల్లి లో ఘనంగా భట్టి పుట్టినరోజు వేడుకలు.

కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భట్టి పుట్టినరోజు వేడుకలు.

కారేపల్లి, జూన్15,ప్రజాజ్యోతి:

సాధారణ రైతు స్థాయి నుంచి ఉప ముఖ్యమంత్రిగా ఎదిగిన భట్టి విక్రమార్క జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడియాల సుధాకర్ లు అన్నారు. భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా శనివారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో మండల కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అధికంగా రైతుల సమస్యపై మాట్లాడిన బట్టి విక్రమార్క, అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన హామీలను పొందుపరచి అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. నిరంతరం పార్టీ కోసం పని చేస్తే భట్టి విక్రమార్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా కిషన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కిలార అప్పారావు, ఎస్సీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మేదరి ప్రతాప్, తాజుద్దీన్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్ మనియర్, వైరా యూత్ ఉపాధ్యక్షుడు ధారావత్ వినోద్, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాష, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, నాయకులు, గమిడీ అప్పారావు, గూగులోత్ భీముడు, గుగులోత్ నాగవేణి, ఈసాల ఛాయాదేవి, ఎండి అనిఫ్, షేక్ షఫీ, మేదరి రాజా, బోడ సేట్రాం, గమిడి నరసింహారావు, సట్టు వీరభద్రం, పాటీ నర్సయ్య, గుగులోతు పద్మ, మంగ్యా నాయక్, వీరన్న, శంషుద్దీన్, చాంద్

పాషా, ఎండి యాకుబ్ అలీ, రెడ్డబోయిన జగ్గయ్య, దూడ అర్జున్ రావు, హట్కర్ రాంబాబు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు.

పాల్గొన్న తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్సై.

కారేపల్లి, జూన్15, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఎనిమిదవ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు తురక నారాయణ ఆధ్వర్యంలో శనివారం ఆలయంలో ఉదయం నుంచి అమ్మవారికి పంచామృతాలు, కుంకుమ, పసుపు, గంధం,పాలు, రసాలతో అభిషేకాలు నిర్వహించి అర్చనలు చేశారు. పూజారులు గోదావరి ఈశ్వర శాస్త్రి, నాగ సాయి శర్మ, మల్లికార్జున శర్మ లు ఆలయంలో ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, దీక్ష ధారణ, అభిషేకం, కుంకుమ పూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణం, హెూమం అనంతరం తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తురక నారాయణ సావిత్రి, తురక రాంబాబు రమణ, ఇమ్మడి తిరుపతిరావు ఎంపీటీసీ రమాదేవి, బాదావత్ హాథిరాం సోనీ దంపతులు పీఠలపై కూర్చొని హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం మహానదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో మండల తహసిల్దార్ సోనబోయిన సంపత్ కుమార్, ఎంపీడీవో జి సురేందర్, కారేపల్లి ఎస్సై నార్లపురం రాజారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులతో కలిసి కారేపల్లి ఎస్సై నార్లాపురం రాజారాం ప్రారంభించారు. ఎస్సై ఆలయ కమిటీ సభ్యులకు దీప దూప నైవేద్యాలకు అవసరమైన పూజా సామాగ్రిని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా డిప్యూటీ సీఎం బట్టి జన్మదిన వేడుకలు...

సత్తుపల్లి జూన్15 ప్రజా జ్యోతి ...ఆర్. సి.

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను అంగారంగ వైభవంగా జరిపినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావడానికి కీలక వ్యక్తి అని.. అతని పాదయాత్ర ప్రతి ఒక్కరి హృదయంలో నాటుకు పోయిందని కీలక పాత్ర వహించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య కారకుడు అని, అలాంటి వ్యక్తి మనకు ఉండటం అదృష్టం

అన్నారు. అంతేగాకుండా ప్రతిపక్షంలో ఉండి కూడా పోరాటం చేసిన ఘనుడు అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నరసింహారావు గాదే చెన్నారావు కమల్ పాషా దోమా ఆనంద్ ఉడతనేని అప్పారావు వినుకొండ కృష్ణ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి చల్లారి వెంకటేశ్వరరావు నారాయణవరపు శ్రీనివాస్ కొప్పుల నరేందర్ రెడ్డి తోట సుజలా రాణి వెల్లి జగన్మోహన్ రావు ఐదు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో భట్టి పుట్టినరోజు వేడుకలు

కారేపల్లి, జూన్15,ప్రజాజ్యోతి:

యావత్ భారతదేశం లో మైనార్టీలకు అండగా కాంగ్రెస్ నిలుస్తుందని మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్, నాయకులు ఎండి యాకుబ్ అలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను శనివారం సింగరేణి మండల కేంద్రంలోని కరేపల్లిలోని పార్టీ

కార్యాలయంలో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మైనార్టీ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. భట్టి విక్రమార్క ప్రజా నాయకుడు అని, కార్యకర్తలను నిరంతరం కాపాడుకునే వ్యక్తి అని కొని ఆడారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి భట్టి కృషి అని నిర్వచనం అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాష, సింగరేణి షాది ఖానా చైర్మన్ షేక్ షఫీ, కోఆప్షన్ సభ్యులు ఎండి అని, సికిందర్, జావిద్, శంషుద్దీ, చాంద్ పాషా, అజ్మత్, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నాయకులు

బోనకల్,జూన్ 15,ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక

విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొదటిగా మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో మల్లు భట్టి విక్రమార్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శాంతి నిలయంలోని దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.తరువాత ఖమ్మం బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని,భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ ,మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, జడ్పిటిసి మోదుగు సుధీర్ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కోఆప్షన్ షేక్ జమాలుద్దీన్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, షేక్ సాబీర్ పాషా (జానీ),పాసంగులపాటి కోటేశ్వరరావు,వట్టి కుండ రామకృష్ణ,భూక్యా సైదా నాయక్,బీపీ నాయక్,మైనేని నారాయణ,చిలక వెంకటేశ్వర్లు,మారుపల్లి ప్రేమ్ కుమార్, వట్టికుంట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుగులోతు నాగేశ్వరావును అభినందించిన గ్రామస్తులు

తల్లాడ, జూన్ 15 (ప్రజా జ్యోతి న్యూస్):

లికొనిజర్ల మండలంలోని ఉప్పల్ చెలక గ్రామంలో రామాలయ నిర్మాణానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు నాగేశ్వరరావు విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి 40 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దేవాలయం నిర్మాణానికి తనవంతుగా విరాళం అందించినట్లు తెలిపారు. విరాళం అందించిన నాగేశ్వరరావుని ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ పాఠశాలలపై కొరడా జులిపిస్తున్న విద్యాశాఖ అధికారులు

వనస్థలిపురంలో విద్యాశాఖ అనుమతి లేకుండా నడుస్తున్న లిటిల్ చెర్రీస్ స్కూల్ సీజ్ చేసిన మండల విద్యాశాఖ అధికారి.

హైదరాబాద్,జూన్15 ప్రజా జ్యోతి.

హైదరాబాద్ మహానగరంలో రోజురోజుకు అనేక అక్రమ పాఠశాలల



పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే పెద్ద పెద్ద భవనాలలో, రంగురంగుల బ్రోచర్లు తో ప్రభుత్వ గుర్తింపు ఉన్నట్టు చూపిస్తూ, తల్లిదండ్రులను మోసం చేస్తూ, అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఇదే కోవాకు చెందిన రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం వనస్థలిపురం %ఖీజ×% కాలనీలో లిటిల్ చెర్రీస్ స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ అనుమతి లేకుండానే అడ్మిషన్లు తీసుకుంటూ, తల్లిదండ్రుల నుండి లక్షల్లో ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారని తెలుసుకున్న తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ విద్యాశాఖ అధికారులకు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. టిపిటిఎఫ్ ఫిర్యాదును అందుకున్న విద్యాశాఖ అధికారులు లిటిల్ చెర్రీస్ పాఠశాలను వెంటనే మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాలు అందుకున్న మండల విద్యాశాఖ అధికారి లిటిల్ చెర్రీ స్కూల్ ను శుక్రవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గారు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించవద్దని, విద్యార్థులను పాఠశాలలో చేర్పించేటప్పుడు ఆ పాఠశాలకు గుర్తింపు ఉందా..? లేదా..? అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే విద్యార్థులలో ఆయా పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు

విద్యార్థుల జీవితంతో చెలగాటమా?

మొదటిపేజీ తరువాయి..

ఆడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు సూచించిన దానిప్రకారం ఎలాంటి చర్యలు తీసుకోడానికైనా తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. గ్రేస్ మార్కులు కేటాయించిన 1563 మంది విద్యార్థులకు మళ్లీ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్షల్లో లీకేజీలను అరికట్టేందుకు, కాపీ లేకుండా ఉండేందుకు కేంద్రం పబ్లిక్

ఎగ్జామినేషన్ ప్రివెన్షన్ ఆఫ్ అన్యాయ మీన్స్ యాక్ట్ ను ఆమోదించిందన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకుని మాట్లాడాలన్నారు. అందులో కఠినమైన నిబంధనలు ఉన్నాయన్న ఆయన.. కాంగ్రెస్ కు విద్యార్థుల భవిష్యత్ పై రాజకీయాలు చేయడం కొత్తేమీ కాదన్నారు. దేశ అభివృద్ధికి కాంగ్రెస్ సహకరించాలని కోరారు.జులై 3న నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుండగా.. నీట్ పై వచ్చిన పిటిషన్ల తదుపరి విచారణను సుప్రీం జులై 6కు వాయిదా వేసింది.

మాకేం సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి..

పట్టించుకోలేదని అన్నారు. రిపోర్టును అప్పటి ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావు కేసీఆర్‌కు అందించినా తాను సంతకం చేయకుండా ఓ మూలన పడేశారని వాపోయారు. అనంతరం జస్టిస్ ఘోష్ స్పందించారు. తాను పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనని తేల్చిచెప్పారు. విచారణకు రాకపోతే తనకు ఏం చేయాలో తెలుసన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లతో సమావేశమైన ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టులోని సబ్ క్రాంటాక్ట్ వ్యవస్థపై ఆరా తీశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీల అకౌంట్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ పరిశీలించే యోచనలో ఉన్నారు. వీటితో పాటు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి డేటా తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఆ అకౌంట్ల లెక్కలు చూస్తే అసలు విషయం బయట పడుతుందని.. ఎంత మొత్తం చేతులు మారాయనేదానిపై స్పష్టత వస్తుందన్నారు.ఇప్పటివరకు 10 నుంచి 15 సబ్ కాంట్రాక్ట్‌లు ఇచ్చారని ఘోష్ నేతృత్వంలోని కమిషన్ వాటి వివరాలు సేకరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పటికే అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించిన కమిషన్.. అవి పరిశీలించాక అవసరమైతే సీడబ్ల్యూసీ వారిని పిలుస్తామన్నారు ఘోష్. ఇక ఏఈఈ, డీఈఈలను విచారించాలా లేదా అనేదానిపై తర్వాత తెలుపుతామన్నారు. ప్రస్తుతానికి ఇంజనీర్లతో సమావేశం ముగిసిందని అఫిడవిట్లు వచ్చాకే తదుపరి విచారణ అంటూ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ స్పష్టం చేశారు.



రిజర్వేషన్ల పరిరక్షణతో పాటు పెంపుదలకు ఉద్యమించాలి

–సకల కుల గణన జరగాలి –మహిళా రిజర్వేషన్ల లో సబ్ కోట అమలు చేయాలి –పలువురు వక్తల డిమాండ్

ఖమ్మం జూన్ 15 ప్రజా జ్యోతి.

ప్రస్తుత సమకాలీన పరిస్థితుల నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు రిజర్వేషన్ల

పరిరక్షణతో పాటు రిజర్వేషన్ పెంపుదల చేయాలని కోరుతూ ఉద్యమించడంతోపాటు సకల కుల గణన కు , మహిళా రిజర్వేషన్ల లో సబ్ కోట అమలు చేయాలని పలువురు వత్తులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఐ ఎం ఏ హాలు లో " రిజర్వేషన్ల చరిత్ర ,నేపథ్యం అమలు , నేడు రిజర్వేషన్లు వేడుకుంటున్న సమస్యలు సవాళ్లు అంశా ల పై ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పలువురు పాల్గొని ప్రసంగించారు. తొలుత పూలే , సావిత్రిబాయి , రమాబాయి , ఫాతిమా షేక్ , చిట్యాల ఐలమ్మ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , టా ను నాయక్ చిత్రపటాలకు పూలమాలలు వేసి , నివాళులర్పించారు. అనంత వేదికపై రాజ్యాంగ పీఠికను చదవడంతోపాటు రాజ్యాంగం పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రముఖ సామాజిక వేత డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ మాట్లాడుతూ రిజర్వేషన్ల పరిరక్షణ పెంపుదల కన్న ముందు కుల గణన చేపట్టాలని కోరారు. తద్వారా ఎవరి జనాభా దామాషాను బట్టి రిజర్వేషన్లను అమలు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ బీసీ ,ముస్లిం మైనార్టీలు సంఘాటితంగా ముందుకొచ్చి ఉద్యమించాలని పేర్కొన్నారు. హైకోర్టు అడ్వకేట్, సోషల్ యాక్టివిస్ట్ మహమ్మద్ సాదిక్ అలీ మాట్లాడుతూ ఓటు ద్వారా ప్రభుత్వాలను మార్చిన విధంగానే ఉద్యమాలు , పోరాటాల ద్వారా మన హక్కుల పరిరక్షణ లక్ష్యం నెరవేరుతుందన్నారు. సామాజిక న్యాయ వేదిక జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ వై . ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ రిజర్వేషన్ల పూర్వ చరిత్రను ఆవలోకనం చేసుకొని , ప్రస్తుత పరిస్థితులను గమనిస్తూ రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాడియన్స్ అసిస్టెంట్ ఎడిటర్ డాక్టర్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ రోజురోజుకు రిజర్వేషన్ల ప్రాధాన్యత తగుతున్నప్పటికీ వాటి ఆవశ్యకత ఇంకా సమాజంలో ఉండటం సమాజంలోని అసమానతలకు అద్దం పడుతుందన్నారు. అసమానతలు తొలగి పోనంత కాలం రిజర్వేషన్ల అవసరం ఎంతో ఉందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ మిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో జన కుల గణన జరగాలని డిమాండ్ చేస్తూ ,రిజర్వేషన్ల పరిరక్షణ కూ పెంపుదలకు ఉద్యమించాలని సూచించారు. ప్రముఖ సామాజిక విశ్లేషకులు పోలా జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్లను 50% వరకు పెంపొదించాలని , అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు అమలుపరచాలని తెలిపారు. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలు తమ వాటా ప్రకారం రిజర్వేషల పెంపుదల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఈ సదస్సులో పాల్గొన్న వారి పోరాటాలకు, ఉద్యమాలకు తమ ఆదివాసి సంఘం మద్దతు ఉంటుందన్నారు. ఈ సదస్సులో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడ మేక పోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం రక్షణతో పాటు రిజర్వేషన్ల పరిరక్షణకు , రాజ్యాధికారం కోసం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీల పోరుబాటకు ఒక ప్రణాళిక అవసరం ఉందన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ , నంగారా భేరి గౌరవ సలహాదారులు బిపి. నాయక్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , గౌరవ అధ్యక్షురాలు షేక్.నజిమా, తెలంగాణ ఉద్యమకారులు మారోజు సోమన్న , సామాజిక ఉద్యమకారిణి మారోజు సృజన , ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ సంఘాల నాయకులు మీగడ రామారావు , జగదీష్ , జంగిపల్లి రవి , రమేష్ నాయక్, వీరన్న నాయక్, రవీందర్ నాయక్ , పు ల్లూరి నాగయ్య లు ప్రసంగించగా కార్యక్రమంలో వీరా నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా నాయకులు స్పందన , జ్యోతి , జాన్ బీ , త్రివేణి , పార్వతి , భవాని , నాగ రాజు యాదవ్ , శ్రీనివాస నాయక్ , నాగేశ్వరరావు , కల్పన , రాము , శిశు లా పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ సురక్షితమైన ప్రాంతం

– పక్క రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చింది, ఇక్కడ ఏదో జరిగిపోతదని అపోహ వద్దు

– మంత్రి పొంగులులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి) :

విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ లో సొంత ఇల్లు కొనుగోలు చేయాలని చాలా మందికి ఒక కల. మధ్యతరగతి నుంచి సంపన్నుల

వరకు అందరూ తమ తమ స్థాయిని బట్టి సొంతిళ్లు కొంటారు. ఈ నేపథ్యంలో టైమ్స్ హోమ్ హంట్ ఎక్స్‌పో ఒక మంచి వేదిక, 40 మంది ప్రముఖ బిల్డర్స్, 100కి పైగా ప్రాజెక్టులు ఇందులో పాల్గొంటున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు పూర్తయింది. ఇందులో మూడు నెలలు ఎన్నికల కోడ్ ఉందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధికి అవకాశం లభించలేదు. ఇప్పుడు పూర్తి స్థాయిలో అభివృద్ధి పై దృష్టి సారిస్తాం. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగానికి అనువైన స్థలంఅమరావతి, హైదరాబాద్ తో పోల్చితే హైదరాబాద్ స్థానం హైదరాబాద్ కె ఉందన్నారు. చంద్రబాబు నాయుడు అమరావతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్న. హైదరాబాద్ డెవలప్మెంట్ విషయంలో ఆర్ఆర్ఆర్, రిజినల్ రింగ్ రోడ్, మెట్రో డెవలప్మెంట్, మూసి డెవలప్మెంట్ పై సీఎం ఫోకస్ చేసారు. రిజిస్ట్రేషన్ విషయంలో కూడా కంపెనీలు ఇచ్చే సూచనలు పరిగణలోకి తీసుకుంటాం. రెండు రోజుల్లో ఈ అంశాలపై చర్చిస్తాం. పక్కరాష్ట్రంలో వేరే ప్రభుత్వం వచ్చిందని, మన దగ్గర ఎదో జరుగుతుందని అపోహ వద్దు బిల్డర్స్ కు న్యాయమైన అన్ని అంశాలలో అండగా ఉంటాం. పేదవాడికి మంచి చేసే పనులకు సహకరిస్తాం. రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ సేఫెస్ట్ ప్లేస్ అని కంపెనీల ప్రతినిధులు చెప్తున్నారు. పాలసీల విషయంలో ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ చంద్ర రెడ్డి, ప్రెసిడెంట్, నారెడ్కో తెలంగాణ, శేఖర్ రెడ్డి, చైర్మన్ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్, కౌన్సిల్, వి శరత్ కుమార్ తెలంగాణ మరియు ఏపీ అప్టిమల్ మీడియా సొల్యూషన్స్ హెడ్ టైమ్స్ గ్రూప్ కంపెనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కర్నాటక కాంగ్రెస్ షాక్

మొదటిపేజీ తరువాయి..

ంది. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పరిధిలోని సేల్స్ ట్యాక్స్‌ను పెంచింది. దీంతో వీటి ధరలు రూ.3 మేర పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అంటే శనివారం నుంచే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పెట్రోల్‌పై కర్ణాటక సేల్స్ ట్యాక్స్‌ను 25.92శాతం నుంచి 29.84శాతానికి పెంచారు. ఇక, డీజిల్‌పై అమ్మకం పన్నును 14.3 శాతం నుంచి 18.44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. తాజా పెంపుతో రాష్ట్రంలో

లీటర్ పెట్రోల్ ధర రూ.3, డీజిల్ ధర రూ.3.05 మేర పెరుగుతున్నట్లు కర్ణాటక పెట్రోలియం డీలర్స్ అసిసోయేషిన్ తెలిపింది. దీంతో బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ.102.86, డీజిల్ ధర రూ.88.94కు చేరింది. ఈ పెంపుతో రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.2,500-2,800 కోట్ల మేర ఆదాయం సమకూరనున్నట్లు కర్ణాటక ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. చివరిసారిగా రాష్ట్రంలో 2021 నవంబరులో అప్పటి భాజపా సర్కారు పెట్రోల్, డీజీల్ ధరలను సవరించింది. కొవిడ్ తర్వాత ప్రజలకు ఊరట కల్పించేందుకు పెట్రోల్‌పై రూ.13.30, డీజిల్‌పై రూ.19.40 మేర తగ్గించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ధరలను సవరించడం మళ్లీ ఇప్పుడే. కాగా.. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే చమురు ధరల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రభుత్వ నోటిఫికేషన్ అందుకున్న 'అఖిల కర్ణాటక ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్'.. నోటిఫికేషన్‌కు అనుగుణంగా పెట్రో రేట్లను సవరించినట్లు వెల్లడించింది.

పుస్తకాలతో వసూళ్ల దందా

- వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్లో యదేచ్ఛగా సాగుతున్న వ్యాపారం
- జీవో నెంబర్ 1కి విరుద్ధంగా పుస్తకాలు, ఇతర ఐటమ్స్ అమ్మకాలు
- స్కూల్ యాజమాన్యానికి సహకరిస్తున్న ఎంఈఓ అక్బర్
- పట్టించుకోని జిల్లా స్థాయి అధికారులు
- పుస్తకాల దందాను అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై దురుసుగా వ్యవహరించిన యాజమాన్యం

చేవెళ్ల జూన్ 15(ప్రజా జ్యోతి):

చేవెళ్లలో మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా కొనసాగుతున్న విద్యాశాఖ అధికారులు. నిమ్మకు

నీరెత్తినట్టు ఉన్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. పుస్తకాల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులపై పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నారని ధ్వజమెత్తారు.

చేవెళ్ల మండల పరిధిలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్లో బుక్స్ అమ్ముతున్నారని సమాచారంతో ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. జీవో నెంబర్ ఒకటికి విరుద్ధంగా వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్లో బుక్సు ఇతర ఐటమ్స్ అమ్ముతున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు బుక్స్ తో పాఠశాల ముందు ధర్నా నిర్వహిస్తుంటే పాఠశాల యాజమాన్యం దురుసుగా వ్యవహరించడంతో పాటు మీరు ఎవరికీ కంప్లీట్ చేసినా మేము బుక్స్ విక్రయిస్తామని కరాకండిగా యాజమాన్యం చెప్తున్నారు. అలాగే స్థానిక ఎంఈఓ అక్బర్ కు చరవాణిలో సమాచారం ఇస్తే తాను మూడు గంటలకు వస్తానని పాఠశాల యాజమాన్యం ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఈఓ మనం మాట్లాడదామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీనినిబట్టి ఎంఈఓ అక్బర్ ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతూ విద్యా వ్యాపారానికి కృషి చేస్తున్నారని చేస్తున్నారని అన్నారు.స్థానిక ఎంఈఓ అక్బర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బుక్స్ విక్రయిస్తున్న వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో చేవెళ్ల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

లోయలోపడ్డ టెంపో.. 8మంది మృత్యువాత

నైనిటాల్,జూన్15:ఉత్తరాఖండ్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రప్రయోగ్ లోని బ్రదీనాథ్ హైవే సమీపంలో అదుపుతప్పి టెంపో వాహనం లోతైన లోయలో పడింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందారు. మరి కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో టెంపోలో 17 మంది ప్రయాణిస్తున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన ఔఆఖీఈ, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. లోయలో నుంచి

ఇద్దరిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడ్డ వీరిని హాస్పిటల్ కు తరలించారు. మరోవైపు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్స్ సింగ్ ధామి స్పందించారు. ఔఆఖీఈ, పోలీసులు సహాయక చర్యలు చేస్తున్నారని ట్వీట్ చేశారు. ప్రమాదంపై విచారణ చేయాలని జిల్లా మేజిస్ట్రేట్ ను ఆదేశించారు.

18న వారణాసిలో మోడీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

రూ.20,000 కోట్లు విడుదల చేయదలన్నారు. అనంతరం 30,000 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సమన్వయంతో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కరేంద్రమోదీ జూన్ 10న మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ పీఎం కిసాన్ నిధి 17వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.20,000 కోట్లు విడుదల చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తద్వారా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈ పథకం కింద రైతుల ఆధార్ సీడెడ్ బ్యాంక్ అకౌంట్లకు నేరుగా రూ.6,000 వార్షిక మొత్తంగా జమ అవుతుంది. ఒక్కో ఇన్‌స్టాల్‌కు రూ.2,000 చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా ఈ మొత్తాన్ని జమచేస్తారు. కాగా, 17వ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.20,000 కోట్లు విడుదల చేసే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది రైతులు పాల్గొంటారని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారణాసిలో ప్రధాని 'సింగిల్ క్లిక్'తో బటన్ నొక్కిన వెంటనే 9.26 కోట్ల మంది రైతు లబ్దిదారులకు ఆ మొత్తం చేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులను చైతన్యవంతులను చేసేందుకు దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన్ కేంద్రాలు, లక్షకు పైగా ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967